RENUKA
Book Binding Works
S R T 22 Jawaharnagar
Opp Citizen Press
R T C Cross Roads
Hyderabad - 20 (A P)
Ph 7600697

Vol III

Book No. (1)

26 th July, 1982

(Monday)

4, Sravan, 1904, S E.

# THE ANDHRA PRADESH
# Legislature Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | Pages |
|---|---|---|
| 1 | Oral answers to Questions ... | 1 |
| 2. | Short Notice questions and answers ... | 40 |
| 3. | Written answers to Questions ... | 49 |
| 4. | Business of the House ... | 66 |
| 5. | Matter under Rule 329 : ... | 68 |
| | re : Misbehaviour of a Constable who was on sentry duty at Snb-Jail, Challapalli, Krishna District towards the people of the neighbouring houses. ... | 68 |
| 6. | Calling Attention Matters : ... | 68 |
| | Re : (1) Atrocites committed on the Harijans of Krishnasettipalle, Giddalur Taluq. | |
| | (2) Irregularities in the conduct of Degree examinations by the Nagarjuna University. | |
| | (3) Plight of the I. T. I. Certificate-holders who have completed their apprenticeship in securing jobs. | 78 |
| 7. | Paper laid on the Table | |

[Contd. on 3rd Cover]

*Printed by Director of printing, Government of Andhra Pradesh at Kanthi Printers, Hyderabad. 1987*

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker : | ... | |
| Deputy Speaker : | ... | Sri A. Eswara Reddy. |
| Panel of Chairmen : | ... | 1 Smt. D. Indira<br>2. Sri D.K. Samarasimha Reddy<br>3. Sri B Niranjana Rao<br>4 Sri V. Subhanadreswara Rao<br>5 Sri K. Govinda Rao<br>6 Sri C.N. Reddy |
| Secretary : | ... | Sri E. Sadasiva Reddy |
| Joint Secretary : | ... | Sri D. L Narasimham |
| Deputy Secretary : | ... | Sri M. Ramanadha Sastry |
| Assistant Secretaries : | ...<br>... | 1. Sri S. Purnananda Sastry<br>2. Sri M. Viswanatham<br>3. Sri J.V. Ramana Murthy<br>4. Sri P. Bashaiah<br>5. Sri A.V.G. Krishna Murthy<br>6. Sri M.V. Hanumantha Rao<br>7. Sri N. Pattabhirama Rao<br>8. Sri Habeeb Abdur Rahman |
| Chief Reporter : | ... | Smt. M.V.S. Jayalakshmi |

CONTENTS - (Contd)

| | | Pages |
|---|---|---|
| 8. | Paper placed on the table | ... 79 |
| 9. | Government Bills : | ... 79 |
| | (1) Andhra Pradesh Buildings (Lease, Rent, and Eviction) Control (Amendment) Bill, 1982 (Introduced). | |
| | (2) Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1980 (Withdrawn). | |
| | (3) Public Wakfs (Extention of Limitation) Andhra Pradesh Amendment Bill, 1980. | |
| 10. | Resolution : | ... 97 |
| | Re : Conviction of certain persons for throwing pamphlets into the House from the Visitors' Gallery. | |
| 11. | Government Bill: | ... 100 |
| | Public Wakfs (Extention of Limitation) Andhra Pradesh Amendment Bill, 1980 (Passed) | |

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES OFFICIAL REPORT

Eighth Day of the Twelfth Session of the
Andhra Pradesh Legislative Assembly.

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## MONDAY THE 26 th July 1982

The house met at Half-past Eight of the Clock
(Mr. Deputy Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### VILLAGEWISE INTENSIVE SURVEY FOR LAND TESTING TO GROW SUITABLE CROPS

71—

*9314 Q.— Smt. Mallu Swarajyam (Thungaturti), Sarvasri K. Satyanarayana (Vungutur) and M. Omkar (Narasampet) :— Will the Minister for Agriculture be pleased to state:

(a) whether there is any proposal to undertake villagewise intensive survey for land testing to grow suitable crops thereon and to educate the ryots in this matter;

(b) if so, when will it come into force; and

(c) if not, the reasons therefor

వ్యవసాయశాఖ మంత్రి (శ్రీ సి. హెచ్. వెంకటార్రావు) :-

(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) భూసార పరీక్షా ప్రయోగశాలల కార్యక్రమంలో ఒక భాగంగా ప్రతి సంవత్సరం సాంద్ర ప్రాతిపదికపై భూసార మచ్చు సేకరణ ఉద్యమాలు నిర్వహించబడుతున్నాయి. ప్రతి జిల్లాకు ఒక పంచాయితి సమితి చొప్పున దీనిని అమలు జారుపుతారు. బ్లాకులోని అన్ని గ్రామాల్లోను సాధారణ భూసార స్థితిని గురించి తెలుసుకోవడానికి ఇది ఉద్దేశించబడింది. దాని ఆధారంగా,

* An Asterisk before the name indicates Conformation by the Member.

I fully agree with the sentiments expressed by the Hon. members. Government will take necessary steps to conduct the survey.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి (అంతరాయం):-మినిస్టరు గారు సమాధానం చెబుతూ మొబైల్ సాయిల్ టెస్టింగ్ చేపిస్తున్నాము అంటున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్డు సిస్టములో ఏమి వ్రాస్తున్నారంటే, ఇంత పొటాషియం, ఇంత భాస్వరం వుందని అంటున్నారు. 'పొటాషియం, భాస్వరం' రైతుకు ఏమి అర్థమవుతుంది దాని గురించి. ప్రతి రైతుకు పాస్ బుక్ పెట్టి ఏ భూమిలో ఏ పంట, ఏ రకం పంట వేయాలి, ఎంత మేరకు ఏ ఎరువు వేయాలి ఏ పంటకు యెప్పుడు వేయాలి అనేది వివరంగా కార్డులో వ్రాస్తే రైతుకు ఉపయోగకరంగా వుంటుంది. ప్రభుత్వం వారు వ్రాసే కార్డులు ఇన్నో సెంట్ రైతులకు ఉపయోగకరంగా వుండవు. పంట వేసుకోవడానికి తగిన ఫలితాలు తెలిపే కార్డు యెప్పుడిస్తుంది. ఎక్కడ కావలెనంటే, కార్డు ఇప్పించి, భూమికి సంబంధించిన అన్ని వివరాలు కార్డులో వ్రాసేటట్లు చేస్తారా?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు: ముఖ్యంగా సాయిల్ టెస్టింగులో ఎరువులు నైట్రోజెన్, ఫాస్పేటు వగైరా ఏ మేరకు వుండాలి, ఏ మేరకు ఉన్నాయి, ఏవిధంగా డివరెన్సియేట్ చేయాలి అనేది పరిశీలిస్తున్నాము. క్రాపు విషయం కూడా సూటబిలిటీ చెప్పడం కూడా జరుగుతూ వుంటుంది. ఉదాహరణకు అనంతపురంలో లాంగ్ ప్యాచ్ ఒక సర్వే జరిపి, ఇక్కడ గుళక రాళ్ళు వున్నాయి, క్రాపు పండదు, గ్రాసుకు ఉపయోగపడుతుంది అని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి: మీరు క్రాపు విషయంలో ఐ. డి. నిర్ణయిస్తే వెట్ వేయడం, వెట్ నిర్ణయిస్తే ఐ. డి. వేయడం కొన్ని చోట్ల జరుగుతున్నది. రైతు ఎందుకు ఈ విధంగా చేస్తున్నారనేది పరిశీలించకుండా చేస్తున్నారు. క్రాప్ పాటరన్ విషయంలో ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి. లేకపోతే ఎరువుల వాడకము, పంటల తీరు ఎక్కడ ఏ పంటలు వేయాలి, ఏ మేరకు వేయాలి, ఏ ఎరువులు ఏ మేరకు ఎప్పుడు వేయాలి ఈ వివరాలు పాస్ బుక్‌లో వ్రాసే పద్ధతి ప్రవేశపెడతారా?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు:— కంప్లీటు సర్వే చేస్తే ఏ సాయిల్‌లో ఏముంది? ఏ మేరకు ఎరువులు వేయాలి, స్యూటబిలిటీ ఏమిటి ఏమి పండించాలి ఇవన్ని వివరంగా బోధపడతాయి. అపుడు ఎరువుల విషయం, పంటల విషయం, భూమి విషయం గురించిన కంప్లీటు వివరాలు రైతులకు తెలియజేస్తాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :— ఏ ఏ సాయిల్‌లో ఏ ఏ ఎరువులు వేయాలి అనేది తక్షణము తెలుసుకోవలసిన విషయం. ఇంటెన్సివ్ సర్వే అన్నది తరువాత తీసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సంవత్సరము, ప్రతి సమితిలో పది గ్రామాల పద్ధతిలో 5 సంవత్సరాల కాలములో మొత్తముగా గ్రామానికి 5-6 సాయిల్స్ తీసుకొని, బ్రాడ్‌గా, రైతాంగానికి, గ్రామాలలో సర్వేచేసి ఎలాంటి భూమి ఉంది, ఎలాంటి ఎరువులు వేయాలి, ఏ పద్ధతిలో వేయాలి అనే దానిపై త్వరలో ఒక పథకాన్ని తయారు చేసి, 10 సంవత్సరాలలో మొత్తము రాష్ట్రము కవర్ చేయడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :— ఇప్పటికే 141 గ్రామాలు కవర్ చేశాము. ప్రతి 25 ఎకరాలు చొప్పున సాయిల్ సర్వే డిపార్టుమెంట్ తీసుకొని, క్లాసిఫికేషన్ చేసి, ఏరకమైన పొలాలున్నాయి ? దానికి ఏవిధమైన ఎరువులు వేయాలి, యెక్కడ లోపం వుంది. దాన్ని యెలా యెదుర్కోవాలి ? అనేది సర్వే జరుగుచున్నది. రాజేశ్వర రావు గారు చెప్పినట్లు అది ఇంటెన్సివ్‌గా చేయడానికి యెక్స్‌పిడైట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది కాకుండా కంప్లీటు సర్వే అనేదానికి స్కీము తయారు చేసి, దాన్ని త్వరలో అమలుచేయడానికి ప్రయత్నము చేస్తాను.

## CROPS DAMAGED BY DOMAKATU

72—

*8819 Q.— Sri G. Mallikarjuna Rao :- Will the Minister for Agriculture be pleased to state:

(a) the extent of paddy crops in terms of acreage, that has been damaged by B.P.H. pest (Domakatu) during the current year in the State.

(b) the steps taken by the Government to prevent the B. P. H. pest (Domakatu) ;

(c) the compensation to be paid by the Government to ryots who have been sustaining loss every year due to brown plant hopper pest ; and

(d) preventive measures taken in this regard?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు

(ఎ) రాష్ట్రంలోని పది జిల్లాలలో 17,08,996 ఎకరాలలోని పంటకు నష్టం సంభవించింది.

(బి) [illegible] అవసరాన్ని [illegible] తీసుకొంది.

1. పై జిల్లాలో [illegible] పద్ధతిపై క్రిమి సంహారక [illegible] కొనుగోలు చేసి పంపటానికి ప్రభుత్వం రూ. 60 [illegible] చేసింది.

2. [illegible] పర్యవేక్షణ [illegible], సహకార [illegible], ప్రైవేటు [illegible] ద్వారా కావలసిన క్రిమి సంహారక [illegible] చేయటానికి చర్యలు తీసుకోవటం జరిగింది.

3. క్రొత్త సస్య రక్షణ పరికరాల కొనుగోలుకు రూ. 1 లక్ష, మరి [illegible] కొనుగోలుకు రూ. 1 లక్ష విడుదల చేసింది.

4. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్థానిక వ్యాధుల నిర్మూలన కార్యక్రమం క్రింద హెక్టారుకు రూ. 45/-లకు మించకుండా 50 శాతం సబ్సిడీ పై క్రిమి సంహారక మందులు సరఫరా చేయటం హెక్టారుకు రూ. 15/-లు [illegible] ఇవ్వటం జరిగింది. 1981 ఖరీఫ్ కాలంలో [illegible] ఎకరాల వరకు మాగాణి భూమి [illegible] రైతులకు కూడా పై కేంద్ర ప్రణాళిక సబ్సిడీ ఇవ్వటం జరిగింది.

5. వికేంద్రీకృత తెగులు నివారణ పథకం క్రింద రసాయనిక, [illegible], జీవశాస్త్ర పరమైన పద్ధతుల ద్వారా తెగులు నివారణకు రూ. 10 లక్షల మొత్తం సమకూర్చటం [illegible].

6. ఒకసారి పంట పోయి మరొకసారి మందులు చల్లవలసిన రైతులకు ఇదివరకటి పరిమితి కి సవరించిన స్వల్ప కాలిక రుణాల క్రింద క్రిమిసంహారాలను కొనుగోలు చేయటానికి ఎకరం ఒక్కింటికి రూ. 140/-ల మొత్తాన్ని అదనంగా కల్పించటం జరిగింది.

7. క్రిమి సంహారకాలను కొనుగోలు చేయటానికి ఒక్కొక్కరికి ఎకరానికి రూ. 100 నుండి 500ల వరకు సహకార బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయి. వరికి వచ్చే దోమకాటు తెగులును అరికట్టడానికి క్రిమి సంహారకాలను కొనుగోలు చేయటానికి రుణగ్రహీతలు అదనపు మొత్తాలను తీసుకొనటానికి అనుమతింప వలసిందిగా సహకార కేంద్ర బ్యాంకులను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకులను కోరడం జరిగింది.

8. వ్యాధి నిర్ణయ బృందం, ఎఐసి ఆర్ఐపి బృందం తెగులు సోకిన ప్రాంతాలలో పర్యటించి తీసుకోవలసిన నియంత్రణ చర్యలగురించి రైతులకు సలహాలు ఇచ్చాయి.

9. సమితి అభివృద్ధి అధికారులు, వ్యవసాయ అధికారులు, క్షేత్ర సిబ్బంది, ఈ కార్యము కొరకు వుంచబడిన అదనపు సిబ్బంది పరిస్థితిని నిరంతరం జాగ్రత్తగా పరిశీలించేందుకు చర్య తీసుకోబడింది.

10. చీడలు/తెగుళ్ళ పరిస్థితిని చీడల వృద్ధిని గమనిస్తూ తీసుకోవలసిన సస్య రక్షణ చర్యల గురించి రైతులకు సూచించటానికిగాను క్రమబద్ధమైన సర్వే జరపడానికై చీడలను జాగ్రత్తగా కనిపెట్టే కార్యక్రమం అమలుచేయ బడుతున్నది.

(సి) లేదండీ అయితే ఇకముందు, ప్రయోగాత్మక ప్రాతిపదికపై రాష్ట్రంలో అమలు జరుపుతున్న పంటల భీమా పథకం క్రింద లభించే ప్రయోజనాలను రైతులు వినియోగించుకొనవచ్చు.

పై (బి) భాగంలోవలె తెలిపిన చర్యలు తీసుకోబడుతున్నాయి.

శ్రీ మల్లికార్జునరావు :— మంత్రి గారు సమాధానములో జిల్లాలలో దాదాపు 15 లక్షల ఎకరాలు దెబ్బతిన్నాయని అన్నారు. 10 జిల్లాలలో దోమ కాటువల్ల ఎంత పంట నష్టమైంది ? ఈ దోమకాటు రాకుండా ప్రివెంటివ్ మెథడ్స్ వున్నాయా ? దాన్ని ప్రవేశ పెడుతున్నారా ?

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :— 2 లక్షల 15 వేల టన్నుల పంట నష్టము వచ్చినట్లు అంచనా వేశారు. డబ్బు 37 కోట్లు నష్టము వస్తున్నట్లు అంచనా వేశారు. దీని నివారణకు చర్యలు లేవు. పూర్తిగా వాతావరణము మీద వచ్చే తెగులు ఇది. ప్రభుత్వము జాగ్రత్తగా దీన్ని కనిపెట్టి, పెస్ట్ కంట్రోల్‌ని ఇంటెన్సిఫయిచేసి, ఎక్కడెక్కడయితే పెస్ట్స్ వస్తున్నాయో, వెంటనే అక్కడ చర్య తీసుకొని అన్ని విధాలమెషిన రీని డెవలప్ చేయడం జరిగింది. గత సంవత్సరము అనుభవాన్ని దృష్టిలో పెట్టు ?ని ఇక ముందు లోటుపాట్లు లేకుండా తక్షణమే మందులు తయారుచేసే విషయంలో ?ని, ప్లాంట్ ప్రొటెక్షన్ ఎక్విప్‌మెంట్ విషయంలో గాని, స్పెషల్ స్టాఫు పెట్టి, గట్టిగా ?న్ని అరికాట్టడానికి చర్య తీసుకొంటున్నాం.

శ్రీ డి. చిన్నమల్లయ్య :— సీడును తయారు చేయడానికి వీలులేదా ? దోమ ?టు నివారణకు చర్యలు ఏమి ?

శ్రీ సి.హెచ్. వెంకటరావు :— మీరు [illegible] ఫలితం . 1-వ [illegible] మీద [illegible] రిలీఫ్ చేపట్టడం [illegible] సంవత్సరము [illegible] చేస్తే తప్ప తెలియదు. దీన్ని దృష్టిలో పెట్టుకొని, [illegible] యొత్తున [illegible] చేయించి, వాళ్ళ అధికారులు [illegible] ప్రయత్నం జరిగింది.

శ్రీ సి. చెన్నమల్లయ్య (కంటోన్మెంట్) :— తోట పట్టాలు వచ్చిన [illegible] నిర్ణయం చేసే సందర్భంలో, [illegible] చూస్తే [illegible] అన్యాయాలు చేశారు. ఇటువంటి సందర్భంలో అక్కడ రైతాంగానికి [illegible] దాన్ని ఇప్పుడు ఆలోచన చేసే సందర్భంలో [illegible] దాన్నికూడా ఆలోచన చేసి, రైతాంగానికి నష్టపరిహారము ఇచ్చే దానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు :— రంగారెడ్డి జిల్లాలో [illegible] తోప కాటువల్ల పంట నష్టము యెంత జరిగిందో [illegible] డిస్ట్రిక్ట్ [illegible] రిపోర్టులు తెప్పించుకొని [illegible] చేస్తున్నాము. కొన్ని జిల్లాలకు సంబంధించిన రిపోర్టులు వచ్చాయి. ఇప్పుడు గౌరవ సభ్యులు ఏ జిల్లాకు సంబంధించినదో స్పెసిఫిక్‌గా చెప్పాలి.

Then I will instruct the concerned Collectors to take necessary action.

శ్రీ ఎస్. రామిరెడ్డి :— ఈ టోపు కాటువల్ల పంటలు ఎంత నష్టమైనది రిపోర్టులు తెప్పిస్తున్నామని మంత్రిగారు అన్నారు. రైతాంగానికి అందించవలసిన నష్ట పరిహారము అందజేస్తామని కూడ ఆయన చెప్పారు. పంట నష్టము కాకుండా మందులు వేసుకునేందుకు రైతులకు వారు వేసిన మందులమీద సబ్సిడీ యిస్తామన్నారు. కాని యీ సబ్సిడీ అంతా కూడా అధికారుల పాలవుతున్నది. పంట నష్టము అయితే దానికి ఇన్సూరెన్సు ఇస్తామని చెప్పారు. ఎన్ని రాలూకాలలో యీ క్రాప్ ఇన్సూరెన్సు ప్రవేశ పెట్టారు ఇన్సూరెన్సు ద్వారా నష్టపరిహారము పొందాలంటే యెట్లాగు సాధ్యం అవుతుంది ? రాష్ట్రంలో చిన్నకారు రైతులకు యీ నష్టపరిహారము అందేటట్లు మంత్రి గారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు :— పంట మీద రీ ఎంబర్స్ చేసే స్కీము యీ ప్రభుత్వంలో యెక్కడా లేదు. ఏదైనా పంట పండించడానికి గాను అసిస్టెన్సు లోను యివ్వవచ్చును. అందువల్ల యీ పంట నష్టానికి యెక్కడాకూడా రీఎంబర్స్ మెంటు జరుగలేదు. ఈ పంట యెంతవరకూ నష్టము అయినదో వాను యీ మందుల బిల్లులు ఎలక్ట్రిసిటీ బిల్లులూ ఏ మాత్రం రీపేమెంటు చేయాలి అనేది రిపోర్టు మాకు కలెక్టరు నుంచి రావాలి.

Depending on the reports of the Collectors and to the extent of damage incurre by the individual farmers, we will take action.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—మంత్రిగారు రైతులకు లోన్సు రూపంలో అసిస్టు చేస్తున్నామన్నారు. రైతులకు యెంత లోను ఇచ్చినారో వివరంగా ఒక రిపోర్టు కాపీ టేబులుపై పెడతారా ?

(జవాబులేదు)

శ్రీ ఎం. ఓంకార్ :- ఈ దోమ రాట్లు వల్ల మనుషులకు కలరా మొదలైన వ్యాధులు వస్తాయి. దానిని నివారించడానికి మందులు యింతవరకూ కూడా సరిగా కనిపెట్టబడలేదని నిపుణులు అన్నారు. ఈ దోమకాటు వల్ల ఒకసారి నష్టం జరిగితే అది 3, 4 సంవత్సరాలు వస్తూనే ఉంటుంది. ఇపుడు పంటలకు ఈదోమకాటు నివారణ మందులు వేస్తున్నపుడు వాటిని జల్లడానికి విశాలమైన ప్రాంతాలు ఉంది ఒకేసారి ఆ మందులుజల్లే విధానం రైతులు అనుసరించ లేక పోతున్నారు. దాని విషయంలో వ్యవసాయశాఖ ఏ విధంగా ఆలోచిస్తున్నది. తరువాత యీపంట నష్టపరిహారం గురించి కూడా మంత్రిగారు ఏమి ఆలోచిస్తున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటరావు :— ఈ పంట నష్టము గత సంవత్సరం జరిగిన దానిని దృష్టిలో పెట్టుకొని యీ సంవత్సరం నష్టం యెంత అయినదీ అనేది చూసుకొని దానికి ఇవ్వవలసిన నష్టపరిహారం విషయం అగ్రికల్చరల్ డిపార్టుమెంటు ఆలోచన చేయడం జరుగుతుంది. ఒక చోట 4, 5 దోమలు కనపడినపుడు ఆ ఏరియాలో మొదట సర్వేచేసి ఆ దోమల నివారణకు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ దోమకాటులకు అసలు సరియైన మందులు కనిపెట్టబడలేదని అంటున్నారు. వ్యవసాయ నిపుణులు చెబుతున్న యీ సూచన ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

శ్రీ సిహెచ్. వెంకటరావు :— ఈ దోమకాటుకు సరియైన మందులు లేవని ఒక ఒపీనియన్ ఉంది. అయినా యీ దోమకాటు నివారణకు ఏ మందులు వేయాలి అనేది పత్రికలద్వారా రేడియోల ద్వారా పబ్లిసిటీ జరుగుతోంది. ఈ దోమకాటు నివారణకు సరియైనమందులు కూడా కనిపెట్టాలని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రీసెర్చి జరుగుతోంది.

శ్రీ పి. సుబ్బయ్య (మార్కాపురం) :— రాష్ట్రంలో మొత్తం 12 లక్షల ఎకరాలలో నష్టం సంభవిస్తున్నది. ఇంత పెద్ద నష్టం జరిగితే దానికి ప్రివెంటివ్

[illegible] తీసుకున్నారా అని మంత్రిగారిని [illegible] సమాధానం [illegible]. పంటలు [illegible] [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మంత్రిగారు సమాధానం [illegible] [illegible] [illegible]? [illegible] [illegible] పండిం [illegible] పంట [illegible] [illegible] [illegible] నష్టపరిహారము [illegible] రైతులకు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కొరకు పరిశీలన చేసి [illegible] [illegible] చేస్తారా ?

శ్రీ సి.హెచ్. వెంకట్రావు :- [illegible] [illegible] [illegible] [illegible] నా సమాధానం [illegible] [illegible] [illegible] [illegible] [illegible] రిపోర్టులు [illegible] [illegible] కావాలి.

శ్రీ పూల సుబ్బయ్య :— [illegible] అధికర్లు యీ [illegible] స్వరిష చర్యలు తీసుకో [illegible] [illegible] [illegible] రైతులు నష్టపోతున్నారు. రాబట్టి నష్టపరి హారం [illegible] [illegible] ఏర్పాట్లు చేస్తారా ?

SRI. CH. VENKAT RAO : We are seized of the situation and the Government is alive of the situation.

అందువల్ల [illegible] అనేక రైతులకు [illegible] చేయు [illegible] [illegible] రాదని చెప్పారు.

But to help the farmer to continue his agricultural operations, the Government will see to help in all aspects.

అని కూడా చెప్పారు. దీనికి ఇమెడియేట్ గా ప్రివెంటివ్ మెజర్సు లేవు. కాని ప్రికాషనరీ మెజర్సు మాత్రం వైడ్ పబ్లిసిటీ రేడియో ద్వారా ఇతర సాధనాలద్వారా రైతులకు అందజేస్తున్నాము.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—మనరాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించిన ప్రాణప్రదమైన సమస్య ఇది. ఈ దోమకాటు తెగులు వల్ల పదిహేను లక్షల రూపాయలు విలువ రాష్ట్రానికి నష్టం వచ్చింది.

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :— ఈ దోమకాటు తెగులు వల్ల మొత్తం 15 లక్షల రూపాయలు విలువ పంట నష్టం వచ్చింది. ఒక్కొక్కచోట ఒక ఎకరానికో, రెండు ఎకరాలకో రైతుకు నష్టం ఉండి ఉండవచ్చును.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :— ఈ దోమ కాటు వల్ల ఒక్కొక్క చోట 80 శాతం, 100 శాతం కూడా పంట నష్టం అవుతున్నది. దీనికి ప్రభుత్వం చేసే రీఎంబర్స్‌మెంటు ఏమిలేదని మంత్రిగారు అంటున్నారు. ఈ నష్టాలు యెంతో ప్రభుత్వంవారు చెప్పలేకుండా ఉన్నారు. అయినా యీ క్రాప్ ఇన్సూరెన్సు క్రింద విధిగా ఇంత భూమిని, యీ ప్రాంతాన్ని తీసుకురావడానికి ఒక పథకం వేయడానికి ప్రభుత్వం వారు ప్రయత్నం చేస్తారా ?

శ్రీ సి హెచ్. వెంకట్రావు :— గత సంవత్సరం క్రాప్ ఇన్సూరెన్సు పెట్టాము. అందులో ప్యాడీ కూడా ఉంది. కాని ఆ స్కీము అన్ని తాలూకాలలో లేదు. ఈ స్కీము కొరకు కేంద్ర ప్రభుత్వం క్రిందటి సంవత్సరం ఒకకోటి రూపాయలు యిస్తే యీ సంవత్సరం రెండుకోట్ల రూపాయలు యిచ్చారు. అందువల్ల యీ ప్యాడీ యెక్కడయితే నష్టము జరుగుతున్నదో అక్కడ క్రాప్ ఇన్సూరెన్సు స్కీము పెట్టాలని చూస్తున్నాము. ఇది అన్ని ప్రాంతాలప చేయాలంటే కష్టము. పైలట్ స్కీమ్సు పెట్టి అక్కడ బాగా అమలుజరిగితే ఆ ప్రాంతాలలో ఈ స్కీములు అమలు చేయాలని ఉంది. పంటలు నష్టము జరుగకుండా ఉన్న మందులు సకాలంలో యెపుడు ఉపయోగించాలి అనేది కూడా రైతులు తెలుసుకోవాలి. అందుకుగాను Intensive Publicity is being given by the Department.

శ్రీ జి. మల్లికార్జునరావు :— మంత్రిగారు రూ. 37 కోట్లు అన్నారు. రైతులకు ఆ మొత్తం యివ్వడానికి ప్రభుత్వం సిద్ధం కావాలి. రెండవది - ఇది ప్రతి సంవత్సరం వస్తున్న డిసీజ్, డిసీజ్ ఎటాక్ అయిన తరువాత, దానికి కావలసిన మందులు, పౌడర్సు అప్పుడు తయారు చేస్తున్నారు. ఇతరత్రా ఇంప్లిమెంట్సు కూడా డిసీజ్ ఎటాక్ అయిన తరువాత మాత్రమే తయారుచేస్తున్నారు. ఆ విధంగా కాకుండా, ఇది ప్రతి సంవత్సరమూ వస్తున్నది కాబట్టి, ముందుగానే యీ డిసీజ్‌ను కంట్రోల్ చెయ్యడానికి కావలసిన పెస్టిసైడ్సు, పెస్ట్సు తయారుచేసి, సప్లయ్ చెయ్యడానికి ప్రయత్నిస్తారా ? 9-00 a.m.

శ్రీ సి. హెచ్. వెంకట్రావు :— దీనిని కంట్రోల్ చెయ్యడానికి అవసరమైనవన్నీ సిద్ధంగానే వున్నాయి.

## TERMINATION OF CERTAIN AGRICULTURAL GRADUATES BY A. P. STATE SEED CERTIFICATION AGENCY

73—

*8897-(X) Q.—Sri Ch. Rajeswar Rao :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that the Director of Andhra Pradesh State Seed Certification Agency, a Government Uxdertaking had terminated the services of 13 Agricultural Graduates in the month of May, 1981 ;

(b) if so, the reasons therefor ;

(c) whether the harijan candidates have a protection against such retrenchment ; and

(d) the steps taken to re-employ such experienced agricultural graduates ?

శ్రీ సి. హెచ్. వెంకటరావు

ఎ) 1980 సెప్టెంబరులో 13 మంది వ్యవసాయ పట్టభద్రులను సహాయ విత్తన ధ్రువీకరణ అధికారులుగా తాత్కాలిక ప్రాతిపదికపై నియమించినారు. వీరిలో 11 మందిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టరు 1981 మేలో తొలగించారు. ఒక అభ్యర్థి స్థానం ఉండుటవలన పని చేసి తనంత తానుగా ఉద్యోగానికి రాజీనామా చేశారు.

బి) వారిని నియమించినట్టి సీజను పని ముగిసినందువల్ల వారిని తొలగించడం జరిగింది

సి) లేదండి.

డి) 1981 మే నెలలో తొలగించిన 11 మందిలో ముగ్గురిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ క్రింద 1982 ఫిబ్రవరిలో తిరిగి నియమించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— మన రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి సంబంధించి విత్తనముల ధ్రువీకరణ ఏజెన్సీలో, సీడ్ ఫారమ్స్‌లో వుపయోగ గ్రాడ్యుయేట్సు వీరు. ఈ పదమూడు మందిని ఇముడ్చుకోలేని పరిస్థితి యెందుకు వచ్చింది? యెందుకని వీరిని తొలగించవలసి వచ్చింది? ఇది వ్యాప్తి చెందవలసిన కార్యక్రమం గదా. ఇద్దరు ముగ్గురిని చేర్చుకున్నామంటున్నారు. మిగతా వారిని కూడా చేర్చుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా? అందులో ఇబ్బందులేమైనా వున్నాయా?

Sri CH. VENKAT RAO :—It varies from season to season. Depending on the workload, if it is more they will be taken. To keep up the work, temporarily, temporarily giving specific reasons, it was intimated to the candidates also. Intimation was given.

ఆ పని అయిపోంగానే వారిని తీసివెయ్యడం జరిగింది. రెగ్యులర్ వెకెన్సీలు మూడు వస్తే అందులో వున్న ముగ్గురు హరిజన కాండిడెట్స్‌ను ఎంప్లాయ్ చెయ్యడం జరిగింది. పర్క్‌లోడ్ వున్నప్పుడు యీ కాండిడెట్స్‌కు ప్రయారిటీ యివ్వడం జరుగుతుంది.

## ONE MAN COMMISSION ON INDUSTRIAL RELATIONS

74—

*9249-(G) Q.—Sarvasri M. Omkar, N. Raghava Reddy, K. Satyanarayana and Smt. Mallu Swarajyam :-Will the Minister for Labour and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that the Government appointed one man commission on Industrial relations and declared on 6-2-1981 without fixing the time limit for submitting the report ; and

(b) the intention of the Government for not fixing the time limit for submission of report ?

SRI G. VENKATASWAMY : Minister for Labour and Civil Supplies.

(a) Yes Sir. Government have issued orders, subsequently fixing a two year term for submission of the report by the Commission.

(b) Does not arise.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇది పారిశ్రామిక సంబంధాలను గురించి ఒక నివేదిక సమర్పించడానికి వేయబడిన కమిషన్. రిపోర్టు సబ్మిట్ చెయ్యడానికి రెండు సంవత్సరాల కాలపరిమితి పెట్టడమంటే కళ్ళు తుడవడానికి తప్ప మరేమి కాదని అర్థమవుతున్నది. ఈ విధంగా చెయ్యడమంటే-కార్మికులు, యాజమాన్యానికి మధ్య ఉత్పత్తికి సంబంధించి వారిమధ్య వుండవలసిన సంబంధాలు, కల్పించవలసిన స్థానాన్ని కల్పించకుండా ప్రభుత్వం వాయిదా వెయ్యడం కాదా? రెండు సంవత్సరాలు ఎందుకు

పెట్టారు ? మిగతా వారు ఆవిధంగా చేశారంటే అర్థం చేసుకోవచ్చు. కాని, వెంకటస్వామి గారు ట్రేడ్ యూనియన్ లీడర్. ఈ రాష్ట్రంలో ఉన్న మూలమూలలో వున్న పరిశ్రమలలో ముక్క ముక్క కూడా వారికి తెలుసు. రెండు నెలలు అంటే దీనికి యెక్కువ సమయం అవసరం లేదు. అది కూడా మాగ్జిమమ్. ఇవన్నీ ఎన్నోసార్లు గతంలో ఆలోచించిన, చర్చించిన విషయాలు. దీనికి రెండు సంవత్సరాలెందుకు ? ఇప్పటికి సంవత్సరం దాటిపోయింది, ఇప్పటికయినా, ఆగస్టు ఆఖరుకైనా వారి రిపోర్టు సబ్మిట్ చెయ్యమని ఆదేశాలిస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఆలిండియా లెవల్‌లో కమిషను రిపోర్టు తయారు చెయ్యబడిన విషయం వారికి తెలుసు. దానికి యెన్ని సంవత్సరాలు పట్టింది? మన స్టేట్ లెవల్‌లో కనీసం అని రెండు సంవత్సరాలు పెట్టారు. రిపోర్టు కోసమే రిపోర్టు అనుకుంటే రేపే వ్రాసి సబ్మిట్ చెయ్యవచ్చు. కాని, కార్మికులకు వున్న కష్టాలేమిటి ? చట్టాలలో తీసుకురావలసిన మార్పు లేమిటి ? అనే విషయాలున్నాయి. ఆ మార్పులు తీసుకు రావడంలో మేనేజిమెంటుకు, కార్మికులకు రిప్రజెంటేషన్ ఇవ్వాలి. దానికి కొంత టైము కావలసివస్తుంది. ఇవాళ యెక్కువగా వున్నవి కేంద్ర ప్రభుత్వ చట్టాలు, వీటిలో కూడా తగు మార్పు చెయ్యడానికి, మన స్టేట్ లెవల్‌లో తీసుకు రావలసిన లెజిస్లేషన్సు గురించి కూడా క్షుణ్ణంగా ఆలోచించవలసి వుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— వీరికిచ్చిన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఏమిటి ?

SRI G. VENKATASWAMY : (a) To review the State Legislations, rules and other provisions intended to protect the interests of the labour.

(b) to advice as to how these provisions serve to implement the directive principles of the State policy on labour matters and achieving planned economic society.

(c) to study and report in particular on the standard of living, health, efficiency, welfare, housing, training programmes and education of the workers, standing arrangements for the administration of labour and labour welfare in the State.

శ్రీ ఎం. ఓంకార్ :– వీటి కొరకు రెండేళ్లా ? ఇదివరకు చర్చించని కొత్త అంశాలు ఇందులో ఏమున్నాయి ?

శ్రీ జి. వెంకటస్వామి :— నేను మనవిజేసాను. వర్కర్సుకు సంబంధించి కూడా ఎన్నో ఆర్గనైజేషన్సు వున్నాయి. వారందరితోను చర్చించాలి. వారి

వెల్ఫేర్ కొరకు తీసుకోవలసిన మెజర్స్ గురించి ఆలోచించవలసి వుంది. ఇవాళ కొన్ని మేనేజీమెంట్సు కన్సిలియేషన్ కొరకు రమ్మనిపిలిస్తే రానివి కూడా వున్నాయి. దానిపై ఏమి చెయ్యాలి? ఈ విషయాలన్నీ దీర్ఘంగా చర్చించి, రిపోర్టు తయారు చయ్యమని కమిషనర్ను కోరడం జరిగింది.

## RESTRICTION ON SALE OF LIVE STOCK FEED BY SOLVENT EXTRACTORS

75—

*8902 - (O) Q.- Sri B. Niranjan Rao (Malleswaram) :- Wil the Minister for Labour and Civil Supplies be pleased to state :

(a) whether it is a fact that the Government have issued an order restricting the sale of Live Stock Feed (Deoiled Rice Bran) by the Solvent Extractors; if so, the conditions and the text of the orders;

(b) whether it will not hit the Solvent Extractors in fixing the sale price of Deoiled Rice Bran at Rs. 300 per tonne which is below the cost of production; and

(c) whether a Committee will be appointed to examine this issue?

శ్రీ జి. వెంకటస్వామి :-

(ఎ) అవునండీ. 24.10.1961 తేదీ గల ఆహార, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖ వారి ఎం.ఎస్. నె. 440 జి. ఓ. నకలును సభా సమక్షంలో ఉంచారు.

(బి) లేదండీ.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

## GOVERNMENT OF ANDHRA PRADESH

## ABSTRACT

CIVIL SUPPLIES — A. P. Live-Stock Feed (Levy) and Restrictions on Sale Order 1981 — Orders — Issued.

---

FOOD AND AGRICULTURE (CS. IV) DEPARTMENT

**G.O.Ms. No. 440.** **Dated : 24—10—81**

**Read the following :—**

1. From the Govt. of India, Ministry of Agri. (Department of Agriculture & Co-operation) Lr. D.No. 32-2/81 -LD: II dt. 15-4-81.

2. From the A. P. State Meat and Poultry Development Corporation Ltd., Hyderabad Lr. No. dt. 7-5-81.

3. Proposals of C. C. S. dt. 20-7-81.

——(o)——

**ORDER ;—**

The appended Notifications will be published in English, Telugu and Urdu in the A. P. Gazette and in English and the Chief Language of the District concerned in the Gazette of all the Districts in the State.

2. The Director of Printing and Stationery is requested to publish the Notifications in the Extra-ordinery issue of the A. P. Gazettee immediately. The Telugu and Urdu translations of the above notifications will be furnished by the Director of Translations to the Director of Printing and Stationery, Hyderad for publication of the same under intimation to this Department and General Administration (OL) Department. He is also requested to take necessary action to publish the same in the District Gazettes.' He is requested to send 150 copies of the notifications to this Department mmediately after publication.

3. The Director of Translation is requested to furnish forthwith the translations of the notifications into the Regional languages concerned direct to the Director of Printing and Stationery, Hyderabad and Deputy Director of Printing Press, Kurnool to enable them to publish the same in the A. P. Gazette and District Gazette.

4. This order does not require the concurrence of Home (Ptg) Department vide Industries Dept. Memo. No. 409/A/65-1, dated 10-2-1965.

( BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH )

V. CHANDRAMOULI,
Ex-Officio Secretary To Government..

# NOTIFICATION - I

Whereas the Governor of Andhra Pradesh is of opinion that it is necessary and expedient so to do for securing the equitable distribution and availability of Live Stock Feed at fair prices in the State of Andhra Pradesh.

Now, therefore, in exercise of the powers conferred by Section 3 of the Essential Commodities Act, 1955 (Central Act 10 of 1965 ), read with the Government of India, Ministry of Industry and Civil Supplies (Department of Civil Supplies and Co-operation) Orders No. G. S. R. 681 (E) and No. G.S.R. 682 (E), dated the 30 th November 1974 and of all other powers enabling him in this behalf, and with the prior concurrence of the Central Government, the Governor of Andhra Pradesh hereby makes the following order, namely :—

**1. Short title, extent and commencement :—**

(1) This order may be called the Andhra Pradesh Live -Stock Feed (Levy) and Restriction on Sale order, 1981.

(2) It extends to the whole of the State of AndhraPradesh.

(3) It shall come into force on such date as theGovernment may by notification in the official gazette oppoint in this behalf.

**2. Definitions :—**

In this Order, unless the context otherwise requires —

(a) 'Commissioner' means the Commissioner of Civil Supplies and includes the Director of Civil Supplies.

(b) 'Collector' meanst he collector of the District and includes the Joint Collector of the District and the Chief Rationing Officer in the twin cities of Hyderabad.

(c) 'Declared Price' means the price determined in clause 3 of the order.

(d) 'Enforcement Officer' means any Officer of the Revenue or Civil Supplies Department not below the rank of Deputy Tahsildar appointed as such by the Collector concerned.

(f) 'Government' means the Government of Andhra Pradesh.

(g) 'Live Stock Feed' Means :

i) Solvent Extracted Rice Bran.
ii) Solvent Extracted Groundnut Oil Cake; and
iii) Solvent Extracted Cottonseed Oil Cake.

(h) 'Producer' means any person carrying on the business of manufacturing solvent extraction oil from rice bran or groundnut oil cake or cotton seed oil cake.

(i) 'Solvent Extraction unit' means the plant and Machinery with which and the premises including precincts thereof or in which or in any part of which solvent oil extraction operraion is carried on.

**3. Declared Price :—**

(1) No producer shall sell Live-Stock Feed at a price exceeding.

i) Rs. 30/— per quintal in the case of solvent extracted rice bran;
ii) Rs. 90/— Per quintal in the case of solvent extracted groundnut oil cake; and
iii) Rs. 75/— Per quintal in the case of solvent extracted cotton seed oil cake.

(2) The rates specified in sub-clause (1) are exclusive of cost of container and other taxes, if any.

(3) The rates specified in sub-clause (1) are for Live-Stock Feed of ISI specifications.

**4. Levy on Live-Stock Feed :—**

Every producer shall sell to the agent or an officer duly authorised by Government in this behalf at the Declared price, 25% of the Total quantity of Live-Stock Feed produced by him every fortnight.

**5. Restriction on Sale and Movement of Live-Stock Feed:—**

(1) No producer shall sell or agree to sell or otherwise dispose of live-stock feed other than the quantity speeified in

clause 4 except in accordance with the permit issued by the Collector or an Officer not below the rank of Tahsildar authorised by the Government in this behalf.

(2) Save as otherwise provided in sub-clause (1) above no producer shall transport live-stock feed for sale from his premises except in accordance with the permit issued by the Collector or any officer not below the rank of Tahsildar authorised by the Government in this behalf.

**6. Seizure of Live-Stock feed in certain cases :—**

Where an enforcement officer on information and after such inquiry as he thinks necessary has reason to beleive that any producer or other person liable to sell and deliver live-stock feed under clause 4 of the order it shall be lawful for the enforcement Offiicer to order the seizure of the said quantity of live-stock feed from the stocks held by or on behalf of the producer or other person.

**7. Powers of entry, Search and seizure :—**

(1) If any officer of the Revenue or Civil Supplies Department not below the rank of Dy. Tahsildar upon information and after such inquiry as he thinks necessary, has reason to believe that any producer, who has to deliver Live-stock feed under this order is attempting to evade or has evaded delivery of live-stock feed or the producer who is attempting to dispose of live-stock feed or has disposed of live-stock in contravention of clauses 4 and 5 of the order may after recording the grounds of his belief and with a view to securing compliance with this order to satisfying himself that this order has been complied with :—

(a) enter, with such assistance as may be necessary, any premises where he has reason to believe that live-stock feed is produced or stored;

(b) ask any person all necessary questions;

(c) examine any books or documents;

(d) search and, so for as may be necessary for that purpose seize any live-stock feed found in prossession of any such person in respect of which he has reason to believe that contravention of any of the provisions of the Order has been, is being or is about to be

committed and thereafter take or authorise the taking of all measures necessary for the production of the stocks so seized in Court or before Collector and for their safe custody pending such production.

(2) The Collector may require any producer subject to levy under this Order, to maintain such registers and accounts and furnish such returns and oter information to such Officers as the Collector may specify.

(3) The provisions of section 100 of the code of Criminal procedure, 1973 relating to search and seizure shall so far as may be, apply to search and seizure under this Clause.

**8. Giving of Directions:—**

The Government, the Commissioner of Civil Supplies or the Collector, may from time to time give to the enforcement officer or the agent any such general or specific direction as may be necessary for the implementation of this order and any such directions shall not be departed from except with the previous permission of the Government, the Commissioner of Civil Supplies or the Collector, as the case may be.

V. CHANDRAMOULI,
Ex-Officio Secretary To Government.

## NOTIFICATION - II

Under clause 4 the Andhra Pradesh Live-stock Feed (Levy) and Registration on Sale Order, 1981, the Governor of Andhra Pradesh hereby nominates the Andhra Pradesh State Essential Commodities Corporation, Hyderabad, Andhra Pradesh Dairy Development Corporation, Hyderabad, Andra Pradesh Dairy Development Co-operative Federation, Hyderabad and Andhra Pradesh State Meat and Poultry Development Corporation, Hyderabad to be the agents for the purpose of the said order.

V. CHANDRAMOULI,
Ex-Officio Secratary To Government.

శ్రీ వి. శోభనాద్రీశ్వరావు :— ఈ ఉత్తర్వులు జారీ చేసిన తరువాత, రాష్ట్రములో వున్న సాల్వెంట్ ఎక్స్ట్రాక్టర్సు నుండి యెన్ని వేల టన్నులు యీ నూనె తయారుచేయ్యడానికి రైస్ కేక్ను - లెవీ క్రింద తీసుకున్నారు? యెంత యెమౌంట్ వారు ఇతరాత్రా అమ్ముకొనడానికి అవకాశం కల్పించారు?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ మొత్తం రైస్ బ్రాన్ ఆయిల్ - లక్షా 31,393, గ్రౌండ్‌నట్ కేక్ 21,387, కాటన్ సీడ్స్ - 53,368, 25 పర్సెంట్ ప్రకారం రైస్ బ్రాన్ - 37,684, గ్రౌండ్‌నట్ - 5,346, కాటన్ సీడ్ కేక్ - 13,340, ఎలాట్‌మెంటు చేసినది రైస్ ఆయిల్ 6,623 టన్నులు, గ్రౌండ్ నట్ కేక్ 2,923 టన్నులు, కాటన్‌సీడ్ కేక్ 280 టన్నులు. లిఫ్ట్ చేసినది కూడా చెబుతాను - రైస్ బ్రాన్ ఆయిల్ 3654 టన్నులు, గ్రౌండ్ నట్ కేక్ 2234 టన్నులు, కాటన్ సీడ్ కేక్ 180 టన్నులు.

శ్రీ పి. జనార్థన రెడ్డి (కమలాపూర్) :— రైస్ బ్రాన్ ఆయిలులో యెంత భాగం యెడిబుల్ ఆయిల్‌గా వాడుతున్నారు. కేక్‌కు ఏదైనా ఫారిన్ యెక్స్‌పోర్టుకు పర్మిషను ఇచ్చారా ? డిమాండు ఉందా ?

శ్రీ జి. వెంకటస్వామి :— చాలా డిమాండు ఉంది. ఈ మధ్య భారత ప్రభుత్వం వారు ఆపివేసారు. మరల రిప్రెజెంట్ చేసుకున్న తరువాత కొంత ఎక్స్ పోర్టు చేయడానికి పర్మిషను వచ్చిందని విన్నాను. ఎడిబుల్ ఆయిలుగా ఉపయోగం విషయం సమాచారం ఇప్పుడు లేదు. ప్రశ్నవేస్తే తెప్పిస్తాను.

SRI V. SOBHANADRESWARA RAO: The Government is taking serious steps for improving the economic conditions of the small and marginal farmers through poultry programes.

ఈ ఫీడ్ ఖరీదు విపరీతంగా పెరిగిపోతూండడం వల్ల రిమ్యునరేటివ్ కాక పౌల్ట్రి ఫార్మర్సు ఇబ్బంది పడుతున్నారు. 25 పర్సెంటు లెవీ బదులు 50 పర్సెంట్ లెవీపెట్టి గవర్నమెంటు ఫీడ్ మిక్సింగ్ ప్లాంటులో ఫీడ్ తయారుచేసి పౌల్ట్రి ఫార్మర్సుకు సబ్సిడైజ్డు రేట్లకు అందించే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ జి. వెంకటస్వామి :— ఈ విషయమై వారు హైకోర్టుకు పోయారు. ఇక్కడ యెంతవరకు మాట్లాడవచ్చునో నాకు తెలియదు. పౌల్ట్రిఫార్మర్సుకు ఇబ్బంది కలుగుతున్నదనే ఉద్దేశంతోనే 25 పర్సంటు లెవీగా తీసుకోవడం జరిగింది. దాదాపు 6623 టన్నులు యెలాట్ చేస్తే వారు లేపింది 20 పర్సంటుకూడా లేదు. మొత్తం లేపితే యెక్కువ చేసే విషయం ఆలోచించవచ్చును.

## DEVELOPMENT OF SERICULTURE IN THE STATE

76—

*9143 Q.—Sri Poola Subbaiah :—Will the minister for Fisheries be pleased to state :

(a) whether it is a fact that for the development of Sericulture in our State, silk and cocoon markets are going to be introduced and Legislation is going to be brought out very soon; and

(b) whether it is also a fact that Rs. 497 lakhs are allotted for development of Sericulture this year ?

శ్రీ బి. సమ్మయ్య :-
**మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ శాఖ మంత్రి**

(ఎ) అవునండి.

(బి) అవునండి. 1981-82 సంవత్సరములో పట్టుపరిశ్రమ అభివృద్ధికై రూ. 497 లక్షల మొత్తాన్ని కేటాయించారు.

శ్రీ డి. చిన్నమయ్య :— పట్టుపరిశ్రమకై ఖర్చు పెట్టే మొత్తం వల్ల పేద రైతులకు యెంతవరకు సహకారం అందుతోంది? యెంతవరకు పట్టు పరిశ్రమ డెవలప్ ఐనదో సెలవిస్తారా ?

శ్రీ బి. సమ్మయ్య :— పోయిన సంవత్సరం ఐ.ఆర్.డి.పి, డి.ఆర్.డి.ఏ. కార్యక్రమాల క్రింద సబ్సిడితో సహా ఈ మొత్తాన్ని బెనిఫిషియరీలకు ఇచ్చాము. దీనివల్ల మంది బెనిఫిషియరీలకు లాభం చేకూరింది.

శ్రీ పి. సుబ్బయ్య :— 497 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. ఇందులో యెంత భాగం ఏఏ పద్ధతుల క్రింద ఖర్చు ఐనది? ఇక్కడ తయారు ఐన సిల్కుకు మార్కెటు లేదు. కకూన్స్ కర్నాటకకు వెళ్ళి కొనుక్కురావలసి వున్నందున ఎక్కువ ఖరీదు అవుతున్నది గిట్టుబాటు కాకుండా వుంది. ఇక్కడ మార్కెటు సౌకర్యాలు కల్గించి కకూన్స్ దగ్గరలో సెరీకల్చర్ రైతులకు దొరికే చర్యలు తీసుకున్నారా? తీసుకుంటే ఏ చర్యలు తీసుకున్నారు ?

శ్రీ బి. సమ్మయ్య :— 497 లక్షల రూపాయలు యెలాట్ చేస్తే 357.45 లక్షలు మాత్రమే ఖర్చుచేశారు. 139 లక్షల వరకు ఖర్చు కాకపోవడానికి కారణం కొన్ని ప్రాంతాలలో బాంకులు ముందుకు రాకపోవడంవల్ల ఐ.ఆర్.డి.పి, డి.ఆర్.డి.ఏ శాంక్షన్సు ఖర్చు చేయలేకపోయాం. మల్బరీ తోటలను పెంచడానికి సిల్కు వరమ్స్ ప్రొడక్షన్ చేయడానికి సిల్కు రీలింగ్ యూనిట్లు స్థాపించడానికి సిల్కు వరమ్స్ రేరింగ్ యూనిట్లు స్థాపించడానికి ఖర్చు చేయబడిన మొత్తం ఉపయోగించడం

జరిగింది. సుబ్బయ్యగారు చెప్పినట్లు, కర్నాటకలో కకూన్ మార్కెట్లు ఉన్నాయి, ఇక్కడ లేవు. అందువల్ల రైతులకు ఇబ్బంది కలుగుతున్న మాట వాస్తవమే. దీనిని తొలగించడానికి ఈ సమావేశంలో ఒక బిల్లు సభ వారి ముందుకు వస్తున్నది ఆ ఎమెండింగ్ బిల్లు చట్టంగా చేసిన తరువాత మన రాష్ట్రంలో ఐదు మార్కెటింగు సెంటర్లు ప్రారంభించడానికి అవకాశం కలుగుతుంది. హిందూపూర్, కదిరి, మదనపల్లి, పలమనేరు, హైదరాబాదులలో ఐదు మార్కెటింగు సెంటర్లు వస్తాయి.

శ్రీ పి. సుబ్బయ్య :— బాంకులు డబ్బు ఇవ్వకపోవడం వల్ల 139 లక్షలు ఖర్చు చేయలేకపోయామని వారు చెప్పారు. మార్జినల్ మనీ ఇచ్చినట్లు ధృవ పత్రం, అఫీషియల్ డాక్యుమెంటు కావాలని బాంకు వాళ్ళు అడుగుతున్నారు. ఇచ్చారయ్యా అని చెబితే యెట్లా తెలుస్తుంది అంటున్నారు. అందువల్ల మార్జినల్ మనీ శాంక్షను చేసినప్పటికి రైతాంగం ఉపయోగించులేకపోతున్నారు. ఇందుకు ఏ ప్రొసీజరును ఎడాప్ట్ చేస్తారు ?

శ్రీ బి. సమ్మయ్య :— అగ్రికల్చర్ డెవలప్‌మెంటు బాంకుల ఛైర్మెన్స్ కాన్ఫరెన్సు జరిగినప్పుడు మల్బరీ తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలనే విషయమై చర్చ జరిగింది. సబ్సిడీ రిలీజ్ చేయడంలో జాప్యం యెక్కడా లేదు.

## EXTRA BUS SERVICES BETWEEN KUPPAM TO K. G. F. IN KARNATAKA

77—

*8230 Q.—Sri B. R. Doraswamy Naidu (Kuppam) :—Will the Deputy Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the public of Kuppam and Ralla Budugur Villages have agitated for providing extra bus services between Kuppam to K.G.F. in Karnataka by stopping the plying of private buses in July 1980 ; and

(b) the action taken by the Government to fulfil their desire ?

**ఉప ముఖ్యమంత్రి శ్రీ జగన్నాధరావు :-**

(ఏ) ఈ విషయాన్ని గౌరవసభ్యులు శ్రీ దొరస్వామి నాయుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చారు.

**శ్రీ ఎన్. అమరనాథరెడ్డి**
**సహకారశాఖ మంత్రి**

(ఎ) అవునండీ.

(బి&సి) ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టాలలోని 51 విభాగము క్రింద విచారణ, 52 వ విభాగం క్రింద తనిఖీ జరిపించబడ్డాయి. నమ్మకద్రోహం నిధుల దుర్వినియోగం, తప్పుడు రికార్డులు వ్రాయడం జరిగినట్లు కనుగొనబడింది. అభియోగానికి మంజూరు ఒసగే విషయం పరిశీలనలో వుంది. విచారణ నివేదికపై అన్ని చర్యలు తీసుకొనటం పూర్తయిన తరువాత విచారణ నివేదికను సభా సమక్షంలో వుంచే విషయం పరిశీలించబడుతుంది. 8-12-81 నాడు ప్రాసిక్యూషన్‌కు ఆర్డరు చేయడం జరిగింది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— వి. కె. సమాధానము రాలేదు. అది చెప్పాలి. ఈ ప్రశ్న ఇంతకు ముందు వచ్చివుంది. అసలు ఈ సొసైటీ అధ్యక్షులు యెవరు? వారి పేరు ఏమిటి? వారికి కాంగ్రెసుపార్టీలో వున్న స్థానము ఏమిటి? ప్రాసిక్యూషన్ ఎవరిమీద శాంక్షన్ చేశారు? ఛార్జి షీటు ఫైల్ చేయబడినదా? చేయకపోతే కారణమేమిటి?

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— నేను చెప్పే జవాబులో ఏమైనా అనుమానాలు వుంటే ఎంక్వయిరీ రిపోర్టు టేబుల్‌పైన పెట్టవలసిన అవసరం వుంటుంది. ఎంక్వయిరీ రిపోర్టులో వున్న విషయం గతసారి చెప్పాను. రిపోర్టు 200 పేజీలు వుంది. 200 పేజీల రిపోర్టు 300 కాపీలు తీయడం కన్న అధ్యక్షులవారి టేబుల్‌పైన పెడతాను. దానిని గౌరవసభ్యులు చూడడానికి యెలాంటి అభ్యంతరం లేదు. కలెక్టరు చేత ప్రాసిక్యూషన్‌కి శాంక్షన్ చేయబడినది. 8-12-81 పోలీసువద్ద కంప్లయింట్ లాడ్జ్ చేయబడిన తేది 26-12-82 ఇది 2, 3 సంవత్సరాలలో జరిగిన కార్యక్రమము కాదు. గౌరవసభ్యులు చెప్పినట్లు పాలకవర్గములో వున్న కొంత మంది అధికారులు, సొసైటీలో పనిచేసిన అధికారులు మొత్తము 13 మందిది బాధ్యత అని ఎంక్వయిరీ రిపోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభియోగము పెట్టడం జరిగింది. 13 మంది మీద ప్రాసిక్యూషన్‌కి శాంక్షన్ తీసుకొనడం, పోలీసు దగ్గర కంప్లెయింట్ లాడ్జ్ చేయడం జరిగింది. దీనిలో 15 మంది వున్నారు.

1) శ్రీ కె. సూర్యప్రకాశరావు, పంచాయత్ క్లర్క్
2) శ్రీ కె. వెంకటరాజు, ఎక్స్ డైరెక్టరు

3) శ్రీ పి. జగవలిరావు, ఎక్స్ డైరెక్టరు
4) శ్రీ కె. నూకాలు, ఎక్స్ డైరెక్టరు
5) శ్రీ ఎన్. సుబ్బారావు, ఎక్స్ డైరెక్టరు
6) శ్రీ వి. గోవిందరావు, ఎక్స్ డైరెక్టరు
7) శ్రీ ఎం. సత్యనారాయణ, ఎక్స్ కలెక్షన్ ఏజెంటు
8) శ్రీ ఎం. ముత్యం, ఎక్స్ కలెక్షన్ ఏజెంటు
9) శ్రీ డి. రామారావు. విలేజి ఆఫీసర్
10) శ్రీ డి. వీర్రాజు, సూపర్‌వైజర్
11) శ్రీ గాది పట్టాభిరామయ్య, ఎక్స్ సెక్రటరీ
12) శ్రీ నారెళ్ళ పేరయ్యసెట్టి, ఎక్స్ మేనేజరు
13) శ్రీ పి. అప్పారావు, ఎక్స్ ప్రెసిడెంటు.

శ్రీ ఎ. వాసుదేవ రావు (కోదాడ): ఈ సామాజిక ఆర్థిక వ్యవస్థలో సహకార సంస్థల పాత్ర చాల మహత్తరమైనదని మనకు తెలుసు. అనేక సందర్భాలలో ఈ ఆరోపణలు వచ్చినపుడు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి కేసులోనూ నిష్పక్షపాతముగా వ్యవహరించినప్పటికి ఏ ప్రభుత్వము ఏమీచేయలేదు. మొత్తముగా తీసివేసినా ఫరవాలేదు అనే అభిప్రాయం జనములో వస్తోంది. కనుక ఈ అభిప్రాయాన్ని పోగొట్టడానికి కఠినమైన చర్య చేసుకొనవలసిన అవసరం ఉంది. ఇంతవరకు రాష్ట్రములో వివిధరకాలైన సహకార సంస్థలు యెన్నింటిలోనో ఇటువంటి అభియోగాలు రావడం జరిగింది. వాటిపైన ఏయే చర్యలు ఏవిధంగా తీసుకొన్నారనేది ఈ సభ మేజాబల్లపైన వుంచడానికి అంగీకరిస్తారా? మచ్చుకు జిల్లాకు ఒక గట్టికేసు వారి దృష్టిలో వున్నపుడు వారిని నాసాక్రింద అరెస్ట్ చేసి జైలులో పెడతారా?

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి: లక్ష సహకార సంఘాలు వున్న ఈ సహకార వ్యవస్థలో కేవలం ఒక వర్గానికి, ఒక పార్టీకి సంబంధించిన వారు మాత్రమే కాదు. అన్ని పార్టీలకు చెందినవారు పాలనాబాధ్యతను స్వీకరించి వున్నారు. యెక్కడైనా నిందారోపణ జరిగితే నిష్పక్షపాతముగా విచారణ జరుగుతున్నది. వారు చెప్పిన సూచనలను దృష్టిలో పెట్టుకొని పరిశీలన చేయించి రికార్డు తయారు చేయించి ఇక్కడ పెట్టడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి: ఎక్స్‌ప్రెసిడెంటు ప్రస్తుతం కాంగ్రెసు (ఐ) శాసన సభ్యుడు వి. అప్పారావు గారు. ఆయన పేరును మంత్రిగారు ఆఖరున చెప్పారు. దీనిలో యెన్ని లక్షల నిధులు కైకర్యం జరిగింది? చార్జి షీటు ఫైల్ చేశారా? చేయక

పోతే కారణము ఎమిటి? కాంగ్రెస్ (ఐ) ఎం.ఎల్.ఎ. కను వారిని రక్షించాలని ప్రయత్నం చేస్తున్నారా? అని సూటి ప్రశ్న వేస్తున్నాను.

శ్రీ ఎస్. అమరనాథ రెడ్డి: ప్రభుత్వం యెంత నిష్పక్ష పాతంగా వ్యవహరిస్తున్నప్పటికీ జైపాల్ రెడ్డి గారు నిందారోపణ చేయడం తప్పు అని చెబుతున్నాను? ప్రాసిక్యూషన్‌కు కలెక్టరు పర్మిషన్ తీసుకొని పోలీసు వారికి పంపడం జరిగింది. లాడ్జ్ చేయడం జరిగింది. ఇది కేవలం 78-79 నుండి జరిగిన కార్యక్రమం కాదు. కేవలం ఒకరికి సంబంధించినది అని, ఇందులో ఒకరిదే తప్పు అని నేను అనుకోవడం లేదు. అధ్యక్షా వరుసగా జరిగిన ఈవెంట్స్ చెబుతాను. 17.7.74 నాడు ఫస్ట్ రిపోర్టు బయటకు వచ్చింది. 9-30 a.m.

| | | |
|---|---|---|
| 17- 7-74 | ... | First report of the Joint Registrar. |
| 1-10-74 | ... | Divisional Co-operative Officer ordered enquiry under section 51. |
| 4- 2-75 | ... | Receipt of enquiry report of the Senior Inspector. |
| 28-12-75 | ... | District Co-operative Officer, Kakinada authorised the Deputy Registrar, Ramachandrapuram to conduct enquiry. |
| 29- 5-76 | ... | Ordered inspection under Section 52 and authorised the Taluk Co-operative Officer. |
| 30- 5-76 | ... | Collector, Kakinada referred the matter to Crime Branch of Police, Kakinada for investigation. |
| 11-10-76 | ... | Crime Branch of Police reported that the enquiry was not in depth. |

నేనెందుకు చెబుతున్నానంటే కేవలం ఇది 1979 నుండి జరిగిందని కాని ఈ ప్రభుత్వంలో జరిగిందని కాని, శాసనసభ్యులుగా వారు అయిన తరువాత జరిగిందని కాని కాదు. వారు ఒక్కరే బాధ్యులు కారు. వారు కూడా సంఘానికి అధ్యక్షులుగా వున్నారు. కనుక వారి మీద వచ్చింది కాని మొత్తం పదముగ్గురి మీద ఈ కార్యక్రమం జరిగింది.

I will give all the details.

| | | |
|---|---|---|
| 26-8-78 | ... | Receipt of report of inspection under Section 52. |

| | | |
|---|---|---|
| 24–1–79 | ... | Proposals for procecution sent by the Divisional Co-operative Officer. |
| 26–9–79 | ... | Case referred to the 'Public Prosecutor for opinion. |
| 30–11–79 | ... | Prosecuqutor's opinion is received. |
| 15–1–80 | ... | Referred the matter to P. A. to Collector (Reve) |
| 24–11–80 | ... | Collector (Revenue) opined that no Specific procedure is involved. |
| 9–11–81 | ... | Collector referred the matter to the Registrar of Co-operative Societies regarding posecution. |
| 11–11–81 | ... | Registrar of Co-operative Societies replied to the Collector. |

SRI S. JAIPAL REDDY : I have asked about the charge sheet? Whether charge-sheet has been filed or not?

SRI N. AMARANADHA REDDY : Complaint was lodged with the police on 26-1-82.

శ్రీ ఎన్. జైపాల్ రెడ్డి : ఇది 1974 నుండి 82 వరకూ నడుస్తున్న భాగోతం. పి. అప్పారావు గారు ఇండిపెండెంటుగా వచ్చి తమను తాము రక్షించుకొందామని కాంగ్రెస్ (ఐ)లో చేరారు. అప్పటినుండి ఈ ప్రభుత్వం కావాలని ఆలస్యం చేస్తున్నది అని ఆరోపణ చేస్తున్నాను. ప్రాసిక్యూషన్ శాంక్షన్ అయిన తరువాత కూడా 6 నెలలు అయినా చార్జిషీటు ఇవ్వలేదు. ...

శ్రీ అప్పారావు (రామచంద్రాపురం) : అధ్యక్షా, నా విషయం వచ్చింది కాబట్టి నేను కొన్ని విషయాలు చెప్పాలి. కల్మషం లేని జీవితం నాది. అది ఋజువు చేసుకోటానికి హౌస్ కమిటి వేయండి. నాది తప్పు అని స్వార్థంతో, మోసంతో వ్యవహరించానని రుజువు అయితే నేను ఆనందంగా బ్రహ్మానందంగా రాజీనామా ఇస్తాను. ఇది శాసనసభ్యునికి, మంత్రులకు, ప్రభుత్వానికి సంబంధించింది కాదు. ఇది రాజకీయ కుట్ర. ఈస్ట్ గోదావరి జిల్లా, కోటీశ్వరుల జిల్లా, రామచంద్రాపురం తాలూకాలో ఇది రాజకీయ కుట్ర. ఒక సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోటీశ్వరుడు. వీనిపై పబ్లిక్ ఎంక్వయిరి జరిగింది. ఒక నెల రోజులు చేసారు. ఎంక్వయిరి చేసిన వారు కత్తి

లేకుండా రిపోర్టు ఇచ్చారు. తరువాత హైదరాబాదు నుండి స్పెషల్ పార్టీని తీసుకు వచ్చి విచారణ చేయించారు. అది అయింది. మూడవ ఎంక్వయిరిలో సెంట్రల్ బ్యాంక్ ప్రెసిడెంటు రాయసం గారు రాత్రి ఒంటి గంటకు మా వూరికి జీపు పంపి 15 మందిని రెండు ట్రిప్పులలో తీసుకువెళ్ళి వారికి అన్ని రకాల సౌకర్యాలు కలుగ చేసి ఆ ఆఫీసరుకు 50 వేలు లంచం ఇచ్చి తమ కిష్టమైనట్లుగా రిపోర్టు వ్రాయించారు. ఇలాంటి మహాపాపం చేశారు. దీనిపై విచారణకు హౌస్ కమిటి వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి : 1974 నుంచి 82 వరకూ జరిగిన కార్యక్రమం ఇప్పటికే చాలా కాలాతీతమైంది. విచారణ సెక్షన్స్ 51, 52, ఇంకా వివిధ రకాల సెక్షన్స్ సంబధించి ఎంక్వయిరి జరపడం జరిగింది. 14 మంది మీద కేసుపెట్టడం జరిగింది. ఇప్పుడు వేరే కమిటి అవసరం లేదని భావిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకయ్య నాయుడు (ఉదయగిరి) : మెంబరుపై ఆరోపణ రావడం ఒకటి. దానికి సభ్యుడు సమాధానం చెప్పడం మంచిదే. అప్పారావుగారు సమాధానం చెప్పారు. అలాచెప్పే హక్కు వారికి వుంది. దీని వెనుక రాజకీయశక్తి వుంది. అధికారికి 50 వేలు లంచం యిచ్చి మొత్తం వ్యవహారం నా మీదనెడుతున్నారని ఒక అధికార పార్టీకి చెందినవారు చెప్పారు. ఒక గౌరవ సభ్యుడు మీద ఆరోపణలు వస్తే వారు ప్రత్యామ్నాయ ఆరోపణలుచేస్తే ఈ విచారణకు వారికి సంబంధం లేదని తప్పించుకోవడం మంచిది కాదు. సభ్యులు చెప్పిన విషయాలపై తప్పక విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నాను. శాసనసభ్యుడుగా వున్నప్పుడు కైంకర్యం జరిగిందా శాసన సభ్యుడు కాకముందు కైంకర్యం జరిగిందా అన్న విషయంలో శాసన సభ్యుడు అయిన తరువాత జరగలేదని అన్నారు. ఏమైనా మిస్ ఎప్రొప్రియేట్ చేసిన నిధులపుతిరిగి రాబట్టటానికి వారి ప్రాపర్టీస్‌ను ఎట్టాచ్ చేయడంకోసం ప్రభుత్వం చర్యలు తీసుకున్నదా, లేకపోతే తీసుకుంటుందా ?

8933 Q.— Sri M. Yerraiah Reddy, Shrimati G. Dhana Suryavathi and Shrimati M. Swarajyam: Will the minister for Roads and Buildings be pleased to state:

(a) whether it is a fact that the Government about 15 years back had acquired the Inam lands of Barbers(Nayee Brahmans) bearing S. Nos. 406/1, 406-B/5, 407 and 409/1 situated at Mandapeta village, Alamuru taluk, East Godavari district for the purpose of laying roads and constructing buildings;

(b) whether it is also a fact that neither compensation has been given so far nor the unused land has been returned to them; and

(c) if so, the reasons therefor and the action taken thereon?

A—(a) Yes Sir.

(b) and (c) No, Sir. Compensation was paid to certain persons who could prove their title. In respect of other persons who have to prove their title the amount of compensation was deposited in the Sub-Court, Rajahmundry in 1963. Unused land is not returned as the same is requird by the Government. The persons have been advised by the Sub-Collector, Rajahmundry to claim the amount of compensation from the Court.

## SELLING OF ARRACK BY ARRACK CONTRACTORS IN BLACK MARKET AT WANAPARTHY

70—

9235 Q.— Sri M. jayaramulu: Will the Minister for Excise be pleased to state:

Whether it is a fact that arrack is being sold by the arrack contractors in the black market in the 72 villages of wanaparthy taluk, with the convinace of the Excise Officials and without licence?

A.—No, Sir.

## ARREARS DUE FROM CONTRACTORS OF TODDY AND ARRACK SHOPS IN A. P.

71—

9025 Q.—Sri D. China Malliah : Will the Minister for Excise be pleased to state :

(a) the total amount of arrears due from the mustajars (Contractors) of Toddy and Arrack shops in Andhra Pradesh;

(b) since how long the amount is due ?

(c) the reasons due to which they have fallen into arrears; and

(d) the time required to recover the amount of arrears?

A.—(a) Rs. 1,116.53 lakhs at the end of the December 1981

(b) The oldest item of dues in the said total amount, relate to 1947-48.

(c) Prior to 1973, several benami bidders participated in excise auctions which were conducted without insisting upon production of their solvency and property certificates and hence arrears to the tune of Rs. 407.88 lakhs accrued up to 1972-73 excise year. From the excise year 1973-74, solvency certificates are being insisted upon from intending bidders but the arrears were accumulated on account of the imposition of penalty levied on short drawn MGO., penalty for illicit tapping, penalty due to resultant loss on account of shop being reauctioned for non-payment of rentals, contraveni ng the major provisions of the Rules in force etc. and as contractors are filing W. Ps. Suits and I. PS.

(d) It is not possible to fix exact time for recovery of arrears and instructions have been issued by the Excise Commissioner to all Excise officers to launch a special drive to recover arrears under the provisions of the Revenue Recovery Act.

## SELLING OF SENDHI IN BLACK MARKET IN TANDUR TOWN

72—

8613 Q.—Sarvasri M. Yerriah Reddy, M. Omkar, N. Raghava Reddy, A. Laxminarayana and Smt. M, Swarajyam : Will the Minister for Excise be pleased to state :

(a) whether it is a fact that the sendhi shops in Tandur town of Ranga Reddy district have not been put to public auction for the year 1980-81;

(b) whether it is also a fact that the sendhi is being sold in black market with the connivance of Excise Officials ; and

(c) if so, the reasons therefor and the action thereon ?

A.—(a) Yes Sir,

(b) No Sir.

(c) The Tandur town toddy shops were originally put to public auction for the excise year 1980-81 on 30th September 1980 but

owing to lack of time on that day, the auction was postponed to 1st October 1980. The shops were not actioned even on 1st October, 1980 as there was a petition from the tappers pending before the Commissioner of Excise for allotment of shops to T.C S. The Commissioner of Excise rejected the request of the tappers on 21st October, 1980 and thereafter the shops were notified for auction on 3rd November The auction scheduled to be held on 3rd November 1980 was also not held as in the meanwhile a revision petition was filed by the tappers. During the period of examination of the Revision stay was ordered by Government and ultimately orders were issued vacating the stay and the shops were leased out for the remaining period from 10th August 1981 to 30th September 1981, after calling limited tenders, in favour of highest tenderer for an amount of R , 1,05,000.

## COMMUNITY IRRIGATION WELLS SANCTIONED IN A. P.

73—

4876 (T) Q.—Sri China Mallaiah : Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) The district-wise number of community irrigation wells sanctioned in Andra Pradesh:

(b) whether sanctions are given for such wells for the benifits of persons other than Backward Classes, Scheduled Castes and Scheduled Tribes; if so the particulars thereof ;

(c) the number of wells that are nearing completion ; and

(d) whether cement rings, motors and oil engines have been fixed in the case of those which have been completed and the value of the same ?

A.—(a) The number of community irrigation wells sanctioned district-wise in Andhra Pradesh is given hereunder :

| | | | |
|---|---|---|---|
| Srikakulam | 147 No. | Vijayanagaram | 68 Nos. |
| Visakhapatnam | 112 ,, | East Godavari | Nil ,, |
| West Godavari | 400 ,, | Krishna | 340 ,, |
| Guntur | 13 ,, | Guntur | 13 ,, |
| Nellore | 405 ,, | Ongole | 1303 ,, |
| Cuddapah | 448 ,, | Kurnool | 973 ,, |
| Anantapur | 81 ,, | Chittoor | 324 ,, |

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 78 ,, | Medak | 622 ,, |
| Nalgonda | 595 ,, | Mahabubunagar | 383 ,, |
| Nizamabad | 233 ,, | Warangal | 780 ,, |
| Karimnagar | 98 ,, | Adilabad | 311 ,, |
| Khammam | 45 ,, | | |

(b) Most of the wells are sanctioned for the benefit of Backward Classes, Schedule Castes and Scheduled Tribes only and preference was given wherever co-operative farming societies existed.

(c) The number of wells nearing completion district-wise is given hereunder :

| | | | |
|---|---|---|---|
| Srikakulam | 71 Nos. | Vizianagarm | 5 Nos. |
| Visakhapatnam | 14 ,, | East Godavari | Nil |
| West Godavari | Nil | Krishna | 15 ,, |
| Guntur | Nil | Nellore | 227 ,, |
| Ongole | 328 ,, | Cuddapah | 37 ,, |
| Kurnool | Nil | Anantapur | Nil |
| Chittoor | 12 ,, | Hyderabad | 18 ,, |
| Medak | 138 ,, | Nalgonda | Nil |
| Mahabubnagar | Nil | Warangal | 69 ,, |
| Karimnagar | 2 ,, | Adilabad | Nil |
| Khammam | 19 ,, | | |

(d) All the completed wells are fixed either with cement rings or constructed with stone or brick mesonary as per site conditions. The oil engines or motors are not fixed for all the completed wells.' This aspect is concerned to Project Authorities of Rural Development. The most of the C. I. wells are taken up with the funds provided by them. The Panchayati Raj Department is only the executing agency in respect of construction of C.I. wells only and concerned project authorities have to take action for providing motors or oil engines with pump sets.

## SEPARATE GRAM PANCHAYAT FOR THIPPAYAPALLI IN MAHABOOBNAGAR DISTRICT.

74—

9349 Q. — Sri M, Jayaramulu : Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) whether it is a fact that five villages with a population of 2,500 constituting Thippayapalli village Panchayat are situated far away from one another : and

(b) whether there is any scheme with the Government to divide these into two Panchayats ?

74—

6349 A. —(a) There is no separate Gram Panchayat in the name of Thippayapalli in Mahabubnagar, Budidipadu Gram Panchayat consists of four villages including Thippayapalli village and the total population of the Gram Panchayat as per 1971 Census is 1847. The distance from one village to another is not more than five kilometres approximately.

(b) No such proposal is pending,

TAKING OVER OF OPERATION FLOOD II IN SRIKAKULAM DISTRICT BY THE STATE GOVT.

75—

9211 Q. — Sri V. Narasimha Rao : Will the Minister for Animal Husbandry be pleased to state·

(a) whether it is a fact that State Government have taken Operation Flood II in Srikakulam district.

(b) when it will be commenced and the amount to be spent in this regard.

(c) number of districts covered in Operation Flood II; and

(d) whether this scheme will give any economic support to the Scheduled Castes and Scheduled Tribes ?

75—

9211 A. — (a) Yes, Sir.

(b) The Operation Flood-II Progromme in Srikakulam district has already commenced. The amount to be spent in Srikakulam district is expected to be about Rs. 97.00 lakhs spread over a period of 7 years as per the proposals sent to Indian Dairy Corporation.

(c) 16 Districts in A.P

(d) Yes, Sir.

## ACTION TAKEN ON MEMORANDUM SUBMITTED BY THE TOBACCO GROWERS ASSOCIATION

76—

9069 Q. — Sarvasri K. Satyanarayana, M. Omkar, Smt. G. Dhana Suryavathi and Smt. Mallu Swarajyam : Will the Minister for Agriculture be pleased to state :

(a) whether the Government received a memorandum in the month of December, 1981 from the Andhra Pradesh Tobacco Growers Association Regd. No. 82/1981;

(b) if so, the contents, and

(c) the action taken thereon ?

A. — (a) Yes, Sir,

(b) and (c) The Government have examined the requests of the Tobacco Growers such as supply of seedlings, fertilizers, pesticides coal and payment of remunerative prices, and they have taken action for getting better prices for the growers by convening several meetings with all concerned. The Government will take advance action in respect of other requests for the ensuing crop season.

## RESTRICTION ON STORAGE OF RICE BY WHOLESALE DEALER AT ANAKAPALLI

77—

9229 Q, — Sri K. Govinda Rao : Will the Minister for Labour and Civil Supplies be pleased to state :

(a) whether it is fact that instructions have been issued by the State Government in its G. O. Ms. No. 49, dated 7 th December, 1981 and G. O. Ms. No. 488 (Food and Agriculture) Department, dated 5 th December, 1981 restricting the quantity of rice to be stored by any wholesale dealer at not more than 250 bags of rice at a time at Anakapalli, Visakhapatnam district; and

(b) if so, the reasons for issuing the said G. O, ?

A. — (a) Yes, Sir. The Control Order is in force all over the State.

(b) This Control Order has been issued to maintain free availability of open market rice at fair price throughout the State, as a dehoarding measure, as advised by the Central Government.

## NON - COMPLETION OF FIELD CHANNELS UNDER PULLOOR ANICUT ACROSS BUGGAVAGU

78—

6823 Q. — Sri B. Sitaramaiah: Will the Minister for Minor Irrigation be pleased to state :

(a) whether it is a fact that even half of the total ayacut proposed under Pulloor anicut across Buggavagu is not brought under cultivation;

(b) whether it is also a fact that field channels are not completed even though anicut was completed 15 years back; and

(c) if so the reasons therefor ?

A.—(a) and (b) Yes, Sir.

(c) The scheme relating to construction of anicut across Buggavagu near Pulloor (village) was orginally taken up to irrigate 2,000 acres of ayacut (i.e. 1,200 acres under L.F. and 800 acres under R.F. Channels). The R.F. Channel was excavated to its complete length and the L.F. Channel was excavated to a length of 256.00 chains as against a proposed length of 389.00 chains. The balance of 133 chains could not be excavated due to objection raised by the ryots. The construction of field channels was not provided for in the sanctioned estimate. However, an estimate amounting to Rs. 7,000 has been sanctioned later in the year 1974 for excavating field channels. The ayacut to the extent of channel excavate is being served by the field channels excavated in 1974. The shortfall in ayacut is due to economic backwardness of ayacutdars who are tribals. The consent of the ayacutdars for excavation of field channels was not obtained, since land compensation for field channels is not payadle.

## IRRIGATION PROGRAMME IN PASUPULA VILLAGE IN MAHABOOBNAGAR DISTRICT

79—

8902-(D) Q.—Sarvasri M. Jayaramulu and K. Veera Reddy: Will the Minister for Ground Water be pleased to state :

(a) Whether it is a fact, that an amount of Rs. 90 lakhs has been sanctioned for the Lift Irrigation Programme in Pasupula village, Atmakur Taluk of Mahabubnagar district; and

(b) the stage at which the programme stands at present ?

A.—(a) No, Sir.

(b) The detailed investigation is completed and estimate is under technicle scrutiny in the A.P. State Irrigation Development Corporation.

## SUPPLY OF NYLON YARN TO THE VICTIMS OF VEMULAKOTA VILLAGE, ONGOLE DISTRICT IN 1979.

80—

9116 Q.—Sri Poola Subbaiah : Will the Minister for Fisheries be pleased to state :

(a) whether it is a fact that nylon yarn was supplied to the cyclone victims of Vemulakota village, Markapur taluk, Ongole district in 1979 ;

(b) whether it is also a fact that notices are served to the victims for return of 50% of the nylon supplied to them ;

(c) whether it is a fact that Memorandum dated 16th December, 1981 was sent to Honourable Minister (Fisheries) for waiver of the amount by the Fishermen Co-operative Society, Vemulakota, Prakasam district ; and

(d) If so, the action taken ?

A—(a) Yes, Sir. 330 Kgs. of nylon yarn valued at Rs. 35,569 12 was supplied to 49 fishermen on 50% subsidy and 50% loan basis. The 50% loan amount is repayable to the Andhra Pradesh State Financial Corporation, Hyderabad for which the beneficiaries have executed loan documents to the Andhra Pradesh State Financial Corporation.

(b) Yes, Sir, Action has already been taken by the Fisheries Department for colleetion of loan portion from the beneficiaries.

(c) No, Sir. No such memorandum appears to have been received.

(d) Does not arise.

## BUSINESS OF THE HOUSE

MR. DEPUTY SPEAER ; We will now go to matters under Rule 329.

శ్రీ జి. లచ్చన్న :— ఒక చిన్న పాయింటాఫ్ ఆర్డరు. ఇపుడే నాకు ఒక లెటర్ యిచ్చారు. నేను, నారాయణ స్వామి గారు అర్ధ గంట డిస్కషన్‌కు మూడు సబ్జెక్ట్సు మీద అడిగాము అది డిసలౌ అని అన్నారు. దానిలో ఆఖరి వాక్యములో

Discussion will arise under Rule 70 out of an answer to a question.

అని అన్నారు. ఇది డెవల్యూషనా లేకపోతే అలా చేసినట్లా ? నాకు అర్థము కావడం లేదు. రిప్లయిని బట్టి వ్రాసిన మ్యాటర్....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :- క్వశ్చన్స్ తీసుకొన్నపుడు మీకు చాన్స్ ఇస్తాము.

శ్రీ జి. లచ్చన్న :- నేను యిచ్చిన నోటీసును అర్ధగంట డిస్కషన్‌కు కాకుండా క్వశ్చన్‌గా మీరు కరెక్ట్ చేశారా అనేది ఇందులో స్పష్టంగా లేదు. నేను

I have asked for a discussion on the Backward Classes Committee Report. Preparation of schemes of Government for lifting 4 lakhs of people from the poverty line-

అనే అనౌన్స్‌మెంట్ ఒకటి అధికార రీత్యా వచ్చింది. ఈ మూడింటిని గురించి అర్ధగంట చర్చించుటకు గాను మేము అడిగాము. ప్రశ్నకు సమాధానంగా రావచ్చని ఇందులో ఒక వాక్యం వుంది. అది ప్రశ్నగా తీసుకున్నారా మీరు ?

MR. DEPUTY SPEAKER :Rule 70 says that the Speaker may allow half-an-hour in a week, viz., Monday, Wednesday and Friday for a discussion on matters of urgent pnblic importance...

10-30 a.m. శ్రీ జి. లచ్చన్న : ఈ బాక్‌వర్డ్ క్లాస్ వెల్‌ఫేర్ కమిటీ రిపోర్టుమీద క్వచ్చన్సు రూపంలో ఏ విధంగా మంత్రిగారు అన్సర్ చేస్తారో తెలియదు. దానిమీద చర్చ పెట్టండి అని నోటీసు యిస్తే దానిని ప్రశ్న రూపంలో ఏ విధంగా మారుస్తారు ?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : అది రిజల్యూషన్ క్రింద పెట్టాలి కాని రూలు 73 క్రిందకు రాదు

శ్రీ జి అప్పన్న : ఆ ప్రకారంగా సంసేని లెజిస్లేచర్ సెక్రటేరియట్ వారు దానిని ఎడ్‌మిట్ చేసుకునే ఆచారం లేదా? అది రిజెక్ట్ చేసేదే యీ సెక్రటేరియట్‌లో ఉందా? 4 సంవత్సరాల నుంచి దీనిమీద యిక్కడ చర్చ జరగలేదు?

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : నాది ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్. మొన్న నేను శాసన సభకు బాడ్జితో వస్తే అట్లా పెట్టుకుని రాకూడదన్నారు. కాని యీ రోజు శాసనసభ సిబ్బంది బ్లాక్ బాడ్జి పెట్టుకుని వచ్చారు. అందుకు కారణం ఏమిటో సభకు తెలియజేస్తారా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఉద్యోగులు ఏదో నిరసన దినం పెట్టుకున్నారు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : ప్రభుత్వం పట్ల నిరసనా? లేక యిక్కడ మెంబర్సు పట్ల నిరసనా?

శ్రీ ఎం. ఓంకార్ : ప్రభుత్వం ఒక పాలసీ ప్రకటించింది. ఆ పాలసీ ఏమిటంటే రిటైర్ అయితే తిరిగి ఎక్స్‌టెంషన్ యివ్వకూడదనేది ఆ పాలసీ. ఎందుకంటే ప్రమోషన్ ఛాన్సులు క్రింద ఉన్న ఉద్యోగులకు లేకుండా పోతాయి కాబట్టి ఆ పాలసీ పెట్టారు. కాని మన లెజిస్లేటివ్ కౌన్సిల్ జాయింటు సెక్రటరీ అంగురాజు పట్ల మాకు సదభిప్రాయమే ఉంది. కాని ఆయనకు జాయింటు సెక్రటరీగా రెండుసార్లు ఎక్స్‌టెంషన్ చేయడం జరిగింది ఈ లెజిస్లేచర్‌లో ఉన్న సెక్షను ఆఫీసర్ల ప్రమోషన్ ఛాన్సులు దృష్టిలో పెట్టుకొని చేసిఉంటే బాగుండేది. ఎందుకంటే వారికి ప్రమోషన్‌లు తక్కువగా ఉన్నాయి.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు : నా ధర్మసందేహం విషయం ఏమిచేసారు?

MR. DEPUTY SPEAKER : It is a matter concerning the Secretariat of our Assembly.

SRI M. VENKAIAH NAIDU : The House is also very much concerned. If some body comes with black badges, we will be curious to know...

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : వెంకయ్యనాయుడు గారు చెప్పిన విషయాల మీద ఆలోచన చేసాము.

శ్రీ జి. లచ్చన్న : ఓంకార్‌గారు చెప్పిన విషయాల మీద కూడా సమాధానం చెప్పలేదు.

MR. DEPUTY SPEAKER : That is right. That will be looked into.

MATTER UNDER RULE 329 :

re : Misbehaviour of a Constable, who was on Sentry duty at Sub-Jail, Challapalli, Krishna district towards the people of the neighbouring houses.

శ్రీమతి జి. ధనసూర్యాపతి : (అధ్యక్షా) కృష్ణాజిల్లా, దివి తాలూకా చల్లపల్లిలో ది. 1-7-1982న రాత్రి 1-30 ప్రాంతంలో బి.వి. రాఘవయ్య అనే 803 నెంబరుగల పోలీసు కానిస్టేబులు తప్ప తాగి దగ్గరలో ఉండే పోలీసు స్టేషన్ దగ్గర సబ్ స్టేషను పెట్టినపుడు రెండువందల ఇళ్ళు ఉన్నాయి కాబట్టి ఆ సెంటర్‌లో సబ్‌స్టేషన్ పెట్టడం జరిగింది. అక్కడ ఉండే ఆ కానిస్టేబుల్ త్రప్ప త్రాగి తలుపులు పగల గొట్టి స్త్రీలను బయటకు లాగి మగవారిని కూడ తీసుకువెళ్ళి పోలీసు స్టేషనులో కొట్టడం జరిగింది. ఇట్లాగ యీ పోలీసువారు యెందుకు చేస్తారు ? ప్రజల రక్షణ కోసము యీ సబ్ స్టేషన్ పెడితే అటువంటి స్టేషన్‌లోని పోలీసులు ఈ స్త్రీలను తీసుకొనిపోయి అన్యాయంగా అక్రమంగా వారిని దెబ్బలు కొట్టడం జరిగింది. ఈ విధంగా గ్రామాలతో స్త్రీలపై మానభంగాలు, గృహదహనాలు అమానుషంగా జరుగుతున్నాయి. ఇపుడు యీ పోలీసు కానిస్టేబుల్‌ను సస్పెండు చేయాలని కోరుతున్నాను. ఇక ముందు పోలీసు స్టేషన్ను పరిధిలో యిటువంటి అక్రమాలు జరగకుండా మంత్రులు చూస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ సి. జగన్నాధ రావు : గౌరవ సభ్యురాలు చెప్పిన ప్రకారం 802 నెంబరు గల పోలీసు కానిస్టేబుల్ చల్లపల్లి పోలీసు స్టేషన్‌లో 1-7-1982 రోజున రాత్రి 11 గంటల నుంచి పోలీసు డ్యూటీపైన స్టేషన్‌లో ఉన్నారు. అతను తప్ప త్రాగిన మాట యదార్థం. తరువాత అతని తల్లి, అతని సోదరుడు మురళీకృష్ణ అనే వ్యక్తిని వారి యిల్లు తలుపుతట్టి వారిని పోలీసు సేషన్‌కు తీసుకొని వెళ్ళి దెబ్బలు కొట్టిన మాట యదార్థము. దాని తరువాత ఈయన తమ్ముడు రామమోహనరావును ఆయన భార్యను పోలీసు స్టేషన్‌లో కొట్టడం జరిగింది. దానిమీద తక్షణమే చర్య తీసుకోవడం జరిగింది. ఆ కానిసేబుల్‌ను సస్పెండు చేయడంకూడా జరిగింది. ఆ కానిస్టేబుల్ మీద ఒక కేసు నమోదుచేసి చర్య తీసుకుంటున్నామని మనవి చేస్తున్నాను.

CALLING ATTENTICN MATTERS :

re : Atrocities committed on the Harijans of Krishnamasettipalle, Giddalur Taluk on 1-7-1982.

శ్రీ సి. జగన్నాధరావు : అధ్యక్షా, 15-6-82 తేదీన, కిష్టంపల్లికి చెందిన ఒక లారీ డ్రయివరు లారీ అసోసియేషన్ పనివారు ప్రార్థనలు చేస్తూ ఆంజనేయ స్వామి విగ్రహం తీసుకొని వచ్చి దానిని ప్రతిష్టించారు. ప్రతి శనివారం లారీ డ్రయి వర్లు వేదిక క్రింద నేలపై నిలబడి శంకరయ్య అనే పూజారి ద్వారా పూజ జరిపించి కొబ్బరికాయలు కొట్టేవారు. కొంతమంది హరిజనులుకూడా ఆ విగ్రహాన్ని దర్శించారు. మిగతా అన్ని రోజుల్లోను భక్తులు విగ్రహం వున్న వేదిక నేలపై నిల్చుండేవారు. 26-6-82 న శనివారం కావడంతో కిష్టంపల్లికి చెందిన కొందమంది హరిజనులు దేవాలయానికి వచ్చారు. కొబ్బరికాయలు కొట్టడం విషయంలో లారీపనివారు, హరిజన్లు తిట్టుకున్నారు. ఈ వార్త తెలిసిన గిద్దలూరు పోలీసు సబ్ ఇన్స్పెక్టరు తహసీల్దారు సమక్షంలో గిద్దలూరు వద్ద ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఉభయపక్షాల ప్రజలు ఆ సమావేశానికి హాజరయ్యారు. పూజారి ఉన్నప్పుడు కులం, సంప్రదాయాలతో సంబంధం లేకుండా భక్తులు. క్రింద నిలబడి ప్రార్థనలు చేసి ఆ తరువాత కొబ్బరికాయ లను కొట్టడం కోసం పూజారికి ఇవ్వాలి. అంతేకాని విగ్రహం ప్రతిష్టించబడిన వేది కను ఎక్క కూడదని ఆ సమావేశంలో నిర్ణయించారు. దీనికి ఉభయ వర్గాల వారు ఒప్పుకొని వెళ్ళిపోయారు.

1-7-82 తేదీన లారీ పనివారు క్రింద నిలబడి పూజారి సమక్షంలో పూజ జరిపిస్తూండగా, కక్ష పెట్టుకున్నట్లుగా కొంతమంది హరిజనులు ఇరు పక్షాల మధ్య జరిగిన అవగాహనకు విరుద్ధంగా వేదికపై ఎక్కుతామని కోరారు. ఈ హరిజనులు క్రిందటి పంచాయితీ ఎన్నికల తరువాత పరస్పర విరోధాలు గల ఆ గ్రామనికి చెందిన, కొందరు రెడ్ల ప్రేరేపణతో ఆ విధంగా కోరడం జరిగింది. ఇందుకు లారీ పనివారు అభ్యంతరం తెలుపగా, హరిజనులు కర్రలతో వచ్చి లారీ పనివారిపై దాడి చేశారు. ఫలితంగా ముగ్గురు లారీ పనివారికి రక్తం వచ్చేలా గాయాలు తగిలాయి. ప్రతీకారంగా, లారీ పనివారు హరిజనులను వెంట తరిమి ముగ్గరిని కొట్టారు పోలీసులు 91/82, 92/82 క్రయిం నెంబర్లల కేసులు రిజిస్టరు చేశారు. అవి దర్యాప్తులో ఉన్నాయి. శాంతి భద్రతలు కాపాడటానికి ఆ రోజు నుండి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

2—7-82న మార్కాపూర్ ఎస్. డి. పి. ఓ., ఆర్. డి. ఓ. ఆ గ్రామానికి వెళ్ళి విచారణలు జరిపారు. క్రింవటి పంచాయతి ఎన్నికల తరువాత స్థానికంగా కలిగిన అభిప్రాయ భేదాల వల్ల మాత్రమే ఈ సంఘటన జరిగిందని, కులప్రాతిపదికపై ఏ హరిజనుని ఇబ్బంది పెట్టడం జరగలేదని విచారణలలో తేలింది. బందోబస్తు ఏర్పాట్లు చేసిన తరువాత గ్రామంలో పరిస్థితి ప్రశాతంగా వుంది.

3—7—82న గిద్దలూరు తాలూకా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు ఎదుట క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్ 107వ విభాగం క్రింద ఉభయ పర్గాలపైన 93,94/82 క్రయిం నెంబర్లలో వరుసగా 35 మంది హరిజనుల పైన, 33గ్గురు లారి పని వారిపైన సెక్యూరిటీ ప్రొసీడింగులు ఆరంభించబడ్డాయి 5-7-82న రెండు కేసులకు ఎం. సి. 17, 18/82లో గిద్దలూరు ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు నమోదు చేశారు. ప్రతివాదులు హాజరు కావడానికి కేసులు 22.7.82కి వాయిదా వేయబడ్డాయి.

శ్రీ డి. మునుస్వామి - అధ్యక్షా, గౌ. మంత్రిగారు చెప్పిన సమాచారం నాకు చాల ఆశ్చర్యం కలిగిస్తోంది. 1.7.82 ఏకాదశి పండుగ రోజున ఆంజనేయ స్వామి దేవాలయానికి కొబ్బరికాయలు కొట్టడానికి వెడితే, వారిని ప్రవేశించనివ్వకుండా, వారి తలకాయలు పగుల గొట్టారు. ఎనిమిది మంది హరిజనులను హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేశారు ఇది కేవలం కుల ప్రాతిపదికపై జరిగినటు వంటిది కాదని మంత్రి గారు చెబుతున్నారు. ఇది కుల ప్రాతిపదికపైనే జరిగిందని, నేను రుజువు చేస్తున్నాను. కేసు రిజిస్టరు చేశారు. ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు ఎదుట పిలిచారు. ఏదో అమోదించారు అని వారు చెబుతున్నారు, ఇదంతా తరువాత జరిగి వుండవచ్చు. కాని, అక్కడ హరిజనులను చిదకబాదారు. ఈ రోజున కూడా కృష్ణపల్లి గ్రామానికి చెందిన హరిజన విద్యార్థులు గిద్దలూరు పాఠశాలకు పోవడానికి భయపడుతున్నారు. పోలీసు రిపోర్టును ఆధారం చేసుకుని మంత్రిగారు సమాధానం చెప్పడం మాకు నచ్చ లేదు. మంత్రిగారు నేరుగా ఆ గ్రామానికి వెళ్ళి, అక్కడ జరిగినదేమిటో గమనించి, విచారించినట్లయితే నిజం తెలుస్తుందని నేను చెబుతున్నాను. అక్కడ వున్న లారి అసోసియేషన్‌లో సుమారు ఆరుమంది పెద్దలు వున్నారు వీరంతా యీ రోజుకు కూడా హరిజనులను బాధిస్తున్నారు. అక్కడ వీరికి యింత ధైర్యం ఎక్కడ నుంచి వస్తున్నదనేది గమనిస్తే—శ్రీమతి వెంగిమ్మ అనే వ్యక్తి వారికి ఆర్థిక సహాయం చేస్తున్నది. హరిజనులపై గూండాలను పంపడం జరుగుతున్నది. హరిజనులను హింసపెట్టె ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేను మంత్రిగారికి మనవిజేసేదేమంటే దయచేసి ఆ గ్రామానికి క్యాంప్ వేసుకోండి. అక్కడికి వెళ్ళండి. వున్న విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించండి. పరిశీలించిన తరువాత తప్పు ఎవరిదో తెలుస్తుంది. ఇంకొక విషయం. ఒక హరిజన గర్భిణి స్త్రీ శ్రీమతి లింగమ్మ అనే ఆమె దేవునికి టెంకాయ కొట్టడానికి వెడితే ఆమెను త్రోసిపారేశారు. ఆమె కిందపడి పోయింది. ఒక గంటకుపైగా స్పృహకోల్పోయింది. వెనక కాస్ట్ విషయ మేమీ లేదంటున్నారు. పంచాయితీ కక్షలు కారణమంటున్నారు. నిజమేమిటో స్వయంగా వెళ్ళి పరిశీలించమని నేను మంత్రిగారికి మనవిజేస్తున్నాను. మీరు వెంటనే అక్కడ శాంతి భద్రతలను నెలకొల్పండి, వారిని శిక్షించండి. ఈ అత్యాచారాలు చేసే వారిని కఠినంగా శిక్షించండి. ఆవిధంగా అత్యాచారాలు చేసే

వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లనే రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్నవి. పోలీసు రిపోర్టుపై ఆధారపడి మీరు చేస్తే, ఇంకా హరిజనులపై తీవ్రంగా అత్యాచారాలు జరిగే అవకాశం వుంది. ఆ గ్రామానికి చెందిన హరిజనులు అనేకమంది సర్వే డిపార్ట్‌మెంటులో క్లాస్-4 ఎంప్లాయీస్‌గా వున్నారు. చదువుకుని క్లాస్-4 ఎంప్లాయీస్‌గా పనిచేస్తూ, ఎప్పుడైనా వారు తమ గ్రామానికి వెడితే, వారిపై కక్షతో హైదరాబాదులో పనిచేస్తున్న వారిని కూడా కేసులలో ఇరికించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పోలీసు వారు ఇచ్చిన రిపోర్టుపై ఆధారపడి చర్య తీసుకోవడం వలన న్యాయం జరుగదు. ఈ అత్యాచారాలు యింకా మితిమీరిపోతాయి. ఇందులో చాలామంది వున్నారు. వి. నాగరాజు, వి. సుబ్బారావు, వి. నాగేశ్వరరావు హాస్పిటల్‌లో యింకా వున్నారు. కుట్లువేసి, మొన్న డిస్‌చార్జి చేసినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా సత్యం అనే లారీ డ్రైవర్, డ్రైవర్ లాలాబాషా, డ్రైవర్ పిచ్చిరెడ్డి, డ్రైవర్ నాగిరెడ్డి డ్రైవర్ బాలవెంకటరెడ్డి ఈ వెంగమ్మ నాయకత్వం కింద యీ గ్రామంలో దౌర్జన్యం జరిపిస్తున్నారు. మంత్రిగారు చదివిన దానిలో ఆవివరమేమి లేదు. తమరు విచారించండి. కాకపోతే, టాప్‌మోస్ట్ పోలీసు అధికారిని పంపించండి. ఏమిచేసినా, అత్యాచారాలు అరికట్టాలంటే అవి చేస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకున్నప్పుడే అవి తగ్గుతాయి. ఈ మధ్య పార్లమెంటులో కేంద్ర హోం మంత్రిగారు భద్రతా మండలుల ఏర్పాటు గురించి ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందో, లేదో తెలియదు. భద్రతా మండలుల ఏర్పాటు చేసినప్పుడు ఆ మండలులలో ఎవరు వుంటారు? అనే విషయం గమనించాలి. కేంద్ర హోం మంత్రిగారు పార్లమెంటులో చేసిన స్టేట్‌మెంట్ పత్రికలలో వచ్చింది. మీరు స్వయంగా విచారించండి. వెళ్ళి చూడండి. చూసిన తర్వాత, ఎవరు తప్పు చేశారో సిద్ధయిస్తే బాగుంటుందని మీ దృష్టికి తీసుకువస్తూ, యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

శ్రీ బి. మచీందర్‌రావు :— మంత్రివర్యులు చదివిన రిపోర్ట్ బట్టి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తీసుకువచ్చిన తరువాత హరిజనులు పూజ చేసుకోడానికి అవకాశం లేకుండా చేశారని హరిజనులను వేదికపైకి రాకుండా చేశారని అర్థమవుతుంది. తరువాత లారీ యజమానులు నౌకర్లతో హరిజనులను కొట్టించడం జరిగింది. బాగా దెబ్బలు తగిలాయి గాయపడిన వారికి ప్రభుత్వం ఏమీ సహకారం ఇచ్చినట్టు లేదు. కఠిన చర్యలు తీసుకున్నట్లులేదు. పంచాయితీ ఎన్నికల సమయంలో విభేదాలు వచ్చాయని అన్నారు. హరిజనులు పోటీ విరమించుకోవాలని ప్రయత్నం చేసారు. పోటీ జరిగి వారు నెగ్గిన తరువాత అక్కడ ఏప్పుడైనా అత్యాచారాలు జరుగవచ్చునని గమనించి ఎస్.పి. కాని ఇంకా పెద్ద అధికారులు వెళ్ళి శాంతిభద్రతలు రక్షణకు చర్యలు తీసుకోవలసి ఉంది. మునిస్వామి గారు చెప్పినట్లు ఉప ముఖ్యమంత్రి గారే వెళ్ళి చూస్తే

సక్రమంగా ఉండేది. కేంద్ర ప్రభుత్వంవారు గ్రామాలవారీగా భద్రతా మండలాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అది ఏవిధంగా చేస్తారో తెలియదు.

శ్రీ పి. సుబ్బయ్య:— ఇక్కడ ముఖ్యమైనవి—ఒకటి, ఈ ఘటన ఆంజనేయ స్వామి వద్ద టెంకాయి కొట్టడానికి హరిజనులుపోతే మీరు కొట్టడానికి వీలులేదని అంకమ్మ ప్రోత్సాహంతో వారిని కొట్టడం జరిగింది. ఆంజనేయస్వామిని తీసుకు రావడంలో హరిజనులు కూడా చందాలు ఇచ్చారు. అందులో భాగం వారికి ఉంది. టెంకాయి కొట్టడానికి వెడితే తలలు పగలడం అన్యాయం. దీనిపై చర్య తీసుకోవాలంటే తీసుకున్న చర్యలు ఏమీ లేవు. ఇది రెండవది. మీ రిపోర్టు ప్రకారంగానే తీసుకున్న చర్యలు నామకార్థంగా ఉన్నాయి. ఇక మూడవది—ఇప్పటికి అక్కడ టెన్షను కొనసాగుతోంది. హరిజనులు కనిపిస్తే కొడుతున్నారు. మీరు టెంకాయి కొట్టడానికి వచ్చేవారా అని బెదిరిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో అక్కడ శాంతి నెలకొల్పాలి. హరిజనులకు కూడా దేవుని వద్దకు పోయి టెంకాయి కొట్టుకునే స్వేచ్ఛ కావాలి. ఇందుకై ముద్దాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అక్కడ శాంతిభద్రతలు నెలకొనాలంటే ఐ. జీ. పి కాని మంత్రిగారు కాని వెడితే మంచిది. అక్కడ పరిస్థితులు వారికే కనిపిస్తాయి. ఒక్కచోట జరిగిందే మరొకచోట, తరువాత అనేక చోట్ల జరగడానికి కారణం అవుతుందని సరైన చర్య సకాలంలో తీసుకోకపోతే, మేము వెడితే వారు తన్నుతారని వారందరూ ఏకోన్ముఖంగా చెబుతున్నారు. హరిజనులకు పూజ తీసుకునే హక్కు లేకుండా చేయడం సెక్యులరిజం అవుతుందా అని అడుగుతున్నాను. టెంకాయి పగలకొట్టడానికి వెడితే తలలు పగిలాయి.

శ్రీ సి. జగన్నాధరావు : 1-7-82 న ఇది జరిగింది. తక్షణమే ఇందుకు సంబంధించి సర్కిల్ ఇనస్పెక్టరు వెళ్ళి విచారణ చేసారు. హరిజనులకు సంబంధించిన వ్యవహారం కనుక వారికి అన్యాయం జరిగే అవకాశం ఉంది కనుక సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసరు, ఆర్‌డివో వెళ్ళి విచారణ చేసారు. తరువాత కేసు నమోదు చేసారు.

శ్రీ పి. సుబ్బయ్య :— ఎవరిని అరెస్టు చేయలేదు.

శ్రీ సి. జగన్నాధరావు :— సబ్ డివిజనల్ పోలీసు ఆఫీసరు వెళ్ళి చూసి వచ్చిన తర్వాత కొంతమంది లారీ డ్రైవర్లపైన కేసులు నమోదు చేసారు. ఇది ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేటు, మార్కాపూర్ వద్ద నడుస్తున్నాయి. హరిజనుల పట్ల పక్షపాత వైఖరి అవలంబిస్తున్నట్లు చెబుతున్నారు కాని ఏదైనా స్పెసిఫిక్‌గా నాకిస్తే చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. పోలీసు అధికారులు మాత్రమేకాక రెవిన్యూ అధికారులు కూడ వెళ్ళి వచ్చిన తరువాత పాత కక్షలు కారణం అనిచెప్పారు. ఇంకా

ఏదైన అనుమానం ఉంటే చర్య తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాను. నేరస్థులను ఏ విధంగాను క్షమించడానికి సిద్ధంగా లేమని మనవి చేస్తున్నాను.

శ్రీ డి. మునుస్వామి :— అక్కడకు డి. ఎస్. పి. వెళ్ళినట్లు మంత్రిగారు చెప్పారు. వెళ్ళలేదు. ఇప్పటి వరకు ఏ పోలీసు ఆఫీసరు వెళ్ళలేదు. ఈశ్వరయ్య అనే కానిస్టేబులు 1-7-82 రాత్రి 12 గంటలకు వెళ్ళి హరిజనులను తీసుకువెళ్ళి పోలీసు స్టేషనులో పెట్టించాడు. ఏ పోలీసు అధికారి హరిజనవాడకు వెళ్ళలేదు. కానిస్టేబుల్సు, ముఖ్యంగా ఈశ్వరయ్య అనే అతడు, తప్పుడు సమాచారం పంపి హరిజనులను బాధిస్తున్నారు.

శ్రీ సి. జగన్నాధరావు :— వారు మరొకసారి తమ సమాచారాన్ని వెరిఫై చేసుకోవాలని కోరుతున్నాను. డి.ఎస్.పి మాత్రమే కాదు, ఆర్ డివో కూ అక్కడకు వెళ్ళి వచ్చారు.

శ్రీ బి. మచీందరరావు :— పౌరహక్కుల చట్టం క్రింద వారిపై కేసు నమోదు చేసారా ?

శ్రీ సి. జగన్నాధరావు :— హరిజనులపై అత్యాచారాం అయితే గౌరవ సభ్యులు చెప్పినట్లు చేయవచ్చు. డిఎస్పి, ఆర్ డివో వెళ్ళి విచారణ చేసిన తరువాత సె. 109 క్రింద కేసు నమోదు చేసారు.

శ్రీ బి. మునుస్వామి :— కేసు నమోదు చేసాం అంటున్నారు.

Let the proceedings go on. Let the Hon. Minister visit that village. What is the reply for that

SRI C. JAGANNATHA RAO : If necessary. Then it will become a precedent. Wherever the incident occours I have to go.

శ్రీ డి. మునుస్వామి :— ఒకతూరి మంత్రివర్యులు ఆ గ్రామానికి వెళ్ళి ఇటువంటి విషయాలు బాగా విచారించి చూసి వస్తే ఇటువంటి సందర్భాలలో కఠిన చర్యలు తీసుకుంటారని నమ్మకం వస్తుంది. ఇతర చోట్ల కూడ ఇటువంటివి జరుగవు.

శ్రీ సి. జగన్నాధరావు :— నా వద్ద చాలా మెషినరీ ఉంది. వారిని పంపి నిష్పాక్షికంగా విచారణ చేయాలని కోరుతాను.

2. re ; Irregularities in the conduct of Degree Examinations by the Nagarjuna University.

Sri K. KESAVA RAO,

Sir, An anonymous source tipped off the authorities of the Nagarjuna University that a former student of an affiliated college had obtained a fictitious marks statement enabling him to get a pass in B.A. examination.

2. After verifying the concerned records of alleged case the university found prima facie evidence in the above case and a Sub-Committee of the Syndicate of the Nagarjuna University was formed to go into the cases of tampering of records in the examination section. The Sub-Committee verified the concerned records after interviewing the said individual who was alleged to have the fictitious document. A prima facie case of active involvement of a clerk was found and he was suspended.

3. The Sub-Comittee got the various records of the examination section verified to detect other cases of fraud. Instances of erasing the entries in the Tabulated Results Registers, over-writing the marks, and issuing of forged provisional pass certificates came to light during verification. The individuals involved in the above cases have been asked by the University to submit the original documents / certificates for scrutiny and further action.

4. The Registrar, Nagarjuna University has sent 4 letters to the Director General of Police, A.P., Hyderabad, on 29-5-1982, 5-6-1982 and 28-6-1982 for registration and investigation of the cases.

5. The Crime Branch C.I.D. A.P. has started investigation in the matter. Steps are being taken to get the investigation expedited.

11-00 A.M. శ్రీ కొరటాల సత్యనారాయణ (రేపల్లె): అధ్యక్షా, నాగార్జున, యూనివర్శిటీలో మార్కులు మార్పు కుంభకోణము పెద్ద ఎత్తున జరిగింది. అంటే యూనివర్శిటీలోని అధికారులను పెట్టుకొని డబ్బుయిచ్చి చేయకూడని పనులు చేయించుకొనవచ్చుననేది విచారణ కమిటీ రిపోర్టు వలన వెలుగు లోనికి వచ్చినది. మార్కులు తారుమారు చేయడం, నకిలీ సర్టిఫికెట్స్ జారీ చేయడం, రీవాల్యుయేషన్ ఒక విద్యార్థి పేపరు కాకుండా మరొక విద్యార్థి పేపరు చేయించి మార్కులు వేయించు కొన్న విషయాలు 35 కేసుల విషయంలో నాగేశ్వరరావు గారితో వేసిన కమిటీ వెలుగులోనికి తెచ్చింది. ఇంకా వెలుగులోకి రాని విషయాలు యెన్ని వున్నాయో తెలియదు. పోలీసు అధికారులకు యూనివర్శిటీ రిజిష్ట్రారు రిపోర్ట్ పంపించారు.

2, 3 ఉత్తరాలు వ్రాయడం జరిగినది. వీటిల్లో కొన్నింటి విషయంలో చర్య తీసుకొనడం, కొన్నింటి విషయంలో వదిలి వేయడం సరికాదు. ఇటువంటివి యెక్కడ జరిగినా కఠినంగా శిక్షించాలి. ఎదో ఎల్.డి.సి. దో, సెక్షను ఆఫీసరుదో బాధ్యత అని కాకుండా దీని వెనుక అధికారులు యెవరు అనేదానిలోనికి లోతుగా వెళ్ళి పరిశీలించాలని, అవసరమైన క్రిమినల్ యాక్షన్ తీసుకొంటే పరీక్షలు బాగా జరుగుతాయని మనవి చేస్తున్నాను. 750 మార్కులు వచ్చిన ఒక విద్యార్థికి 848 గా మార్చడము వల్ల ఎం.కాం లో సీటు సంపాదించుకొన్నాడు. మైక్రో ఎకానామిక్స్‌లో సీటు సంపాదించుకొన్నాడు. మైక్రో ఎకనామిక్స్‌లో 16 వస్తే 26 గా దిద్దుకొన్నారు. కొన్ని చింపి వేయడం, కొన్ని కరెక్టు చేయడం జరిగింది. ఇలాంటివి జరగనివ్వము అని వట్టి మాటలలో చెప్పడం కాకుండా లోతుపాతులలోకి వెళ్ళి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇది ఎంతో విచారకరమైన విషయం. ఇదివరకు ఏదో ఒకటి, అర విన్నాము. కాని ఇక్కడ పెద్ద ఎత్తున 35 నుంది విషయం బయట పడింది. మంత్రిగారు తగిన శ్రద్ధ తీసుకొని ఇలాంటివి జరగకుండా చూడాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. కేశవరావు : గౌరవసభ్యులు చెప్పిన దానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. 34 కేసులు కాదు. 41 కేసులు డిటెక్ట్ అయినట్లు తెలుస్తున్నది. దీనితో తృప్తి చెందడం కాకుండా సిబిసిఐడి చేత లోతుగా పరిశీలింపచేసి ఇక ముందు ఇటువంటివి జరగకుండా చూడడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏమి చర్యలు తీసుకోవాలనే దానికి ప్రయత్నం చేస్తున్నాము.

3. re : the plight of the I. T. I. Certificate holders, who have completed their Apprenticeship, in securing jobs.

## శ్రీ పి. జనార్ధన రెడ్డి
## (ఉపాధి కల్పన శాఖ స్టేట్ మంత్రి)

విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం, ఇతర పరిశ్రమలకు కావలసిన ప్రత్యేక అవసర యోగ్యతలు గల అంగబల 'ఉద్యోగశిక్షణ కార్యక్రమం' క్రింద 487 మంది అభ్యర్థులు ఈ క్రింద సూచించిన సంస్థలలో శిక్షణ పొందటానికి ఎంపిక అయ్యారు.

| సంస్థలు | ట్రేడులు |
|---|---|
| 1. హిందూస్థాన్ స్టీలు కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ విశాఖపట్టణం. | ఎర్త్‌మువింగు మెషినరీ ఆపరేటరు. |
| 2. కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడు. | రిఫ్రాక్టరీమేసన్లు, వైర్‌మెన్. |

| | |
|---|---|
| 3. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడు. | కేబుల్ జాయింటు, హెవీప్లేటు ఎలాయ్‌స్టీలు వెల్డరు. |
| 4. ఆంధ్ర స్టీలు కార్పొరేషను లిమిటెడు. | ఆటో ఎలక్ట్రిషియను. మెకానికల్ మెయిన్‌టెనెన్సు. |
| 5. ఎ.పి.ఎస్ ఆర్.టి.సి. | ఎలక్ట్రిషియన్, ఎలక్ట్రికల్ మెయిన్‌టెనెన్సు. |
| 6. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్టు. | ఇన్‌స్ట్రుమెంటు టెక్నీషియన్ క్రేను ఆపరేటరు |
| 7. ఫెరో అల్లాయిన్, గరివిడి | మిల్ రైటు, రిగ్గరు. |
| 8. హిందూస్థాన్ జింకు లిమిటెడు. | డ్రాఫ్ట్సుమెన్ స్ట్రక్చరల్, గ్రేడు స్టెనోగ్రాఫరు. |
| 9. బి.హెచ్.పి.వి. లిమిటెడు. | స్ట్రక్చరల్ ఫిట్టరు, గాస్ కట్టరు (వెల్డరు) |
| 10. హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడు. | పైపు ఫిట్టర్ (ప్లంబరు) |

2. 18-2-1981 తేదీ కార్మిక, ఉద్యోగ వసతి పౌష్టికాహార సాంకేతిక విద్య శాఖ ఎంఎస్. నెం. 98 జి.ఒ లో ప్రభుత్వం ఉద్యోగ శిక్షణ కార్యక్రమం అమలు పరచడానికి మంజూరు ఇచ్చింది. ఈ కార్యక్రమం క్రింద శిక్షణపొందే వారికి నెలకు రూ. 130/- చొప్పున స్టయిఫండ్ కూడ జి.ఓ. లో మంజూరు చేసింది.

3. పారిశ్రామిక శిక్షణ సంస్థలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు, అప్రెంటీసులకు విశాఖపట్నం ఉక్కు కర్మాగారంలో తప్పక ఉద్యోగం కల్పిస్తామని యెప్పుడూ హామీ ఇవ్వలేదు. అభ్యర్థులకు నెలకు రూ. 130 ల వేతనంపై జాబ్ ట్రయినీలుగా ఉక్కు కర్మాగారంలో తీసుకొనలేదు. ఉక్కు కర్మాగారం, ఇతర పారిశ్రామిక సంస్థలలో కావలసిన అంగబలం అవసరాలను తీర్చటానికిగాను వివిధ సంస్థలలో అభ్యర్థులకు శిక్షణ ఇస్తున్నారు. "ఉద్యోగ శిక్షణ" వల్ల అభ్యర్థులు ఇతోధిక నైపుణ్యం సంపాయించడానికి, నూతన నిపుణతలను ఆర్జించటానికి వీలవుతుంది. వారు ఉక్కు కర్మాగారం, ఇతర సంస్థలలో ఉద్యోగం సంపాదించుకొనటానికి అది తోడ్పడుతుంది.

అభ్యర్థులకు శిక్షణ పూర్తయిన తరువాత ఉద్యోగం తప్పక ఇస్తారనే హామీ ఏదిలేదు.

శ్రీ ఏం. ఓంకార్ :- అధ్యక్షా, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో మొదట ఈ అభ్యర్థులను చేర్చుకొనేటప్పుడు తప్పనిసరిగా ఉద్యోగము యిస్తామనే హామీ ఇవ్వలేదు.

హామీ యిచ్చారని మేము కూడ అనడం లేదు. యెప్పుడైతే అప్రెంటిషిప్ పొందు తున్నారో వారికి తరువాత రోజులలో ఆ పరిశ్రమలో అబ్జార్బ్ చేయడం అనేది అవ సరం. అప్రెంటిషిప్ పొందినవారు వారి అవసరాలకు మించి ఉంటే వారిని కూడా తీసుకొని జీతాలు యివ్వాలని కోరడం లేదు. ఏ పరిశ్రమలో అప్రెంటిషిప్ పొందు తున్నారో అక్కడ ఖాళీ అయిన స్థానాలలో వారికి యివ్వాలనేది ఆచారము. కాని వారికి యిష్టము వచ్చిన వారిని తీసుకొనడం జరిగింది. దానివల్ల ట్రెయినింగ్ అయిన వారు కష్టనష్టాలకు గురవుతున్నారు విశాఖ ఉక్కు ఫాక్టరీ వదా అని కొంతమంది వేరే ఉద్యోగాలు చేస్తున్నవారు కూడ వాటిని విడిచిపెట్టి ఇక్కడకు వచ్చి చేరారు. దానికి బాధ్యత ఉక్కు ఫ్యాక్టరీది, గవర్నమెంటుది కాదు. ట్రెయినింగ్ అయిన తరువాత ఎన్ని ఖాళీలు వుంటే అన్నింటిలోను వీరికి "అబ్‌జార్బ్" చేసుకోవాలి తప్ప వేరేవారికి ఇచ్చే ప్రయత్నం చేయకూడదు. వీరిని యితర పరిశ్రమల్లో కూడ అబ్ జార్బ్ చేసుకొనడానికి ప్రత్యేక చర్యలు తీసుకొనవలసి వుంటుంది.

ఎమ్. స్వరాజ్యం :- అధ్యక్షా, శిక్షణ పొంది ఎప్రెంటిస్ చేసిన వారికి ప్రభుత్వ సంస్థలలో ప్రైవేటు సంస్థలలో ప్రయారిటి ఇచ్చి తీసుకోవాలని జి.వో. ఇష్యూ చేయటానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? అలా చేస్తేనే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. ట్రయినింగ్ పొందిన తరువాత కూడా నిరుద్యోగు లుగా వుండటంతో వారు ఆందోళన పడుతున్నారు. వారికి ఉద్యోగాలు కల్పించ వలసిన నైతిక బాధ్యత ప్రభుత్వంపై వుంది. కనుక ప్రైవేటు సంస్థలలో కాని, పబ్లిక్ సంస్థలలోకాని వారికి ప్రయారిటి ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కె. గోవిందరావు :— స్టీలుప్లాంటులో మ్యాన్ పవర్ ప్రోగ్రాం క్రింద 487మందికి ట్రయినింగ్ ఇస్తూ నెలకు 130 రూపాయలు స్టయిఫండ్ ఇస్తున్నారు కాని వారికి ఉద్యోగం వస్తుందనే హామీ మాత్రం ఇవ్వలేదు అని మంత్రిగారు సెల విచ్చారు. స్టయిఫండ్ ఇస్తున్న 180 రూపాయలు చాలటం లేదని వారు బాధపడు తున్నారు. వారు రెండు సంవత్సరాలు ట్రయినింగ్ పొందారు. కాని స్టీలు ప్లాంటు వారు 28 సంవత్సరముల లోపు వయసు గల వారిని, ఐ.టి.ఐ పాస్ అయిన వారిని అటువంటి వారి పేర్లు పంపవలసిందిగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ వారిని అడి గారు. ఐ.టి.ఐ పాస్ అయి ఉద్యోగం లేక 30 సంవత్సరములు వచ్చిన వారు ట్రయినింగ్ పొందిన 487మందిలో వున్నారు. వీరికి స్టీలు ప్లాంటు వారు ప్రిఫరెన్స్ ఇవ్వకపోవడం చాలా అన్యాయం. కనుక 28 సంవత్సరముల వయస్సు అనే రిస్ట్రిక్షన్ తీసివేసి, వయస్సుతో నిమిత్తం లేకుండా వారికి ప్రిఫరెన్స్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. ఇందిర (తెనాలి) :- అధ్యక్షా, గడచిన అయిదారు సంవత్స రాలలో ప్రభుత్వం ప్రైవేటు ఐ.టి.ఐ ఇన్‌స్టిట్యూషన్స్‌ను రికగ్నైజ్ చేయడం జరిగింది. కాని అక్కడ పాస్ అయి సర్టిఫికెట్స్ పొందిన వారికి ఆర్.టి.సి.లో కాని, ఎలక్ట్రిసిటీ బోర్డులో కాని, బి.హెచ్.ఇ.ఎల్. వంటి సంస్థలలో కాని ఉద్యోగాలు ఇవ్వ టానికి నిరాకరిస్తున్నారు. ఎప్రెన్‌టిన్‌షిప్ పూర్తికాకుండా పేర్లు పంపమని ఎంప్లాయ్ మెంట్ ఎక్స్‌ఛేంజ్ వారు అంటున్నారు. ప్రైవేటు ఇన్‌స్టిట్యూషన్స్‌లో పాస్ అయిన వారికి ఎప్రెన్‌టిస్‌లుగా తీసుకొనేటట్లు ఉత్తర్వులు ఇస్తారా?

శ్రీ పి. సుబ్బయ్య :— వివిధ గ్రేడులలో రిక్రూట్‌మెంట్ జరుగుతుంది. ఒకసారి అసెంబ్లీకో ఒక మోషన్ తీసుకువచ్చాము. సీటు ప్లాంటు వస్తున్నది. కనుక వివిధ ట్రేడులలో స్పెషల్ ట్రయినింగ్ ఇవ్వాలని మేము ఒక ప్రతిపాదన తీసుకు వస్తే తప్పకుండా ఇస్తామని చెప్పారు. కొంతమందికి ఇచ్చారు, అలా ఇచ్చిన వారికి కూడా ఉద్యోగాలు లేవు. అలా స్పెషల్ ట్రయినింగ్ అయిన వారికి ఏ గ్రేడు అయినా సరే వారిని తీసుకోవాలి. బొకారో నుండి అయిదారువందల మందిని తీసుకువచ్చారు. వారిని స్కిల్డ్‌లేబర్‌లా తీసుకున్నారు. స్పెషల్ ట్రయినింగ్ పొందిన మనరాష్ట్రంలోని వారి ఆశలు వమ్ముచేయకుండా వారికి ఉద్యోగాలు ఇవ్వాలని మనవిచేస్తున్నాను. అది ప్రభుత్వ బాధ్యత కాదని చెబితే నేను ఒప్పుకోను. స్పెషల్ ట్రయినింగ్ ఇస్తామని ఇచ్చిన వారిని తీసుకుంటామని ప్రభుత్వం చెప్పింది. ట్రయినింగ్ యిచ్చిన వారిని తీసుకోకపోవడం అన్యాయం కనుక వారిని వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్థనరెడ్డి మంత్రి :— అధ్యక్షా, 487 మందికి ట్రయినింగ్ పూర్తికాలేదు. సెప్టెంబరు, అక్టోబరు నెలలకు పూర్తి అవుతుంది. విశాఖపట్టణం స్టీలు ప్లాంటులో తీసుకోవాలనే ఉద్దేశ్యం ఉన్నా గ్యారంటీ లేదు. స్టీలు ప్లాంటులో ఎటువంటి ట్రయినింగ్ అవసరమో విచారించి అది ఇవ్వటానికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. గోవిందరావు గారు ఏజ్ రిలాక్సేషన్ గురించి చెప్పారు. ఆ విషయం మేనేజిమెంటు వారితో మాట్లాడతానని మనవిచేస్తున్నాను.

## PAPER LAID OF THE TABLE

re : certain amendments relating to the rules to the posts of Attenders under Zilla Grandhalaya Samsthas.

SRI M, A. AZIZ : Sir, with your permission, on behalf of Sri K. Keshava Rao, Minister for Education, I beg to lay on the table a copy of G. O. Ms. No. 1344, Education, dated : 14-12-1981 containing certain amendments relating to the rule to the posts of

Attenders issued in G.O.Ms.No. 79, Education, dated: 18-1-1966 under Zilla Grandhalaya Samsthas in the State, as required under sub-section (3) of section 25 of the Andhra Pradesh Public Libraries Act, 1960.

MR. DEPUTY SPEAKER: Paper laid.

## PAPER PLACED ON THE TABLE

re: report on the decisions of the Business Advisory Committee.

SRI M. A. AZIZ: Sir, with your permission, on behalf Sri A. Madan Mohan, Leader of the House, I beg to place on the Table a copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 22nd July, 1982.

MR. DEPUTY SPEAKER: Paper placed on the Table.

## GOVERNMENT BILLS

## THE ANDHRA PRADESH BUILDINGS (LEASE, RENT AND EVICTION) CONTROL (AMENDMENT) BILL, 1982.

SRI M. A. AZIZ: Sir, with your permission, on behalf of Sri B. Venkatram, Chief Minister, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 1982.

MR. DY. SPEAKER: Motion moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, మదన్‌మోహన్‌గారు వచ్చారు, ముఖ్యమంత్రిగారు వచ్చారు.

Why they have not attended the House?

MR. DEPUTY SPEAKER: They have gone to the Council.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- మదన్‌మోహన్‌గారు రాలేదా ?

మిస్టరు డిప్యూటీ స్పీకరు :- వారు కౌన్సిలుకు వెళ్ళారు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :- అందరి బాధ్యత ఒక్క మంత్రిగారిపైన పెట్టి ఈ హౌస్‌ను నడపడం బాగుండదుకదా.

It is not good.

MR. DEPUTY SPEAKER: They are attending the Council.

SRI S. JAIPAL REDDY: Sir, I am not raising a point of order. It is only a submission.

మేము యీ యాక్టుక్రింద అర్బన్ షాప్స్ టెనెంట్సుకు హక్కు కల్పించాలని గత సంవత్సరము నుండి బి ఎ సి మీటింగుల్లో చెబుతున్నాము. నేను అది అనుకున్నాను. ఇది ల్యాండులార్డ్సు ప్రయోజనాలను పరిరక్షించడానికి తెచ్చారు. ఆ పీస్ ఆఫ్ లెజిస్లేషను ఎప్పుడు తెస్తారో చెబుతారా ?

(No reply.)

MR. DY. SPEAKER: It is only the introduction of the Bill.

The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Buildings (Lease, Rent and Eviction) Control (Amendment) Bill, 1982.

( Pause )

The Motion was adopted and the Bill was introduced.

## THE ANDHRA PRADESH GENERAL SALES TAX (AMENDEMENT) BILL, 1980.

SRI M. BAGA REDDY: Sir, I beg to move:

"That leave be granted to withdraw the Andhra Pradesh General Sales Tax (Amendment)

MR. DEPUTY SPEAKER: Motion moved.

SRI K. GOVINDA RAO : Sir, let him explain the reasons for such withdrawal.

శ్రీ యం. బాగారెడ్డి :- అధ్యక్షా, సింగిల్ జడ్జిగారు రీఎసెస్‌మెంటు చేయవలసి వస్తుందని 29.3.75 నాడు చెప్పారు. దానిపైన 8.12.80 నాడు ఫుల్‌బెంచీ వారి జడ్జిమెంటు వచ్చింది గవర్నమెంటు ఫేవరులో.

శ్రీ కె. గోవిందరావు :– ఈ సందర్భములో ఒకటి రెండు విషయాలు చెప్పాలి. విత్‌డ్రా చేసుకున్నారు. కోర్టు జడ్జిమెంటు అని చెప్పారు, కోర్టు జడ్జిమెంటులో ఏముంది ? దానివల్ల మనకు వచ్చే నష్టం ఏమిటి ? 1963 నుండి 70వరకు కూడ అంతకుముందున్న అమెండుమెంట్ యాక్టు ప్రకారం లిమిటేషన్సు వున్నవి. పది సంవత్సరాల తరువాత, లిమిటేషన్సు అయిపోయిన తరువాత పెట్టారు. ఇదంతా గందరగోళంగా కనబడుతున్నది. ఏ కారణాల వల్ల తెచ్చారు, యెందుకు విత్‌డ్రా చేసుకొంటున్నారో చెప్పాలి.

శ్రీ యం. బాగా రెడ్డి :- ఇంతకు పూర్వం వచ్చిన జడ్జిమెంటు ప్రకారం రీఎసెస్‌మెంటు చేయాలని తీర్పు యివ్వబడింది. ఒక సంవత్సరం తరువాత క్రొత్త జడ్జిమెంటు ప్రకారము అవసరం లేదు. 1963 నుంచి కమీషను ఏజంట్లు టాక్స్ కలక్టు చేసుకొని తమవద్ద పెట్టుకొని పే చేయలేదు. ఫుల్ బెంచీ జడ్జిమెంటు ప్రకారము రీ ఎసెస్‌మెంటు అవసరం లేదని నిర్ణయం చేయబడింది. కాబట్టి ప్రభుత్వం వుప సంహరించుకుంటున్నది.

SRI K. GOVINDA RAO: Whether the Government does not like to collect any sales tax?

SRI M. BAGA REDDY: No. it is not like that.

సుప్రీంకోర్టు ఫుల్‌బెంచీ జడ్జిమెంటు ప్రకారము ఈ అమెండుమెంటు మూవ్ చేయవలసిన అవసరం లేదు. మాకు కలెక్ట్ చేసే అవకాశాలు లీగల్‌గా దానిలో చేర్చబడ్డాయి.

శ్రీ కె. గోవిందరావు :- సుప్రీంకోర్టు జడ్జిమెంటు ఎప్పుడు వచ్చింది, యీ బిల్లు నోటీసు ఇచ్చిన తరువాతనా ? అందులో ఏముంది ?

శ్రీ యం. బాగా రెడ్డి :- అంతకుముందే నోటీసు యిచ్చాము. సుప్రీంకోర్టు కాదు. ఫుల్‌బెంచ్ ఆఫ్ ది హైకోర్టు.

శ్రీ కె. గోవిందరావు :- ఆ రిలవంటు పోర్షన్ చదవమనండి. మాకు జాగ్రీ ప్రధానకేంద్రం వుంది. అక్కడ సేల్స్‌టాక్స్ కోటి రూపాయలు వసూలు చేయకుండా ప్రభుత్వమువారు వుదారంగా బాకీ వాయిదాలు ఇస్తున్నారు. అది న్యాయం కాదు. ఒక రైతు నుండి ఒక నయాపైస రావలసి ఉంటే వారిని పట్టుకొని రాచి రంపాన పెట్టి మోటార్లు, యింజన్లు జప్తులు చేస్తున్నటువంటి రోజులు. ప్రభుత్వం చూపిస్తున్న ఔదార్యం రైతులపట్ల లేదు. ఏ కాంటెక్స్ట్‌లో దీనిని తీసుకువచ్చారు ?

శ్రీ యం. బాగారెడ్డి :- గోవిందరావుగారు సెలవిచ్చినట్లుగా కొందరు వ్యాపారస్థులు కమీషను వ్యాపారులు రైతుల నుండి వసూలు చేసి పే చేయకున్న సందర్భములో హైకోర్టు సింగిల్ జడ్జి రీ ఎసెస్‌మెంటు చేయవలసి వస్తుందని అన్న దాని మీద రెండవసారి ఫుల్‌బెంచి కమీషను ఏజంట్ల నుండి కలెక్ట్ చేయడానికి యెటు వంటి యిబ్బందులు లేవని చెప్పినందున ప్రభుత్వం యిప్పుడు కలెక్ట్ చేసే అవకాశాలు వున్నవి. లీగల్‌గా అధికారాలు వచ్చినవి గాబట్టి యిప్పుడు అమెండుమెంటు అవసరం లేదు. కలెక్ట్ చేయకూడదని ప్రభుత్వ వుద్దేశం లేదు. పూర్తిగా కలెక్ట్ చేయాలనే వుద్దేశముతో చేయబడినది. జడ్జిమెంటు పెద్దగా వుండి, కావాలంటే ఆపరేటివ్ పోర్షన్ టైపు చేసి సభ్యులకు అందజేస్తారు.

శ్రీ డి. చినమల్లయ్య :- ఆ జడ్జిమెంటు ఎప్పుడు వచ్చింది ?

శ్రీ యం. బాగారెడ్డి : 3.12.80 నాడు వచ్చింది.

శ్రీ యం. ఓంకార్ :- సుప్రీంకోర్టు తీర్పు 1980 డిశంబరు 3వ తేదీనాడు వచ్చింది. మీరు పెట్టిన బిల్లు, తరువాత పెట్టారా ? అప్పుడు మీ దృష్టిలో లేదా ?

శ్రీ యం. బాగారెడ్డి :- వారు అన్నట్లుగా ఆ రోజువరకు మా వద్దకు కాపీ రాలేకపోవచ్చు.

శ్రీ యం. ఓంకార్ : ఒక తీర్పు వచ్చిందంటే అది పత్రికలలో వస్తుంది. ప్రభుత్వ ప్లీడరు ద్వారా మీ దృష్టికి వస్తుంది, పైగా రిపోర్టు అవుతుంది. ఇటువంటి బిల్లు చేసేప్పుడు అది దృష్టిలో వుండాలిగదా.

శ్రీ యం. బాగారెడ్డి :- ఓంకార్‌గారు చెప్పిన మాట వాస్తవం. ఆ జడ్జిమెంటు ఎగ్జామిన్ చేసిన తరువాత యీ పోర్షన్ కవరు అవుతున్న విషయం తరువాత తెలిసింది.

శ్రీ యం. ఓంకార్ :- వారు తేదీ చెప్పారనుకోండి. ఇటువంటి బిల్లు మా ముందుకు తీసుకు వచ్చినప్పుడు సభలో కొన్ని విషయాలు చెప్పాలి. బెల్లం మీద ఎంత పన్ను వసూలు చేస్తున్నారు ? రైతుల నుండి షావుకార్లు వసూలుచేసి ప్రభుత్వానికి యివ్వకుండా వున్న డబ్బు ఏ మాత్రం వుంది ? కొత్తగా చేసిన ఆలోచన ప్రకారం ఏ మాత్రం పెరుగుతున్నది ? దానినిబట్టి అంచనా వేసుకోడానికి మీ ఉద్దేశాలు తెలుసు కోడానికి వీలుంటుంది. ఏమీ లేకపోతే యిటువంటి బిల్లు పెడితే ఏమి లాభం ?

శ్రీ యం. బాగారెడ్డి :- మొట్టమొదటిది, సుప్రీంకోర్టు కాదు, హైకోర్టు ఫుల్ బెంచి నిర్ణయం. రూపాయకు 6 న.పై.ల టాక్సు వుంటుంది. ఎంత ఎరియర్స్

వున్నవి, ఎవరు కట్టవలసి వుంది, దీనివల్ల యెంత కలక్షను ఎక్స్‌పెక్ట్ చేయవచ్చుననే విషయం - యీ బిల్లును విత్‌డ్రా చేస్తున్నాము - ఆ వివరాలు ప్రస్తుతానికి నా వద్ద లేవు. అవి తెప్పించి యిస్తాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :- అధ్యక్షా, ఈ బిల్లులో వచ్చిన జడ్జిమెంటును 11-30A చెప్పమని అంటే మంత్రిగారు అది పెద్దగా ఉందని చెప్పడం లేదు అన్నారు. దానిని టేబులు మీద పెట్టమనండి. దీనిలో ఏదో కుంభకోణం ఉంది. లేకపోతే దీనిని యెందుకు ఉపసంహరించుకొంటున్నారు. రైతులనుంచి కోట్ల రూపాయలు వసూలు చేసారు. అనకాపల్లి జాగరీ వారినుంచి వసూలు చేసారు. డబ్బు వసూలుచేసి ప్రభుత్వానికి కట్టలేదు. ఆ ఏజంట్సు కోటీశ్వరులు కనుక వారికి మీరు రాయితీలు ఇస్తున్నారు. అటువంటప్పుడు మీరు ఆ యాక్టును ఎందుకు విత్‌డ్రా చేసుకొంటున్నారు ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- అనకాపల్లిలో కాని చిత్తూరులో కాని మెదక్‌లో కాని యెక్కడైనా మర్చంట్సు దగ్గర కలెక్టు చేయడానికి ఈ బిల్లు పెట్టడం జరిగింది. హైకోర్టువారు నుంచి అది ప్రభుత్వం వసూలు చేసే అధికారం ఉందని చెప్పడం వల్ల ఇది విత్‌డ్రా చేసుకొంటున్నాము. వారి దగ్గర డబ్బు కలెక్టు చేయాలని ప్రభుత్వ ఉద్దేశం.

శ్రీ కె. గోవిందరావు :- ప్రభుత్వం ఉద్దేశం బాగానే ఉంది. ఆచరణలో మాత్రం ఏమి జరుగుతున్నదో మనకందరికీ తెలిసినదే. పేద రైతులకు, ఇతరులకు ఏ రకమైన ఇన్‌స్టాల్‌మెంట్సు ఇవ్వడానికి ప్రభుత్వం వెనుకాడుతున్న పరిస్థితులలో ఒక కోటీశ్వరుడుకు 13 పరిశ్రమలు పెట్టుకొని మనకు ఇస్తున్నటువంటి టాక్సు ఇన్‌స్టాల్‌మెంట్సు అలాగే ఉంచుకొన్న పరిస్థితులలో దీనిని యెందుకు విత్‌డ్రా చేస్తున్నారు అనే అనుమానాలు కలుగుతున్నాయి ఇదివరకు యెన్నోసార్లు కొరటాల సుబ్రహ్మణ్యంగారికి 13 పరిశ్రమలు ఉన్నాయని చెప్పడం జరిగింది. ఏమి యాక్షన్లు తీసుకుంటారని అడిగాము. దాదాపు కోటి రూపాయలు రాష్ట్ర యెక్‌చెకర్‌కు రాకుండా ఇన్‌స్టాల్‌మెంట్సు కట్టడం లేదని చెబితే వసూలు చేయడం మొదలుపెట్టారు తరువాత మళ్ళీ వసూలు చేయడం మానివేసారు. వారు ఇతరుల దగ్గర వసూలుచేసిన టాక్సు ప్రభుత్వానికి రాకుండా చేస్తున్నారు. ఇటువంటి వారికి ఇన్‌స్టాల్‌మెంట్సు ఇవ్వడానికి మీరు సిద్ధం అవుతున్నారు.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :- రైతుల నుంచి కలెక్టు చేసిన డబ్బు కమీషను ఏజంట్సు దగ్గర ఉందని అన్నారు. అది అంతా కలెక్టు చేయాలనే ప్రభుత్వ ఉద్దేశం. అది తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు 1980లో ఇంట్రడ్యూస్ చేయబడింది. అప్పటికి హైకోర్టు ఫుల్‌బెంచి జడ్జిమెంటు రాలేదని మనవి చేస్తున్నాను.

పెద్దవాడు కాని చిన్నవాడు కాని ఏజంటు యెవరైనా-యెవరి దగ్గర నుంచి యెంతెంత రావాలనే విషయం కూడా సభముందు ఉంచుతాను.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి :- అనకాపల్లిలో ఒక కుటుంబం 13 ఫరమ్స్ పెట్టి ఒక కోటి 75లక్షలు బకాయి పడ్డ మాట వాస్తవమా? వారికి ఇన్‌స్టాల్‌మెంట్సు అవకాశము ఇవ్వము అని మంత్రిగారు యెస్యూరెన్సు ఇస్తారా?

శ్రీ యం. బాగారెడ్డి :- ఎవరిపైన యెంత యెరియర్సు ఉన్నాయని నా దగ్గర రికార్డు లేదు, నాకు ఇన్ఫర్మేషను వచ్చిన తరువాత చెప్పగలను. ఆస్థిపరులైన వారికి అనవసరంగా ఇన్‌స్టాల్‌మెంట్సు ఇవ్వడంలో ప్రభుత్వం సపోర్టు చేయదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి :- ముఖ్యమంత్రిగారు కాని మంత్రిగారు కాని అడిగితే వారికి 5 లక్షలు, 10లక్షలు ఇవ్వడం వల్ల అతను కోటి రూపాయలు కట్టడం జరుగలేదు. ఈ విషయం మంత్రిగారి దృష్టికి తీసుకొని వచ్చాము. ఇప్పుడు అయినా మంత్రిగారు తప్పకుండా చర్య తీసుకుంటానని చెప్పవలసిన బాధ్యత ఉంది. ఎప్పుడు మంత్రిగారు వెళ్ళినా 2 లక్షలు, 5 లక్షలు ఇస్తున్నారు కనుక ఆయన దగ్గర కోట్ల రూపాయలు ఉంచుతున్నారు. ఇది యధార్థమైన విషయం కాబట్టి దీని విషయంలో ఖచ్చితమైన సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. బాగారెడ్డి:- వారు చెప్పిన విషయాలు నాకు తెలియవు. సేల్సు టాక్సు, కమర్షియల్ టాక్సు విషయంలో ఏదైతే రైతుల నుంచి రావాలో అది తొందరగా కలెక్టు చేయడానికి మేము ప్రయత్నం చేస్తాము.

MR. DEPUTY SPEAKER : The question is:

"That the House do agree for the withdrawal of the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1980."

The motion was adopted and the bill was withdrawn.

## THE PUBLIC WAKFS (EXTENSION OF LIMITATION) ANDHRA PRADESH

### Amendment Bill, 1982.

SRI M. A. AZIZ : I beg to move;

"That the Public wakfs (Extension of Limitation) Andhra Pradesh Amendment Bill, 1982 be taken into consideration.

MR. DEPUTY SPEAKER: Motion moved.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు :- అధ్యక్షా, మన రాష్ట్ర ప్రభుత్వం చాలా సందర్భాలలో ఈ శాసనసభా వేదికపైన వక్ఫ్ బోర్డు కార్యక్రమాలను స్ట్రీమ్‌లైను చేసి చక్కగా ఆ ఆస్తులను రక్షించుకొని అసలు ప్రాపర్టీస్ ఎక్కడున్నాయి, ఎలాగున్నాయి అనే లెక్కలు చూస్తామని చెప్పారు. ఆ ఆస్తులను యెవరికైనా అమ్మవలసి వస్తే అమ్మి డబ్బు చేసి ఆ ఆస్తులను రక్షించాలని కూడా అనేకమంది గౌరవసభ్యులు చెప్పారు. ప్రభుత్వం వాగ్దానం చేసింది. కాని ఆ వాగ్దానాలనన్నింటిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించినట్లు ఉంది. ధర్మాదాయ దేవాదాయ వక్ఫ్‌బోర్డు అస్థులను రక్షించ డంలో, కొన్ని ఆస్థులు అమ్మి డబ్బు వసూలు చేయడంలో సక్రమంగా తన బాధ్యతను నిర్వహింపడం దేవునికే యెరుక. ఆ ఆస్థులు ఎక్కడ ఉన్నాయి, ఏ జిల్లాలో ఏమేమి ఉంది, ఏ ఏ గ్రామాలలో ఎంతెంత భూములు ఉన్నదీ, బిల్డింగులు ఉన్నవి లెక్కలు సరిచేసే పద్ధతిని బోర్డు ఎప్పుడూ అనుసరించలేదని ప్రభుత్వం ఆ కార్యక్రమాన్ని నిర్వహించే పని చేయలేదని మనవి చేస్తున్నాను. కాంగ్రెస్-ఐ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తున్నదీ చెప్పడానికి ఇది ఒక మచ్చుతునక. ప్రభుత్వం ఈ వక్ఫ్ ఆస్థులన్నిటినీ పరిశీలన చేసి కోర్టులలో ఉన్న సూట్స్‌ను పరిశీలన చేసి వాటిని రాబట్టుకొనడానికి ప్రయత్నం చేయాలి. ఆ విధంగా ఎక్కడెక్కడ ఏమేమి భూములున్నదీ ఆ కమీషనరు గుర్తించలేకపోయారు. అందువల్ల 1982కు కాదు, మాకు 1986 డిశంబరు వరకు అవకాశం కలుగజేయాలని ఆర్డినెన్సు ఇచ్చివేశారు. కాబట్టి ఈ ఆర్డినెన్సులు వేశాము కాబట్టి ఇక మాకు గత్యంతరము లేదు కాబట్టి మీరు ఒప్పుకోండి అని చెప్పి ఈ బిల్లు మా ముందర పెడుతూ ఉంటే దానిని సుతరామం అంగీకరింపడానికి వీలులేదు. అందులో మీరు చేస్తున్న పని కూడా ఏమీ లేదు, కాకపోతే జరుగుతున్న కార్యక్రమాలను చెడగొట్టడమే తప్ప మీరు శాశ్వతంగా పరిష్కారము చేయడం లేదు అని నేను స్పష్టంగా చెబుతూ ఈ బిల్లును మేము ఏ మాత్రము కూడా సమర్ధించడానికి వీలులేదు అని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో కొన్ని లక్షల ఎకరాలు భూములు ఉన్నాయి, బిల్డింగులు ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలోనే వేల ఎకరాలు ఉన్నాయి. ఒక మెదక్ జిల్లాలో 10, 12వేల ఎకరాల భూములు ఉన్నట్లు తెలుస్తూ ఉంది. ఈ భూములు అన్ని అనేక సంవత్సరాల క్రితం అంటే 25, 30, 35, 40 సంవత్సరాల క్రితమే చాలామంది అమ్ముకొన్నారు. కొంతమంది మేము దానికి యజమానులమని, మేము ముతవల్లీలమని మాకు అమ్మే అధికారము ఉన్నదని చెప్పివచ్చి కాగితాలు వ్రాసి రిజిస్ట్రేషనుచేసి అమ్మినవారు ఉన్నారు. రిజిస్ట్రేషన్ చేయకుండా అమ్మినవారు ఉన్నారు. తాకట్టు పెట్టుకుని డబ్బు సంపాదించుకున్న తరువాత వారి హస్తగతము అయినవి ఉన్నాయి. ఈ విధంగా రైతుగా ఉన్న వారి తరఫున

నేను మాట్లాడుతూ వున్నాను. యెవరైతే ఈ భూమిని కొనుక్కున్నాడో డబ్బుని చెల్లించినాడో రిజిస్ట్రేషను చేసుకున్నాడో లేక ప్రయివేటు సేల్ డీడ్ మీద ట్రాన్స్ఫర్ ఆఫ్ ప్రాపర్టీ ఏక్టు ప్రకారం అధికారం గలిగి వున్నాడో వారందరిని మీరు ఇంకా నాలుగు సంవత్సరాలు వేధించి వాళ్ళందరి లెక్కలు చూసి మళ్ళీ వాళ్ళపైన దావాలు వేసి వారందరిని ఎఫెక్టు చేసి ఈ విధంగా వేలాదిమంది అందరు కొనుక్కున్న వారు అంతా చిన్నకారు సన్నకారు పేదవారు కొందరు పెద్దవారు వుండవచ్చు. ఈ రైతాంగాన్ని పెద్ద లిటిగేషనులో పెట్టి వాళ్ళను మళ్ళీ సంవత్సరాల వరకు కొన్ని కోట్ల రూపాయల ఖర్చు పెట్టించే పద్ధతికి తయారుచేసే బిల్లు తప్ప ఇది అటు వకప్ ప్రోపర్టీస్‌ను కాపాడేది కాదు ఇటు రైతుల ప్రయోజనాలను కాపాడేది కాదు కాబట్టి ఆ కారణంగా ఈ ప్రభుత్వానికి ఇంకా 4 సంవత్సరాలు అవకాశం ఇవ్వడం కేవలము ఈ సమస్యను పరిష్కారము కాకుండా చేయడమే తప్ప ఇంకొక మార్గము కాదని నేను మనవి చేస్తున్నాను. కాకపోతే ప్రభుత్వమువారు ఒక బిల్లు తేవాలి. ఈ వక్ఫ్ ప్రోపర్టీస్‌తో సహా మొత్తము సమస్యను పరిష్కరించేటటువంటి సమగ్రమైన బిల్లు తెచ్చి అందులో ఏయే ప్రోపర్టీస్ అయితే ఈ నాటి వక్ఫు చేతిలో లేవో ఇతరులకు అమ్మబడ్డాయో ఏదో కారణంగా చేతులు మారినాయో ఆ భూములు అన్నిటిని, ఆ ఆస్తులు అన్నిటిని మేము చట్టబద్ధము చేస్తాము, ఆ ట్రాన్స్ఫరు లీగలైజు చేస్తాము. అవసరమైతే రిజిస్ట్రేషన్ స్టాంపు డ్యూటీ తీసుకుంటాము, అవసరమున్న చోట ధర మాకు చెల్లకపోతే వక్ఫుకు డబ్బులు రాబట్టుకుందాము డబ్బులు చెల్లించకపోతే ఇంక ఏమీ గత్యంతరము లేదు కాబట్టి వాటిని లీగలైజు చేస్తాము అనే పద్ధతులలో సమగ్రమైన చట్టము తీసుకుని వచ్చి వున్న ప్రోపర్టీస్ మాత్రమే కాపాడుకొని ఇదివరకు చేతులు జారిపోయినటువంటి చేతులు మారిపోయినటువంటి ప్రోపర్టీస్ జోలికి పోకుండా అందులో అవసరమైన సందర్భాలలో మాత్రమే డబ్బు రాబట్టుకోడానికి ప్రయత్నాలు చేసేటటువంటి సమగ్రమైన వక్ఫు బిల్లు తీసుకుని వచ్చి ఈ ప్రజలయొక్క వాస్తవ పరిస్థితిని, టెన్యూరల్ రిలేషన్సు ఏవైతే ఉన్నాయో వాటిని చట్టబద్ధము చేసే ప్రయత్నం చేయడం ఏ ప్రభుత్వానికి అయినా న్యాయం, వాస్తవాన్ని గుర్తించి ఈ రైతులకు దున్నేవాడికి యజమానికి మధ్య దళారీ లేకుండా చేయవలసిన బాధ్యత గల ఈ ప్రభుత్వం ఆ పద్ధతులలో ఆలోచించాలిగాని మళ్ళీ ఇంకా నాలుగేళ్ళు మాకు టైము ఇవ్వండి .... ఇప్పటికే ఇచ్చిన టైము ఉపయోగించుకోలేదు పని చేయలేదు.... పైగా చిక్కులు ఉన్నాయి, గందరగోళాలు ఉన్నాయి అనడం ఏ మాత్రము సమర్ధవంతం కాదు. ఇంకా నాలుగు ఏళ్ళు ఇవ్వడం ఈ అసమర్ధతమైన ప్రభుత్వానికి ఇంకా గందరగోళాన్ని సృష్టించడానికి ఇంకా నాలుగు సంవత్సరాలు ఇవ్వడానికి ఏ మాత్రం సమర్థత గలవాళ్ళము, ఏ మాత్రం ఈ సమస్యను పరిష్కరించేటటువంటి ఆలోచన గలవాళ్ళము కాబట్టి అనుమతించడానికి వీలులేదు అని మనవి చేస్తున్నాను. అందుకొరకే

ఈ చట్టాన్ని ఇంతవరకు సరే ఆర్డినెన్సు తెచ్చారు కాబట్టి గత్యంతరం లేదు అని మీరు అనవచ్చు. ఏది తెచ్చినా మేముమాత్రం సమర్థించడానికి వీలు లేదు. మీకుఇష్టము ఉంటే మీరు చట్టముగా చేసుకోండి గాని మీరు చేసేటటువంటిది మంచిపని కాదు. దాని వల్ల ఇంకా పని చెడిపోతుంది. ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవడం మంచిది. ఇక ఈ కారణంగా మీరు అనేక కేసులు సివిల్ సూటులు వేయడానికి వీలులేదు, వీలు లేదు, లేక పోనివ్వండి, వారు ముజమానులు కానివ్వండి. ఇదివరకే ఏడ్వర్సు పొజిషన్ ద్వారా 12 ఏళ్ళు మీరు అడగకుండాను వారు పొజిషనులో ఉన్న కారణంగానో లేక పోతే 30 ఏళ్ళనాడు 40 ఏళ్ళనాడు కనుక్కొన్న కారణంగానో ఆ భూమిలో బావులు త్రవ్వుకున్నారు. ఇళ్ళు కట్టుకున్నారు, తోటలు పెంచుకున్నారు, చెట్లు పెంచుకొన్నారు లేక ఇళ్ళు కట్టుకుని ఊరులు తయారు అయిపోయినాయి. ఇంత కథ జరిగిపోయిన తరువాత ఈ నాడు కూడా మీరు మేలుకొని దానిని సరిచేసుకో శక్తిలేని మీ డిపార్టు మెంటుకి ఇంకా నాలుగేళ్ళు టైము ఇవ్వడం అంటే ఇది మీరు కేవలం ఈ రాష్ట్రంలో వక్ఫును రక్షించకుండా దానియొక్క ప్రత్యేకతను కాపాడకుండా దాని ప్రయోజనాన్ని రక్షించకుండా పైగా ఇదివరకు కొనుక్కున్న రైతులపట్ల అనేకమైన అక్రమమైన కేసులు పెట్టడానికి మీకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది కాబట్టి ఈ బిల్లును మీరు విత్‌డ్రా చేసుకోండి లేదా పూర్తిగా దీనిని మేము వ్యతిరేకించక తప్పదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:- అధ్యక్షా. గౌరవనీయ రాజేశ్వరరావుగారు మాట్లాడిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తూ కొన్ని విషయాలు చెప్పదలుచుకున్నాను. మంత్రిగారు ఈ సవరణ పెట్టేటప్పుడు కొన్ని వాస్తవాలు కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇది 1968వ సంవత్సరంలో చేసినటువంటి చట్టము. అంటే దాదాపు ఇప్పటికి 12 సంవత్సరాలు గడువు అయిపోయింది ఇప్పుడు దీనిని మీరు ఏమి చేస్తున్నారు ? 1986 వ సంవత్సరం డిసెంబరు దాకా పొడిగించాలని మీరు ప్రయత్నం చేస్తున్నారు. మామూలు పరిస్థితులలో అయితే ఈ రకంగా గడువు పొడిగింపు అనేది ఎవరూ పట్టించుకోరు. కాని యే బ్యాగ్‌రౌండుతో ఇది జరుగుతూ ఉన్నది అన్నది చూడాలి. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి వచ్చేటప్పటికల్లా అందులో మేము నిత్యము ఈ భూములతో సతమతమవుతున్నాము. మా నియోజక వర్గంలో కూడా గుజరావుపేట, మంగళవారపుపేట అనే గ్రామాలు ఉన్నాయి. కొన్ని వేల మంది రైతులకు సంబంధించిన సమస్య. ఈ వాకఫ్‌బోర్డు తరపునుంచి ప్రతి జిల్లాకు మీ అధికారులు కొంతమంది ఉంటున్నారు. సరే మీ భాషలో వారిని ఏమని పిలుస్తారో నాకు తెలియదుగాని రిసీవర్లు అంటారు లేకపోతే ముల్లాలు అంటారా మీరు వారిని ఏమి అంటారో తెలియదుగాని ప్రతి జిల్లాకు ఉన్నారు. వారు ఏమి చేస్తున్నారు ? కొన్ని

చోట్ల కొళ్ళు వసూలు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల పూర్తిగా మార్కెట్ విలువకి అమ్మి డబ్బులు వసూలు చేస్తున్నారు. పైగా ఈ వాకఫ్ బోర్డులో గ్రూపు తగాదాలు ముఠా తగాదాలు ఆ ప్రక్క ఒకాయన వచ్చి ఒక ధరకు అమ్మిపోతే ఇంకొక ఆయన వచ్చి మరింత డబ్బు అదనంగా వసూలు చేసుకొని పోయారు. ఎటు తిరిగి రైతు దగ్గర నుంచి వారి కబ్జాలో ఉన్న భూములకు డబ్బు మాత్రం వసూలు చేసుకుని పోవడం జరిగింది. ఇప్పుడు నా నియోజక వర్గంలో ఈ మంగళవారపుపేట, గుజ - రావుపేట అనే గ్రామాలకు సంబంధించినంతవరకు అల్లా అమ్మినట్లుగా జాజాపితా కాగితాలు కూడా ఉన్నవి, అయితే వసూలు చేసుకున్న డబ్బు మొత్తానికి మొత్తంగా రసీదులు మాత్రంలేవు. ఎకరానికి ఒక వెయ్యి రూపాయలు కనుక వసూలు చేసుకుంటే 300 రూపాయలు ముట్టినట్లు మాత్రమే రసీదు నిచ్చారు. సరే ఏదో మనకు భూమి అమ్మినట్లుగా అయితే రసీదు ఉంది అనే ఉద్దేశంతోనే రైతులు తృప్తిపడి ఉంటున్నారు. కాని ఈ భూమి అమ్మకం జరిగి అప్పటికి 11 సంవత్సరాలు అయింది. ప్రతి సంవత్సరము వారికి బేదఖలు నోటీసులు వస్తూనే ఉన్నాయి. బేదఖలు నోటీసులు వచ్చినప్పుడల్లా వాటిని పట్టుకుని పోతున్నారు వెనుక తాము ఖరీదు చేసినటువంటి దానికి సంబంధించిన రసీదులు మాత్రము తీసుకుపోయి చూపుతున్నారు. చూచినప్పుడల్లా బేదఖలు చేయనీయకుండా అవుతున్నారు. కాని ప్రతి సంవత్సరము వారు కోర్టుల చుట్టు తిరగక తప్పడంలేదు. వకీలును పెట్టుకోక తప్పడంలేదు. పైరవీకార్ల చుట్టు తిరగక తప్పటంలేదు. భూములు అమ్మినటువంటి అసలు వక్ఫ్ బోర్డుకి సంబంధించిన అధికారులు లేకపోతే ఆ మతస్థులో వారికి సంబంధించినటువంటివారు హైదరాబాదులో ఉన్నప్పటికి అయినా అక్కడకు ఎచ్చి వాళ్ళకి ఇంతో అంతో ప్రతి సంవత్సరము ఇచ్చుకుని పోక తప్పడంలేదు. అందువల్ల, ప్రభుత్వము ఈ విషయానికి వచ్చేప్పటికల్లా తెలంగాణాలో ఉన్న మరొక ఆచారాన్ని కూడా చూడాలి. వాక్ఫ్ బోర్డు ఒక రకంగా జాగీరు ప్రోపర్టీ లాంటిది అయిపోయింది. ఇది వరకు జాగీరులలో గాని మక్తాలలోగాని బిల్లు మకతాలలోగాని ఏమి జరుగుతూ వచ్చింది అంటే ఆ జాగీరుదారు మక్తాదారు బిల్లు మక్తాదారు యొక్క గుమస్తా ఎవరికైనా రైతులకు భూమి అమ్మి తాను కనుక డబ్బు తీసుకున్నట్లయితే గుమస్తా వసూలు చేసిన డబ్బుకి జాగీరుదారో, మక్తాదారో బిల్లు మక్తాదారో బాధ్యత వహించేవారు. ఆ రైతుకి తప్పని సరిగా అవి అమ్మినట్లే పరిగణించేవారు. తనకు గుమస్తాకి ఏదైనా తగాదా ఉంటే వేరుగా చూసుకునేవాడు. ఇప్పుడు కూడా మీరు మీ వాక్ఫ్ బోర్డుకి సంబంధించిన పెద్దలను ఎవరైతే ఈ భూములను అమ్మకం చేశారో అటువంటి వారిని, వారి దగ్గర మీకు ఉన్న అంతరంగిక విషయాలు చూసుకోండిగాని నష్టము మాత్రము రైతులమీద పడవేయకుండా ఉండాలి. ఖరీదు చేసినటువంటి రైతులకు భూములు పోకుండా

ఉండాలి. పట్టాలు చేయవలసిన అవసరం ఉంది. ఈ భూములు పట్టాలు కాకపోవడం మూలంగా మిగిలిన రైతులు కోపరేటివ్ బ్యాంకులలోనో లేక సొసైటీలలోనో వాటిని కుదువ పెట్టుకొని అప్పులు తెచ్చుకోడానికి వీలు లేకుండా ఇప్పటికే వారు చాల కష్ట పడుతూ ఉన్నారు. పైగా ఈ భూమి ఎట్లాగూ ఖరీదు చేశాము అనే పేరుతోటి విశ్వాసముతోటి ఎక్కడికి పోదుకదా అనే నమ్మకంతోటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకున్నారు. బావులు త్రవ్వుకున్నారు. మాగాణిగా మార్చుకున్నారు. చెట్లు పెంచుకున్నారు. కొట్టాలు ఇళ్ళు నిర్మించుకున్నారు. అంతేకాకుండా మంచి మంచి గట్లు వేసి విశాలంగా భూమిని చదునుచేసుకోవడం అవి అన్ని చేస్తూ వచ్చారు. ఇవి అన్నీ చేసినప్పుడు రైతులకు ఆ భూమి మీద సంపూర్ణమైనటువంటి హక్కు వున్నది. దానిని రెండు రకాలుగా పెట్టవచ్చు.

భూమి కొన్నవారు లేదా కౌలు చేస్తున్నటువంటి వారు కొన్ని ప్రాంతాలలో కౌలురేటు యిప్పటికీ చెల్లిస్తూనే ఉన్నారు. ఏమైనప్పటికీ తెలంగాణాలోని కౌలుదారీ చట్టం యీ వక్ఫ్ బోర్డుకు వర్తింప చేయడం అవసరం అవుతుంది. నా ప్రధానమైన కోరిక యేమిటంటే రైతుల కబ్జాలో ఉన్నటువంటి భూమిని యెట్టి పరిస్థితులలోను బేధఖలు చేయకూడదు అందులో భూస్వాములు ధనికులుగా ఉండేవారి విషయం వేరు. భూమిని ఖరీదు చేసినటువంటి వారందరికీ వెనువెంటనే పట్టాలు యిప్పించి వేయండి. మీరు యీ రకంగా గడువు పెంచుకుంటూ పోవడం, యేదో మతరీత్యా చూసి వక్ఫ్ బోర్డు ముస్లిం మతానికి సంబంధించినదనే దృష్టితో చూస్తే అది మంచి పద్ధతి కాదు. ఏమయినప్పటికీ రైతుల యోగక్షేమాలు దృష్టిలోపెట్టుకొని చేస్తామని అన్నారు. వక్ఫ్ బోర్డులకు సంబంధించిన అధికారులు డబ్బులు వసూలు చేశారని ఘంటాపథంగా చెబుతున్నాను. విచారణ చేయండి రుజువు అవుతుంది. అందువల్ల యీ బిల్లును ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోండి. ఇంత వరకు జరిగినటువంటి క్రయ విక్రయాలను రెగ్యులరైజ్ చేయండి. మీ ఆస్తులు మీ ఎసెట్స్ చూసుకొని యే మేరకు ఉంచుకున్నారో అంత వరకు ఉంచుకొని మీ ఆంతరంగిక తగాదాలతో సామాన్యజనాన్ని పీడించడం మంచిది కాదని చెబుతూ దీనిని ఉపసంహరించుకో వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్.ఎస్.ఎన్. రెడ్డి: మా విశాఖపట్టణంలో సుమారు 2000 యెకరముల భూమి యీ వక్ఫ్ బోర్డుకు చెంది ఉన్నది. ముఖ్యంగా ఎర్రాడ, దేవాడ ప్రాంతాలలో హెచ్చుగా యీ భూములు ఉండడం జరిగింది. మంత్రిగారు మా విశాఖపట్టణంలో చదువుకున్నారు. కాబట్టి ఆయనకు కూడా యీ విషయం తెలుసు. అయితే వాక్ఫ్ బోర్డుకు సంబంధించి కొంతమంది మధ్యవర్తులు మధ్య దళారీలు యీ దేవాడప్రాంతంలోని భూమిని వారికి యిష్టంవచ్చినట్లు అమ్మివేయడం కాని, వాటిని లీజ్‌కు యివ్వ

డంకాని, వాటిమీద ఉప్పు గిల్లీలు తయారుచేయడం కాని జరుగుతోంది. అంతేకాకుండ అంగడ దిబ్బ మీద యింకా యిటువంటి వాటి మీద ఉన్నటువంటి శ్మశానాలను కూడా అమ్మివేయడం కాని. లీజ్‌కు యివ్వడం కాని జరుగుతోంది. అంటే వక్ఫ్ బోర్డుకు యెటువంటి సంబంధం లేని పరిస్థితిలో వాటిని రక్షించుకోలేని పరిస్థితులు యేర్పడ్డాయి. ఇందాక ఓంకార్ గారు చెప్పినట్లు కొంతమంది రైతులు పంటలు పండించుకోవడం, ముఖ్యంగా దేవాడ ప్రాంతంలో 1000 యకరముల భూమి ఉంటే ఇది యెవరు ఇచ్చారు? గవర్నమెంటుకు యేమైనా సంబంధం ఉందా? వక్ఫ్ బోర్డుకు సంబంధం ఉన్నదా అన్నది ఆలోచన చేయవలసి ఉంది అయితే సింహాచలం దేవస్థానం వారు యీ మధ్య కొన్ని భూములు అమ్మి కోటి రూపాయలు సంపాదించారు. అవసరం లేని భూములు. అదేవిధంగా వీరుకూడా అవసరం లేదనుకుంటున్నారో, ఏవైతే రైతులచేతిలో ఉన్నాయో, యేవైతే పేదవారి చేతిలో ఉన్నాయో, యెవరయితే ఇల్లు కట్టుకున్నారో అవి వారికి నరసమైన రేటుకు అమ్మితే సబబుగా ఉంటుంది. యెవరయితే దురాక్రమణ చేశారో వారి నుంచి అవి తీసుకుంటే బాగుంటుంది. అంతవరకు ప్రభుత్వానికి ఉన్న చట్టాలు వక్ఫ్ బోర్డుకు వర్తిస్తాయి. దాని ప్రకారంగా దురాక్రమణ చేసిన వారిని తొలగించి ప్రభుత్వం వారి ఆధీనంలో నుంచి తీసుకోవడం మంచిది. కాని ప్రభుత్వం శ్రద్ధ తీసుకోక పోవడం వల్ల వక్ఫ్ బోర్డులో ముతాలు ఉండడంవల్ల ఆ పని జరగడంలేదు. దానిని క్రమ పద్ధతిలో చేయాలి. ప్రభుత్వం యింకా దీనిని మరొక 4 సంవత్సరములు చేయవలసిన అవసరం ఉంటుంది. కనుక ప్రభుత్వం ఉన్న కాల పరిస్థితులలో దీనిని సరియైన పద్ధతులలోచేస్తే ఆస్తులను రక్షించడానికి అవకాశం వుంటుంది. ఏవైతే పేద వారి చేతిలో వున్నాయో వాటిని క్రమపద్ధతిలో యిస్తే బాగుంటుందని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి (నరసపూర్): అధ్యక్షా! వారేమో సవరణ అని ఒక చిన్నసవరణ ప్రవేశపెట్టినారు. ఇది చాలా చిన్న సవరణకదా, సులభమైన సవరణ కదా ఇందులో తగాదాలేదని పాస్ చేయండని ప్రవేశపెట్టారు. కాని ఇది నిరంకుశమైన సవరణ; సహించరానిసవరణ. ఈ అసెంబ్లీలో అన్నిరాజకీయపక్షాలు విభేదాలులేకుండా త్రోసివేసే సవరణ. అందువల్లనే యీ సవరణను ఒప్పుకోవడానికి వీలులేదు. ఈ సవరణను ఒప్పుకుంటే మన ప్రజాస్వామ్యానికి యే డెవలప్‌మెంట్ యాక్టివిటీస్ తలపెట్టినామో, మనదేశంలో యే పేద హరిజనులకు, యే బలహీన వర్గాలకు మోసపూరితమైన వాగ్దానాలు చేస్తున్నామో, దానికి భిన్నంగా యిదివుంది. అందువల్ల దీనిని సహించడానికి వీలులేకుండా వుందని తమద్వారా మంత్రిగారికి చెబుతున్నాను. మంత్రి గారు దీనిని ఉపసంహరించుకొని సమగ్రమైన బిల్లును తీసుకురావలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మంత్రిగారు వింటున్నారో లేదో కాని దీనిని సుదీర్ఘంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ బి. నిరంజనరావు : ఇప్పుడు రెడ్డి గారు సహించరానిది, సహించరానిది అంటున్నారు. అది సవరణలో అయిటమా లేక సవరణ తేవడమా ?

శ్రీ సి. హెచ్. విఠల్ రెడ్డి : ఈ సవరణ సహించరానిది. దీనిని అన్ని రాజకీయ పక్షాలు విభేధాలు లేకుండా త్రోసివేయాలి. దీనిని ఉపసంహరించుకోవలసిన అవసరం వుంది. యెందుచేతనంటే పేద రైతులు, బలహీనవర్గాలు, హరిజనులు యే భూములు పైన 30, 40 సంవత్సరముల నుంచి సేద్యం చేసుకుంటున్నారో వాటిని మధ్య దళారీలు వారికి విక్రయించడం జరిగింది. మేమే వక్ఫ్ బోర్డు యొక్క జాగీర్ దార్లమని మేమే సర్వాధికార్లమని, ఈ భూములన్నీ 40, 50 సంవత్సరాల క్రిందట విక్రయం చేయడం జరిగింది. అవి పేదలు హరిజనులు బలహీన వర్గాల చేతిలో వున్నాయి. ఇంకొకటి యేమిటంటే వారందరికీ రక్షితకౌలుదారీ సర్టిఫికెట్స్ దొరికినాయి. వారి ఆధీనంలో వున్నాయి. తర్వాత రికార్డ్ ఆఫ్ రైట్స్‌లో వారి పేర్లు వ్రాయబడినాయి. వారికి పాస్ బుక్‌లు యివ్వడం పరపతి సహకార సంఘాల ద్వారా అప్పులు లభించడం ఈ విధంగా అన్ని విధాల అప్పులు లభించినాయి. వారు కష్టపడి బావులు త్రవ్వుకొన్నారు. తోటలు పెంచుకున్నారు. ఆ విధంగా వారి భూములు చలామణి అవుతున్నాయి. ఈ లిమిటేషన్ యాక్ట్ తీసుకొని వచ్చి వారినందరిని నిరంకుశత్వంగా బేదకులు చేయడానికి పూనుకున్నారు. ఇది న్యాయం కాదు. ఒక్క మెదక్ జిల్లాలోనే నా నియోజక వర్గంలో సుమారు 1500 యకరముల భూమి వుంది. మా కాసికుంట అని ముర్లాగూడెంలో సికింద్రాపురంలో నర్సాపూరంలో సుమారు 1600 యకరములభూమి వుంది. అట్లాగే నారాయణఖేడ్, సిద్ధిపేట యింకా యితర ప్రాంతాలలో చూస్తే మొత్తం 5, 6 వేల యకరముల భూమి పేద హరిజనులు బలహీనవర్గాల చేతిలో వున్నాయి. ఈ విధంగా చూడవలసి వుంది. రెండవది ఈ లిమిటేషన్ యాక్ట్ ప్రకారంగా సివిల్ కోర్టులు ద్వారా కాని ప్రాసిక్యూషన్ ద్వారా కాని బేదఖలు చేయడానికి పూనుకున్నారు. కనుక ఈ యెమెండ్‌మెంట్‌ను వుపసంహరించుకోవాలి. ప్రభుత్వం దీనికి సమగ్రమైన బిల్లును తీసుకొనిరావాలి. ఇప్పుడు మంత్రి గారు హరిజనులు, బలహీనవర్గాలను కాపాడి వారిని బేదఖలు చేయము అని, దురాక్రమణదారులను కాపాడము అని మంత్రిగారు హామీ యిస్తూ దీనికి ఒక సమగ్రమైన బిల్లు తీసుకొని వచ్చే అవసరం వుంటే అందులో యేదైనా కొంతడబ్బు తీసుకొని వారి పేరనే పట్టా చేయండి. వక్ఫ్ బోర్డులకు డబ్బులు ప్రోగుచేసే అవకాశం వుంది, కనుక మంత్రిగారు స్పెసిఫిక్‌గా వాగ్దానం చేయవలసిన అవసరం వుంది. లేకపోతే ఈ ప్రభుత్వంచేసే వాగ్ధానాలకు, ఇందిరాగాంధీ గారు చేసే వాగ్దానాలకు భిన్నంగా మేము పేద ప్రజలకు బలహీనవర్గాలకు మోసపూరితమైన ప్రచారం చేస్తారని వోట్లు సంపాదించుకోవడానికి యిటువంటి కార్యక్రమాలు చేస్తున్నా

రని చెప్పవలసి వస్తుంది. కనుక మంత్రిగారు దీనిని వుపసంహరించుకోవాలనికోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

12-00Noon డా॥ ఎస్. చంద్రమౌళి : ఈ వక్ఫ్ బోర్డు మత సంస్థలకు సంబంధించినటు వంటి వారి వారి మత ప్రచారానికి వారు అనేక కార్యక్రమాలు చేసుకొనే దానికి నిధులు ప్రోగుచేసుకొనేదానికి అవకాశం వున్నమాట నిజమే. కాని కొన్ని సంవత్స రాల క్రిందట వారు నిధులు సేకరించే వుద్దేశ్యంతోకాని, ప్రభుత్వం నుంచి సంపా దించుకొనే భూములు వారికి యెట్లా వచ్చినాయి రికార్డ్స్ తీస్తే అది ప్రభుత్వం నుంచి సంపాదించుకున్న భూములు. దానికి నిధులు సేకరించుకొనే దానికి గాను పేద ప్రజలకు అమ్మడం జరిగింది. దానిని పేద ప్రజలు యెంతో ఆశతో బాగుచేసుకొని యెన్నో సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ ఆ విధంగా అనుభవిస్తున్న సమయంలో 12 సంవత్సరముల లిమిటేషన్ దాటిన దీనిని పురస్కరించుకొని ఎమెండ్‌మెంట్ తీసుకువచ్చి ఆ విధంగా రైతులను బాధించి బే దఖలు చేయడం చాలా దారుణం. మనము యే సిద్ధాంతాల కొరకు పోరాడుతున్నామో, పేద హరిజనులుకాని, పేద వర్గా లకు కాని భూములు అమ్ముకొని బ్రతుకుతున్నారో వారికి సరియైన సిద్ధాంతం ప్రకారం చేయాలనేదానికి యీ ఎమెండ్‌మెంట్ అనుగుణంగా లేదు.

కేవలము ఇది భూములకు సంబంధించిన విషయమే కాదు. ఇమ్మూవబుల్ ప్రాపర్టీకి సంబంధించికూడా ఇందులో వుంది. ఇది చూస్తే మసీదులదగ్గరకాని, వక్ఫ్‌కు సంబంధించిన బోర్డు దగ్గర కాని, ఇతర ప్రదేశాలలో కాని కొన్ని వస్త్రాలు, కొన్ని మతాలు వున్నాయి. ఇవన్ని పడగొట్టి కొన్నిచోట్ల షాపింగ్ సెంటర్స్‌కట్టి, అనేక విధా లుగా లాభాలు చేకూర్చుకొంటున్నారు. వక్ఫ్‌బోర్డులోవున్న రాజకీయ తగాదాలవల్లగాని, విభేదాలవల్లగాని ఎవరికి లీజుకు యిచ్చారో వాళ్ళు ఎంతో ఖర్చుచేసి, షాపులు ఏర్పాటు చేసుకొన్న సందర్భాలలో కూడా వాళ్ళను అనేక విధాలుగా బాధించి రావలసినవి రాక పోగా, అక్రమంగా సదుపాయాలు కలుగజేస్తున్నారు. వాక్ఫ్‌బోర్డు ప్రతినిధులు నానా హింసల పాలుచేసి, షాపులనుండి కాళీ చేయాలని చెప్పిన సందర్భాలు చాలావున్నాయి. 12 సంవత్సరాలు లిమిట్ దాటిపోయి నప్పటికి కూడా ఈ చట్టము వారికి వర్తించ దనేది చాలా దారుణమైన విషయం. పేద ప్రజలకు, బలహీన వర్గాలకు ఏవిధమైన న్యాయము చేకూర్చదు. ఆర్డినెన్సును బిల్లుగా మార్చడం ఏ మాత్రము మంచిది కాదు. బిల్లును వుపసంహరించుకొని పేదవారికి సహాయము చేస్తారని ఆశిస్తున్నాను. ప్రభు

త్వము ఏ నియమాలకు కట్టుబడివుందో, ఆ నియమాలను కాపాడుతారని చెబుతూ సెలవు తీసుకొంటున్నాను.

SRI M. A. AZIZ: Sir, the purpose of the amendment is to extend the period of limitation which has come to an end by 31st December 1981. So, any suit filed after 31st December 1981 with regard to the properties belonging to the wakf Institutions will get barred by limitations. But, for filling the suits within this period, the wakf Board has its own difficulties. The thing is that the entire wakf properties have not yet been got surveyed completely and where survey has already taken place, the survey report could not be published in the official Gazette for want of funds. The estimate cost of publishing the survey report in the Gazette has come to about Rs. 30.00 lakhs. So, unless the entire surveyreport with regard to the several wakf properties is published in the Offiicial Gazette, the Board will not get a locus standi to file suits against the encroachers. In addition to what has already been surveyed, there are several other properties and areas which have yet to be got surveyed. So, unless the period of limitation is extended, there is no point in continuing the survey and the survey that has already been conducted would also become useless.

My submission is, by extending this period of limitation, we do not want to cause harm to either small ryots or marginal ryots or others who have developed these properties with considerable involvement. But what we have requested is, to complete our survey operations, this has got to be extended. The period of limitation has to be extended. Otherwise neither the already surveyed record nor the records still to be surveyed, will serve any purpose. So, the doubt expressed by several Hon'ble Members that this may cause some damage to small ryots or to persons who have purchased properties quite a long time back, say beyond 30 or 40 years, would be snatched away by the wakf Board, is not just.

I can assure this House that though the Wakf Board will be given this power tohave suits filed upto 31st December 1986, even in those circumstances, we will live upto to the equity and we will see that no damage is caused and whatever is possible and what is workable, we shall certainly achieve.

Therefore I request the Hon'ble Members to support this amendment and pass this Bill.

شری سلطان صلاح الدین اویسی ـــــ جناب اسپیکر صاحب میں اس بل کو سپورٹ کرتا ہوں۔ لیکن دو سوالات منسٹر صاحب سے پوچھنا چاہتا ہوں ایک یہ کہ اب تک کتنے وقت مدت کو بڑھانے کے لئے بل اسمبلی میں لائے۔ اور دوسرا یہ کہ کب تک آپ اس کام کو پورا کرلیں گے۔ مجھے ان ہی دو باتوں کا جواب دیجئے۔

شری ایم۔ اے۔ عزیز ۔ اس بل کے ذریعہ ۳۱ر ڈسمبر ۱۹۸۶ء تک کے لئے اکسٹنشن مانگا جارہا ہے اور اس تاریخ سے پہلے تمام سروے مکمل کرلیا جائیگا۔ اور سروے کی رپورٹ گزٹ میں بھی پیش کی جائیگی اس کے مزید اکسٹنشن کے لئے نہیں پوچھا جائے گا۔

شری سلطان صلاح الدین اویسی ۔ مجھے یہ بتائیے کہ اب تک آپ نے کتنے وقت اکسٹنشن حاصل کیا۔

شری ایم۔ اے۔ عزیز ۔ اس کا انفرمیشن میرے پاس نہیں ہے اب چونکہ مدت ختم ہو رہی ہے اس لئے .....

شری صلاح الدین اویسی ۔ میں سمجھتا ہوں کہ آپ گذشتہ بیس برس سے اکسٹنشن لیتے چلے آرہے ہیں۔ جب بیس سال میں یہ کام مکمل نہیں کر سکتے تو کیا اس مدت میں آپ یہ کام مکمل کرلیں گے ۔ آپ یہ وعدہ کرتے ہیں۔

شری ایم۔ اے۔ عزیز ۔ مجھے پورا بھروسہ ہے کہ سروے پورا ہو جائے گا۔

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- 20 సంవత్సరముల నుండి అంటే, ఇంతవరకు భారతదేశాన్ని పది సారులు సర్వే చేయవచ్చు. 1986దాకా అంటే చాలా విడ్డూరంగా వుంది. సర్వే ఒకటి రెండు నెలల్లో చేయవచ్చు. వాళ్ళకున్న ఆస్తి ఎంత? The cost of publishing the survey report in the Gazette comes to Rs. 30. 00 lakhs. కాబట్టి దాటివేయాలని సమాధానం చెబుతున్నారు. సర్వే అని చెప్పి అదొక సాకుగా పెడుతున్నారు. ఓంకార్‌గారు చెప్పినట్లు, చిన్న రైతులకు ఎగ్జెంప్షన్ ఇస్తారా నీతి నిజాయితీ వుంటే? పెద్ద వారెవరైనా ల్యాండును ఆక్రమిస్తే ల్యాండు గ్రాబ్ క్రింద కేసు పెట్టండి. చిన్న రైతులు తెలంగాణాలో చాలా సఫర్ అవుతున్నారు. వాళ్ళను హెరాస్ చేయకుండా ఎగ్జెంప్షన్ పెట్టండి. యింకా 20 ఏండ్లు మంత్రి పదవి వుండేవరకు పెట్టండి. మాకు యిబ్బంది లేదు. చిన్న రైతులను హెరాస్ చేయవద్దు.

శ్రీ నిజాంవలీ :- ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైం అవుతున్నది. ఇది అన్యాక్రాంతమైన వక్ఫ్ ఆస్తులను స్వాధీనము చేసుకోడానికా లేక కేవలము సర్వే చేసుకోడానికా? ఖచ్చితంగా చెప్పాలి?

శ్రీ యం. ఓంకార్ :— వచ్చిన చిక్కు యెక్కడంటే, ఇంతవరకు సర్వే చేసినదాన్ని ప్రకటించాలంటే 30 లక్షలు కావలెనని అన్నారు. ఆ డబ్బు లేదు కాబట్టి సర్వే చేసినదాన్ని అఫీషియల్ గజెట్‌లో వేయలేదని అన్నారు. ఎవరయినా నమ్మడానికి వీలుందా? ఎవరయినా మామూలుగా ఒక వ్యవహారము చేసేవాడు, ఏమి చేస్తూ వుంటారంటే సర్వే అయింది, అయినట్లుగా గజెట్‌లో ఎప్పటికప్పుడు పబ్లిష్ చేసుకొంటూ పోతూ వుంటారు. కాని అన్నిటినీ ఒకేసారి కుప్పపెట్టుకుని ఒకే రోజున పబ్లిష్ చేయాలని యెవరయినా చెబుతారా? అవి సరియైన కారణాలు కావు. అడ్మినిస్ట్రేషన్ పద్ధతేనా అది? ఇప్పటికే నిర్లక్ష్యము చేశారు. జమీందార్లుగా హాయిగా ఇప్పటివరకు పండుకొని వున్నారు, దీన్ని క్షమించడానికి వీలులేదు. దీన్ని వుపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి : చిన్న రైతుల పేద రైతుల ఆస్తులను తీసుకోము అని మంత్రిగారు అన్నారు, మీరు ఒకసారి ఆక్టునిచూడండి. అందులో స్పష్టంగా

"In this State, a large number of wakf properties had been surveyed by the Commissioner ol Wakfs and it my take some more time for the publication of list under section 5 of the Wakfs Act 1954 and for the expiry of the period under the first proviso to sub-section (1) of section 6 thereof. There are numerous case both in the Telangana and the Andhra areas in which suits have to be field

for recovery of the possession of wakf properties which are under illegal occupation or encroachment. In order to ensure that suits to recover possession of wakf properties in such cases are not barred by limitation..."

ఇది ఏమిటి? దీనివల్ల మీ పేద రైతుల, బలహీనవర్గాల ఆధీనములో వున్న భూములను కాపాడుతారా ?

ఈ పేద రైతులకున్న 3, 4 ఎకరాలభూములను మేము ముట్టుకోము అనేది యీ బిల్లులో వుంటే వారికందరకూ విశ్వాసం వుంటుంది. కాబట్టి యీ యాక్టును ఆవిధంగా ఎమెండు చేయాలని కోరుతున్నాను ఆ భూములలో ఎవరైనా పెద్దవారు ఆక్రమించుకొని వుంటే యెవరైనా మోసము చేసేవారు వుంటే సివిల్ యాక్టు ప్రకారం క్రిమినల్ కేసుపెట్టి వారి భూములు స్వాధీనం చేసుకుంటామని మంత్రిగారు హామీ యిస్తారా ? వారు ఆ ప్రకారం చేస్తే కమ్యూనిస్టుపార్టీ కూడా వారికి సహాయంగా వుంటుంది.

శ్రీ ఎం.ఏ. అజీజ్ : దీనికి ఎమెండుమెంటు ఏమీ అవసరం లేదు. కొన్ని అధికారాలు కావాలని గౌరవసభ్యులు అంటున్నారు. ఈ వక్ఫ్ భూముల విషయంలో సర్వే రిపోర్టు పబ్లిష్ చేసిన తరువాత చిన్న రైతుల వద్దనుండి ఏ విధంగా భూములు స్వాధీనం చేసుకున్నారు. వారికి ఏమైనా నష్టము వచ్చిందా ? లాభము వచ్చినదా అనేది చూడాలి. కాబట్టి చిన్న రైతులకు కూడా యిందులో యెక్సెప్షన్ యివ్వడానికి లేదు. చిన్నరైతులు వారుకొనుక్కున్నభూములు ఏవిధంగా డెవలప్‌చేసుకున్నారో చూసి చేయవలసి వుంటుంది. ఇపుడు కూడా అట్లాగే ఆ భూములు డెవలప్ చేయకుండా ఉంటే వాటిని స్వాదీనం చేసుకోవడం సబబు వాటి విషయంతో వక్ఫ్ బోర్డువారు ఎక్జమ్షన్ ఇవ్వడానికి కుదరదు.

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి : చిన్న రైతులు కొనుక్కొని డెవలప్ చేసుకున్న వారి విషయం ఏమిటి ?

శ్రీ ఎం.ఏ. అజీజ్ : ఇందులో చిన్న రైతులు కూడా లాభం పొందే అవకాశం వుంది. అందువల్ల ఎమెండుమెంటు ఇపుడు పెట్టక్కర లేదు. అటువంటి కేసులు ఉంటే అమలుచేసే విధానం వుంటే చూస్తామని మనవి చేస్తున్నాను.

MR DEPUTY SPEAKER : The question is

"That the Public Wakfs (Extension of Limitation) Andhra Pradesh Amendment Bill 1982, be taken into consideration."

Sri M. Omkar preassed for division. The House devided thus:-

Ayes .. 93
Noes ... 13
Neutrals ... nil

The Motion was adopted and the Bill was considered.

(at this juncture, some pamphlets were thrown into the House from the visitors' Gallery.)

MR. DEPUTY SPEAKER: What is all this? Somebody should look after it please.

Now, there are no amendments to clauses.

The Clauses 2, 3, 1, Enacting formula and long title are before the House.

The question is: that the clauses 2, 3, 1 enacting formula and long title do stand part of the Bill.

(pause)

Motion was adopted and Clauses 2, 3, 1 enacting formula and long title were added to the Bill.

SRI M. A. AZIZ: Sir, I beg to move.

"That tha Public Wakfs (Extention of Limitation) Andhra Pradesh Amendment Bill, 1982" be passed.

Mr DEPUTY SPEAKER: Motion moved

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు:— నేను మొదట్లో చెప్పినా మరొకసారి చెప్పదలచుకొన్నదేమిటంటే మా ప్రతిపక్ష పార్టీలు గాని ఈ ముస్లిం వాక్ఫ్ ప్రాపర్టీ పర్యవేక్షణ, అభివృద్ధి దానివల్ల వారు ప్రయోజనాలు ముస్లిం మత ప్రయోజనాలు సక్రమంగా నిర్వహించే ప్రత్యేకమైన యీ అంశం గురించి మాకు యీషణ్మాత్ర భేదాభిప్రాయం లేదు పైగా దానిని సంరక్షించాలని సక్రమంగా సమర్థించాలని, ఆ భూములను సకాలంలో కాపాడాలని, వాటిని సద్వినియోగం చేయాలని వాటిని దుర్మార్గులబారినుండి రక్షించాలని ఆ ప్రకారంగా ముస్లిం మత సంస్థల ప్రయోజనాన్ని బాగా అభివృద్ధి చేయాలనే వుద్దేశ్యంతోనే యీ బిల్లు దుర్వినియోగాన్ని వ్యతిరేకిస్తున్నాము. ఏమిటి అధ్యక్షా ఈ కాగితాలు....

(Some pamphlets were thrown again from the visitors' Gallery on sri Ch. Rajeswara Rao)

## Resolution

re: Conviction of certain persons for throwing Pamphlets in to the House form the Visitors' Gallery.

SRI CH. RAJESWARA RAO: Sir, the Leader of the House is helpless.

SRI A. MADANMOHAN (Leader of the House): Sir, you have witnessed and the whole House has witnessed this indignified

approach by some of the Visitors. I do not know as to what the Watch and Ward is doing? Unless we take severe action against such type of incidence, to-morrrw the security of the House will be in danger. It is not a correct approach to do.

MR. DEPUTY SPEAKER :- I will place some more people at the bundobust.

SRI A. MADANMOHAN :- sir, they should be order to be prosecuted and convicted. I think this is the consensus of opinion of the entire House irrespective of opposition/and Treasury benches.

(At this junctre some more pamphlets were thrown from the Visitors' Gallery on the Leader of the House)

SRI A MADANMOHAN :- I am moving as Leader of the House that all of them should be prosecuted and convicted and from to-morrow onwards there should be strict vigilance.

MR. DEPUTY SPEAKER :- We have to restrict number of visitors in the lounges also.

శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి : పైనుంచి పడుతున్న కాగితములు పేపరు బాంబులు అయి ఉంటాయేమో చూడాలని కోరుతున్నాను బయట వరండాలలో ఎంతో మంది పోలీసు ఆఫీసర్లు ఉన్నారు. వాచ్ వార్డ్ డ్యూటీవారు ఉండగా ఎందువల్ల యిట్లాగు జరుగుతోంది ? దీనిమీద గట్టి చర్య అధ్యక్షులవారు తీసుకోవాలి. ఇది చాలా ప్రమాద కరమైన విషయం. ఇటువంటి చర్యలు యింతవరకు ఎప్పుడూ యీ అసెంబ్లీలో జరగలేదు.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ : అట్లాగే రెడ్డిగారూ........

MR. A. MADANMOHAN :- sir, it has been the general consensus of the House. Nobody relishes such type of action irrespective of as to who has thrown it and whatever the pamphlet is. As the Leader of the House I move the following resolution.

MR. DY. SPEAKER :- Yes.

SRI A. MADANMOHAN :- sir, I beg to move:

"that the persons calling themselves, C. Narsing Rao, s/o. Satyanarayana Rao; D. Raghu s/o: Sayuloo; Satyanarayana s/o, Mallaiah; Yadagiri Rao, s/o. Mallaiah; Yellaiah, s/o. Somaiah; Venkataiah, s/o. Ramulu; V. Krishna s/o. Maisaiah; G. Anjaiah, s/o. Ramaiah; A. Sathaiah, s/o. Mallaiah; V. Yellaiah, s/o. Chandraiah, Sailoo s/o. Mallaiah and Narasaiah, s/o. Ramulu who threw pamphlets into the House from the Visitors' Gallery and whom the Watch and Ward officer took into custody immediately, have committed a grave offence and are guilty of the contempt of this House.

This House therefore solves that the said G. Naring Rao, D. Rughu, Satyanarayana, Yadagiri Rao, M. Yellaiah, Venkataiah, V. krishna; C. Anjaiah, A. Sathaiah, V. Yellaiah, Sailoo and Narsaiah be sentenced to simple imprisonment till 12-00 noon on Saturday, the 31st July, 1982 for the aforesaid contempt of the House and sent to Central Jail Musheerabad Hyderabad.

MR. DEPUTY SPEAKER :- Motion mcved.

The question is:

"That the House resolves that the said C. Narsing Rao, D Raghu, Satyanarayana, Yadagiri Rao, V. Yellaiah, Sailoo and Narasaiah be sentenced to imprisonment and sent to the Central Jail, Musheerabod Hyderabad for safe coustdy till 12-00 noon on Saturday, the 31st July 1982." (pause)

Ths Motion was adopted and the Resolution was passed.

శ్రీ సి హెచ్. కాశయ్య —. అధ్యక్షా, విసిరిన కరపత్రాలలో వున్న విషయమేమిటి ? వారు అంతగా ఆందోళన పడుతున్న సమస్యలేమిటి ? ఇంతగా డెకోరం లేకుండా చేయవలసి వచ్చింది ? దయచేసి సభకు ఆ విషయాలు తెలియజేస్తారా ?

MR. DEPUTY SPEAKER :- It is not known. To-day they have thrown papers: To-morrow they can throw stones. we condemn such incidence.

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు — అధ్యక్షా, ఇది చాలాదురదృష్టకరమైన పరిస్థితి. ఈ పరిస్థితి మనకు తెలియజేస్తున్నదేమంటే - ఎవరికీ ఎవరి గురించీ బాధ్యతలేదు. తుదకు మన శాసనసభ పట్ల కూడా బాధ్యత, లేక గౌరవం సడలిపోయిన సంక్లిష్టమైన, దురదృష్టకరమైన పరిస్థితిలో మనం వున్నాం. దీనికి ఎవరెవరు బాధ్యులో వారు వూహించుకుని, బాధ్యత వహిస్తేతప్ప యీ శాసనసభ, యీ ప్రజాస్వామ్య అవయవాలను, అంగాలను రక్షించుకుని, మనం దేశానికి సేవ చెయ్యడం దుర్లభమవుతుంది. పైగా, ఎలాంటి గడ్డు సమస్యలనైనా, ఎలాంటి కష్టనిష్ఠూరమైన సమస్యలనైనా శాసన సభలో ప్రతిబింబింప చెయ్యడానికి శాసనసభ యొక్క ప్రయోజనాన్ని, సమయాన్ని, అంతా వెచ్చించి సత్కార్యాన్ని నిర్వహించడానికి మనమంతా శాసన సభ్యులముగా వున్నప్పుడు, యీ శాసన సభ్యులపట్ల కూడా విశ్వాసాన్ని కోల్పోయినవారు మాత్రమే యిది చేస్తున్నట్లు కనబడుతున్నది. ఏది ఏమైనప్పటికి, తగిన కట్టుదిట్టాలు, జాగ్రత్తలు తీసుకుని ప్రజా సమస్యలను సంపూర్ణంగా, నిర్దంవంగా, నిర్భయంగా ప్రతిబింబింపజేసే శాసన సభ్యులు,. పార్టీలు వున్నప్పుడు ఇటువంటి కార్యక్రమాలు తల పెట్టడం ఏమాత్రం సమర్ధనీయం కాదని, సమ్మతం కావని నేను భావిస్తున్నాను.

MR. DEPUTY SPEAKER :- I want Press not to publish the contents of papers that were throw here.

## GOVERNMENT BILL

Public Wakfs (Extention of Limitation) Anbhra Pradesh Amendment Bill, 1980 (contd)

SRI CH RAJESWARA RAO :- Sir, it is upto you. I am to reflect my opinion and the opinion of my party.

ఆ తరువాత, ఇంక బిల్లు విషయం వచ్చినప్పుడు - యీ బిల్లు గురించి నేను మొదటే మనవిజేశాను. ఏ పరిస్థితులలో కూడా వక్ఫ్ సిద్ధాంతానికి, వక్ఫ్ ప్రాపర్టీస్‌కు వ్యతిరేక వుద్దేశం కలిగి మేము దీనికి వ్యతిరేకంగా ఓటు చెయ లేదు. దీనికి ప్రభుత్వం 20 సంవత్సరాల నుంచి కాలయాపనచేసి, మళ్ళీ ఇప్పుడు ఇంకోనాలుగైదు సంవత్సరాలు సమయం తీసుకుని చేసేదేమిటి? ఇప్పుడు వున్న వక్ఫ్ బోర్డ్ యొక్క కారెక్టర్, దాని స్ట్రక్చర్, దానిలో వున్న సిబ్బంది, పని విధానం వారి బాధ్యతలు పరిశీలిస్తే కేవలం డెన్ ఆఫ్ కరప్షన్ అయిపోయింది. బాధ్యతా రాహిత్యం, ప్రభుత్వానికి అప్రతిష్ట తార్కాణాలుగా చూడాలంటే, వక్ఫ్‌బోర్డ్ చూస్తే తెలుస్తుంది. ఇలాంటప్పుడు, ఇంకా మూడు సంవత్సరాలిచ్చినా, పది సంవత్సరాలిచ్చినా - యీలెక్కలు సరిజెయ్యడం, సర్వే చెయ్యడం, వాటిని అమ్ముకుని డబ్బుచేసుకోవడం. లేక లీగల్ లావా దేవీలు పూర్తి చెయ్యడం వీట్లవల్ల సాధ్యమవుతుందనే విషయంలో నాకు ఏ మాత్రం నమ్మకం లేదు. మంత్రిగారిని యింకో విషయం కూడా అడుగుతున్నాను. మీరు యీ శాసనసభలో ఒక సమగ్రమైన వక్ఫ్ యాక్టు తీసుకొచ్చి దానిలో యీ వక్ఫ్ ప్రాపర్టీస్, వాటిని సొమ్ము చేసుకోవడానికి, డబ్బు చేసుకోవడానికి, వారి ద్వారా వక్ఫ్ సంస్థల యొక్క ప్రయోజనాలను నిలబెట్టడానికి, వ్యాపింపజెయ డానికి సత్కార్యాలను చెయ్యడానికి, ఏయే కార్యక్రమాలు, ఏయే నిబంధనలు, ఏయే సూత్రాలు అవసరమో వాటిని రూపొందించి వాటిని చక్కగా అమలుజరపడానికి ఒక క్రమబద్ధమైన చట్టాన్ని తీసుకురండి. ఆ చట్టంలో మేము కోరినట్లు ఏయే ఆస్తులు. ఏయే భూములు హస్తగతం చేయబడినవో, చేతులు మారినవో వాటిని ఒక అర్డరులో పెట్టి ఇవ్వవలసిన వాటికి ఎగ్జంషన్ యిచ్చి ఒక సక్రమమైన మంచికార్యం నెరవేర్చే పద్ధతిలో బిల్లు తీసుకువస్తే మేము దానిని ఆమోదించడానికి తయారుగావున్నాం. అది యెంత త్వరగా తీసుకవస్తే అంత మంచిది లేకపోతే ఒవేసిగారు చెప్పినట్లుగా, యింకో యిరవై సంవత్సరాలలో బహుశా ఈ వక్ఫ్ ప్రాపర్టీస్ మనం చూడమేమో. ఈ వక్ఫ్ ప్రాపర్టీస్ రక్షింపబడవలసిన విషయంలో రాష్ట్రంలోని హిందువులు, ముస్లిములు అనే భేదం లేకుండా. అంతా యిలాంటి సంస్థలయొక్క ప్రయోజనాలను కాపాడే వుద్దేశాన్ని ప్రకటిస్తారు కాని, దానిని సాధించడంలో విఫలం చెందడంవల్లనే మేము అభిశంసనగా వ్యతిరేకించడం తప్ప మరొకటికాదని మరొకసారి మనవిజేస్తూ నేను సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎం ఏ. అజీజ్:— అధ్యక్షా, రాజేశ్వరరావుగారు కొత్త వక్ఫ్ యాక్టును ఇంట్రడ్యూ" చేయ్యమని కాంప్రెహెన్సివ్ బిల్లును తీసుకురమ్మనమని చెప్పారు. దీనిలో అవసరమైతే లాభం కలిగే ఆస్తులు వుంటే వానిని అమ్మి కాష్ చేసుకొనే మార్గం కూడా ఆలోచించమని చెప్పారు. దానిపై ఒవేసి గారి అభిప్రాయం కూడా చెప్పమని నేను కోరుతున్నాను.

شری سلطان صلاح الدین اویسی۔ آپ تو مجھ سے اس وقت رائے پوچھ رہے ہیں جب کہ مریض مرچکا ہے۔ مریض مرنے کے بعد آپ ڈاکٹر سے پوچھ رہے ہیں کہ اس کو کونسی دوا دی جائے۔ آپ یہ پوچھیئے کہ اس کے لئے کونسا کفن تیار کیا جائے۔ پورے آندھرا پردیش بلکہ پورے ہندوستان میں یہی ایک ایسا ادارہ ہے جس کی کئی برس سے آڈٹ نہیں ہوئی۔ اسپیکر صاحب آپ کو یہ سن کر حیرت ہوگی کہ کئی برس سے اس ادارہ کی آڈٹ نہیں ہوئی۔ کتنا پیسہ آیا اور کتنا خرچ ہوا معلوم نہیں ہوا۔ جو شخص حساب کتاب رکھتا وہ حساب کی کتاب لیکر چل دیا۔ آپ نے اس کے خلاف کچھ نہیں کیا۔ ہر ممبر کی یہی حالت ہے۔ موتی مسجد جو ہائیکورٹ کے قریب واقع ہے اور جس کے سامنے کی سڑک حالیہ بارش کی وجہ سے خراب ہوگئی تھی وہاں کی زمین ایک شخص کو کرایہ پر دی گئی تھی لیکن وہ مثل غائب کردی گئی۔ اب وہ شخص کہہ رہا ہے کہ یہ زمین میری ہے۔ اس کے پہلے بھی اسمبلی سوال آیا تھا کہ وہاں کے ایک ممبر نے مثل میں سے کاغذات نکال لئے۔ منسٹر صاحب نے اس کو تسلیم بھی کرلیا تھا۔ لیکن اس کے خلاف آپ نے کوئی کارروائی نہیں کی۔

شری ایم۔پی۔ جنار دھن ریڈی۔ آپ اس ممبر کی ممبر شپ تو ختم کر سکتے تھے۔

شری سلطان صلاح الدین اویسی۔ وقف بورڈ کے صدر صاحب نے دو برس پہلے ہی لکھا تھا کہ اس ممبر کو نکال دیا جائے۔ پھر آپ نے کیوں نہیں نکالا۔ کروڑوں روپیہ کی جائداد تباہ ہو رہی ہے آپ کیوں نہیں کارروائی کرتے۔ ممکن ہے آپ آئندہ سشن میں رہیں یا نہ رہیں۔

شری ایم اے عزیز۔ وہ تو کوئی بھی نہیں بول سکتا کہ آئندہ سشن میں کون کون رہیں گے۔

شری سلطان صلاح الدین اویسی۔ میں تو کہہ سکتا ہوں کہ میں تو رہوں گا۔

شری ایم اے عزیز۔ تو پھر میں اپنی جانب سے آپ کو مبارکباد دیتا ہوں۔ اس کیس کے متعلق انکوائری جاری ہے صرف اخباری بیانات کی بناء پر ایکشن نہیں لیا جا سکتا۔ اس کے لئے ایک آفسر مقرر کیا گیا ہے۔ ان کی رپورٹ آنے کے بعد مناسب ایکشن لیا جائیگا۔

شری سلطان صلاح الدین اویسی۔ یہ عجیب و غریب بات ہے آپ نے خود اس ہاوز میں اس بات کو تسلیم کیا پھر انکوائری کرنے کا کیا سوال ہے۔

شری ایم .اے عزیز ۔ اس وقت بھی میں نے یہی کہا کہ انکوائری کے بعد جو بھی سزائ ہو چاہیے ۔ وہ کرمنل سزا ہی کیوں نہ ہو دیجائیگی

شری سلطان صلاح الدین اویسی ۔ جب آپ نے خود یہاں تسلیم کر لیا ہے تو انکوائری کا کیا سوال ہے ۔ یہ عجیب و غریب بات ہے ۔

شری ایم اے عزیز ۔ اس میں کوئی چیز عجیب و غریب نہیں ہے ۔ اس کے متعلق جو ضروری کاروائی ہو ہم کریں گے ۔ میں کوئی ڈکٹیٹر تو نہیں ہوں کہ اس ممبر کو فوراً ہی ڈسمس کردوں اس کا ایک پروسیجر ہوتا ہے ۔ انکوائری کرنے کے بعد جو بھی سزا ہو دیجائیگی ۔

شری سلطان صلاح الدین اویسی ۔ آپ کہتے ہیں ہم انکوائری کرینگے لیکن بقول غالب " خاک ہو جائینگے ہم تم کو خبر ہونے تک " آپ کے انکوائری کرنے کرنے تک کافی وقت گزر جائے گا ۔ اس کے علاوہ ایسی حالت میں جبکہ ایک ممبر دوسرے ممبر کے خلاف اخبارات میں بیانات دے رہا ہے ۔ جس کے متعلق صدر صاحب کو کلیریفیکیشن دینا پڑ رہا ہے آپ اس بورڈ کو کیوں ختم نہیں کر دیتے ۔ آپ جمہوریت کی باتیں کرتے ہیں ۔ اکثریت کی بنا حکومت بنلاتے ہیں لیکن مسلمانوں کے لئے جمہوریت کیوں نہیں آتی ۔

وقف بورڈ میں کونسی نمائندہ پارٹی کا ممبر ہے۔ کیوں نہیں آپ وقف بورڈ کو مسلمانوں کی نمائندہ پارٹی کے ہاتھ میں دیدیتے۔ وقف بورڈ کی کمیٹیاں تین تین سال کے لئے بنائی گئیں لیکن پھر اس میں آپ توسیع دیتے ہیں ۔ یہ لوگ وقف کی پوری جائیداد کو تباہ کر رہے ہیں ۔ کے ایم خان صاحب کے متعلق شکایتیں تھیں ۔ وہ پہلے کانگریس پارٹی میں تھے ۔ پھر جنتا پارٹی میں گئے اور اب آپ کی گود میں بیٹھے ہوئے ہیں ۔ آپ کا بورڈ ریلوے اسٹیشن کا پلیٹ فارم بن گیا ۔ جو چڑھ گیا سو چڑھ گیا اور جو رہ گیا سو رہ گیا ۔ فوری ان کو شوکاز نوٹس دیجئے ۔ آپ کو بھی ایک دن مرنا ہے آخر آپ وہاں کیا جواب دہی کریں گے ۔

MR DEPUTY SPEAKER: Now I am putting the motion to vote

The question is:

> "That the Public Wakfs (Extension of Limitation) Andhra Pradesh Amendment Bill, 1982 be Passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR. DEPUTY SPEAKER: The House now stands Adjourned till 8-30 a.m on Tuesday, the 26th July, 1982.

(The House then adjourned at 12.33 p m till 8 30 a. m. on Tuesday, the 27th July, 1982).